ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం 07.01.2026 | సంపుటి :12 సంచిక : 169 | పేజీలు :12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ఫ్లాష్.. ఫ్లాష్..

## కవిత రాజీనామా ఆమోదం

ఎమ్మెల్సీ స్థానం ఖాళీ అయినట్లు నోటిఫికేషన్ జారీ చేసిన ప్రభుత్వం



2లో..

## సంక్రాంతి సెలవులు 10 నుంచి 16 వరకు..

తెలంగాణ ప్రభుత్వం ప్రకటన

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సెలవులను ప్రకటించింది. జనవరి 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు అన్ని పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. ఈ సెలవులు ప్రభుత్వ, ప్రైవేటు, వాణిజ్య పాఠశాలలకు వర్తిస్తాయని పేర్కొంది. జనవరి 16వ తేదీన కనుమ రోజును పురస్కరించుకుని ఐచ్ఛిక సెలవు కూడా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. కనుమ రోజున రైతులు తమ పండుగను ప్రత్యేకంగా చేసుకుంటారు.

మిగతా 2లో..



# హైదరాబాద్‌ను కాలుష్యరహితంగా మార్చడమే లక్ష్యం



## హిల్ట్‌పాలసి ద్వారా పారిశ్రామిక ప్రాంతాలు కూడా నివాసయోగ్యమవుతాయి

- 2047 నాటికల్లా 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం
- అందుకు అనుగుణంగా పెట్టుబడులకు ప్రోత్సాహం
- మన పిల్లలకు మంచి భవిష్యత్ కోసం తపన
- నగరంలోపల ఉన్న పరిశ్రమలను అవతలికి తరలింపు
- పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలన్నదే లక్ష్యం
- పారిశ్రామిక ప్రాంతాలను నివాస యోగ్యంగా మారుస్తాం
- శాసనసభ, మండలిలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికల్లా 3 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలనే దృఢమైన సంకల్పంతో ముందుకు సాగుతున్నామని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. శాసనమండలిలో ఆయన మాట్లాడారు. పెట్టుబడిదారులకు సులువుగా ఉండే విధంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానాన్ని తీసుకొచ్చా మన్నారు. తెలంగాణ రైజింగ్ సదస్సులో రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఈనెల 19న మరోసారి వరల్డ్ ఎకనమిక్ సమిట్‌కు వెళుతున్నామని, భారీగా పెట్టుబడులు తీసుకొస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. హ్యూసెంట్రియో, సిస్టా ఐటీ సంస్థల ద్వారా వెయ్యి చొప్పున ఉద్యోగాలు వస్తాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. జాబ్ క్యాలెండర్ విషయంలో సామాజిక అంశం పరిశీలిస్తున్నామని అన్నారు. ఉబెర్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని.. త్వరలో ఏర్పాటు చేస్తుందని, కాగ్నిజెంట్ సంస్థ ద్వారా 5 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని తెలియజేశారు. పోచారం ఇన్ఫోసిస్ సంస్థ విస్తరణ ద్వారా 17 వేల మంది ఉపాధి, విప్రో సంస్థ విస్తరణ ద్వారా మరో 5 వేల మందికి ఉపాధి ఉంటుందని అన్నారు. 70 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని కొనియాడారు. ఇప్పటికే 70 జిసిసిలు రాష్ట్రానికి వచ్చాయని.. సైబర్ సెక్యూరిటీ, క్వాంటమ్ కంప్యూటింగ్ లో ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే జినోమ్ వ్యాలీ నాలుగో దశ కూడా పూర్తయిందని, ఐటీ కంటే ఎక్కువగా

మిగతా 2లో..

## తెలంగాణతో పాటు హైదరాబాద్ అభివృద్ధికి హిల్ట్ పునాది

- పారిశ్రామిక భూమి బదలీ విధానంతో స్థిరమైన అభివృద్ధి
- పర్యావరణ పరిరక్షణతో పాటు గ్లోబల్ మెట్రోపాలిటీన్ నగరంగా రూపాంతరం చెందనున్న హైదరాబాద్
- విపక్షాల విమర్శలు అర్ధరహితం
- భూబదిలీ విధానంలో విపక్షాలు తమ వైఖరి తెలిపాలి
- యాజమాన్యం కలిగిన హక్కు దారులకే ఇది వర్తింపు
- లీజు భూములకు వర్తించదు: మంత్రి ఉత్తమ్

## పరిశ్రమలను మూసివేసేలా హిల్ట్ పాలసీ

- లోపాలు సవరించాలి
- భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

## తెలంగాణ శాసనసభ నిరవధిక వాయిదా

వివరాలు లోపలి పేజీల్లో..

జిల్లాలు, రెవెన్యూడివిజన్లు, మండలాలను

# పునర్వ్యవస్థీకరిస్తాం

- గత బీఆర్ఎస్ పాలకులు అశాస్త్రీయంగా విభజించారు
- మ్యాజిక్ ఫిగర్ సాధించడానికే అడ్డగోలుగా వేరుచేశారు
- అసెంబ్లీలో చర్చించి సరిచేస్తాం: మంత్రి పొంగులేటి

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో గత ప్రభుత్వం జిల్లాలు, మండలాలను అశాస్త్రీయంగా, అసంబద్ధంగా రూపొందించిందని రెవెన్యూమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. దీనిని సవరించాల్సి ఉందన్నారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి మాట్లాడుతూ..మ్యాజిక్ ఫిగర్ కోసమే రాష్ట్రంలో మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపట్టిందని విమర్శించారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. బీఆర్ఎస్ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల

మిగతా 2లో..






## ఎన్జీటీ వల్లే రాయలసీమ లిఫ్ట్ ఆగింది

- జలశక్తి శాఖ మాజీ సలహాదారు వెదిరె శ్రీరాం
- కృష్ణా-గోదావరి నదీ జలాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్

2లో..

బస్సులను నిలిపివేస్తే

# సామాన్యులెలా ప్రయాణిస్తారు?



## ఢిల్లీలో కాలుష్య నిబంధనలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ(జనంసాక్షి):దేశ రాజధాని ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో వాయు కాలుష్యం తీవ్రత కొనసాగుతోన్న విషయం తెలిసిందే. ఢిల్లీలో వాయు కాలుష్యంపై విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేశ రాజధానిలో పెరుగుతున్న వాయు కాలుష్యానికి బస్సులు, ట్రక్కులే కారణమని చెప్పడం చాలా సులువని.. కానీ, వాటిని నిలిపివేస్తే సామాన్య ప్రజలు ఎలా ప్రయాణిస్తారని ప్రశ్నించింది. కాలుష్యం ప్రస్తావన వచ్చినప్పుడల్లా రైతులను నిందించడం సరికాదంటూ వ్యాఖ్యానించింది. ఈ సమస్యపై ఊహలకు బదులు శాస్త్రీయ ఆధారాలు సమర్పించాలని కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్‌ను ఆదేశించింది. బస్సులు, ట్రక్కులు, పంట వ్యర్థాల దహనం తదితర కారణాల వల్ల ఢిల్లీలో కాలుష్య సమస్య తీవ్రమవుతోందని అధికారులు నివేదికలో పేర్కొనడంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. కొవిడ్ సమయంలో

మిగతా 2లో..

## ఒకే కుక్క... ఒక్క రోజే... 50 మందిపై దాడి

- బైంసాలో పిచ్చికుక్క స్వైరవిహారం
- తీవ్రంగా గాయపడ్డ నలుగురు చిన్నారులు, 20 మంది మహిళలు, 26 మంది పురుషులు



2లో..

## వలపు వలలో చిక్కి..

- పాక్‌కు రహస్య సమాచారం లీక్!
- అంబాలాకు చెందిన సునీల్ అరెస్టు



న్యూఢిల్లీ(జనంసాక్షి):వలపు వల లో చిక్కి భారత్‌కు చెందిన సున్నితమైన సమాచారాన్ని పాకిస్థాన్‌కు చేరవేసిన ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన అంబాలాలో చోటుచేసుకుంది. నిందితుడిని హరియాణాలోని అంబాలాకు చెందిన 31 ఏళ్ల సునీల్‌గా గుర్తించారు. పాక్ మహిళ వలపు వలలో చిక్కుకుని అతడు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. పాక్ గూఢచర్య సంస్థ ఐఎస్ఐకు చెందిన

మిగతా 2లో..

## తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి క్యూర్, ప్యూర్, రేర్ పాలసీ

- 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రం ఎదగడమే లక్ష్యం
- రాష్ట్రంలో ప్రతి ఒక్కరిని అభివృద్ధి బాట పట్టించడమే ధ్యేయం
- తెలంగాణ రైజింగ్ 2047 ఎయిమ్స్ ఆబ్జెక్ట్స్ అంశంపై శాసనసభలో స్వల్పకాలిక చర్చ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి క్యూర్, ప్యూర్, రేర్ పాలసీని అనుసరిస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు.- 2047కు మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రం ఎదగడమే లక్ష్యమని, రాష్ట్రంలో ప్రతి ఒక్కరిని అభివృద్ధి బాట పట్టించడమే ధ్యేయం మహిళా సంఘాలను కార్పోరేట్ సంస్థలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు.తెలంగాణ రైజింగ్ 2047 ఎయిమ్స్ ఆబ్జెక్ట్స్ అంశంపై

మిగతా 2లో..



## సింగరేణి కార్మికుల సంక్షేమానికి పెద్దపీట

- సంస్థ ఆసుపత్రుల్లో మార్చి నాటికి ఖాళీల భర్తీ
- సింగరేణి 75 రోజుల్లో గోదావరిఖనిలో క్యాత్ లాబ్ ప్రారంభిస్తాం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## కాలుష్య నివారణకు ఈవీ పాలసీ

ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు: మంత్రి పొన్నం

2లో..

## 'సర్' కోసం చట్ట విరుద్ధమైన యాప్ వినియోగం

ఇది భాజపా ఐటీ విభాగం అభివృద్ధి చేసిందే..

ఈసీపై మమత ఆరోపణలు!

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఎన్నికల సంఘం (ఈసీ) చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'సర్' ప్రక్రియ కోసం భాజపా ఐటీ విభాగం అభివృద్ధి చేసిన యాప్‌ను ఈసీ చట్టవిరుద్ధంగా వినియోగిస్తోందని ఆరోపించారు. గంగాసాగర్ మేళా ఏర్పాట్లను సమీక్షించేందుకు దక్షిణ 24 పరగణాల జిల్లాలోని సాగర్ ఐలాండ్‌లో తన రెండు రోజుల పర్యటన ముగింపు సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సంఘం రాజ్యాంగ విరుద్ధమైన, ప్రజాస్వామిక వ్యతిరేక, తప్పుడు పద్ధతులను అవలంబిస్తోందని ఆరోపించారు."సర్ ప్రక్రియను ఈసీ అన్ని రకాలుగా తప్పులుతడకలుగా నిర్వహిస్తోంది. వృద్ధులు,

మిగతా 2లో..

## యూపీలో 2.89 కోట్ల ఓట్లు తొలగింపు

'సర్' ముసాయిదా విడుదల

2లో..

సామాజిక తెలంగాణ కోసం

# కలిసి నడుద్దాం

- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకి ఉద్యమకారులు ఉద్యోగులు, ప్రజా, కులసంఘాలు, యూనివర్సిటీ విద్యార్థులు, వివిధ సంఘాల మద్దతు
- మద్దతుదారులతో కిక్కిరిసిపోయిన జాగృతి కార్యాలయం

సామాజిక తెలంగాణ సాధన కోసం కలిసి నడుద్దామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. రాష్ట్రంలో తెలంగాణ అస్తిత్వం కోసం పనిచేసే పార్టీ అవసరం ఉందని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నాయకులు ప్రజా సంఘాలు, ఉద్యో గ, కుల సంఘాలు, వివిధ యూనివర్సిటీల విద్యార్థులతో సమావేశమయ్యారు.

వార్త 12 లో



ట్రంప్ గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకొంటే

# నాటో అంతమే

- తీవ్రంగా ఖండించిన డెన్మార్క్ పీఎం మెటె ఫ్రెడెరిక్సన్
- గ్రీన్‌లాండ్ డెన్మార్క్‌దే అనడానికి ఆధారం ఏమిటీ..?
- డెన్మార్క్ ప్రధాని వ్యాఖ్యలకు ట్రంప్ సలహాదారు స్టీఫెన్ మిల్లర్ కౌంటర్



న్యూయార్క్(జనంసాక్షి):వెనెజువెలా మాజీ అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా బంధించిన అనంతరం గ్రీన్‌లాండ్ పేరు ఎక్కువగా వినిపిస్తోంది. గ్రీన్‌లాండ్ గురించి ఇంకో 20 రోజుల్లో మాట్లాడదామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై డెన్మార్క్ ప్రధాని మెటె ఫ్రెడెరిక్సన్ తీవ్రంగా స్పందించారు. తోటి నాటో దేశంపై అమెరికా దాడి చేస్తే.. మొత్తం సంబంధాలు ఆగిపోతాయని ఆమె స్పష్టం చేశారు. ఇది నాటోకు ముగింపేనన్నారు. నాటో (నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్) ఒక సైనిక కూటమి సోవియట్ విస్తరణను అడ్డుకోవడానికి 1949లో అమెరికా, యూకే, ఫ్రాన్స్, కెనడా సహా 12 దేశాలు కలిసి దీనిని ఏర్పాటుచేశాయి. ఆ తర్వాత దీనిని

మిగతా 2లో..



## ఇరాన్‌లో ఆందోళనల్లో జోక్యానికి అమెరికా ప్రయత్నిస్తోంది

- అగ్రరాజ్యానికి, ఇజ్రాయెల్‌కూ జత కలిసే అవకాశం
- ఇజ్రాయెల్‌కు చెందిన పత్రిక సంచలన కథనం

టెల్అవీవ్(జనంసాక్షి):ఇరాన్‌లో కొనసాగుతున్న ఆందోళనలపై ఇజ్రాయెల్‌కు చెందిన పత్రిక ది జెరూసలెం పోస్టు సంచలన కథనాన్ని ప్రచురించింది. ఆ దేశంలో కొనసాగుతున్న ఆందోళనల్లో అమెరికా, ఇజ్రాయెల్ జోక్యం చేసుకోవాలని చూస్తున్నట్లు పేర్కొంది దీనికోసం ఇప్పటికే ఇరుదేశాల అధికారులు ఆప్షన్లు వెతుకుతున్నట్లు తెలిపింది.ఆర్థిక సంక్షోభంలో

మిగతా 2లో..

## నేపాల్‌లో ఆందోళనలు

ఆ దేశంతో సరిహద్దు మూసేసిన భారత్

ఖాట్మండు(జనంసాక్షి):హిమాలయ దేశం నేపాల్‌లో ఆందోళనలు చెలరేగాయి. భారత సరిహద్దు ప్రాంతాల్లో మతపరమైన ఘర్షణలు చోటుచేసుకున్నాయి. దీంతో భారత్ అప్రమత్తమైంది. నేపాల్‌తో సరిహద్దును మూసేసింది. ఎమర్జెన్సీ సేవలు మినహా సీమాంతర కదలికలపై ఆంక్షలు విధించింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ధనుశా జిల్లాలో ఓ ప్రార్థనా మందిరాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఈ ఆందోళనలు చెలరేగాయి. పర్సా, రాహౌల్

మిగతా 2లో..



## వెనెజువెలా అధ్యక్ష భవనం వద్ద కాల్పులు

మాకు సంబంధం లేదని ప్రకటించిన అమెరికా

2లో..

## కవిత రాజీనామా ఆమోదం

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత రాజీనామాకు మండలి ఛైర్మన్ ఆమోదం తెలిపారు. నిజామాబాద్ స్థానికసంస్థల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన కవిత... ఇటీవల ఆ పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. తాజాగా రాజీనామాను ఆమోదించడంతో.. ఎమ్మెల్సీ స్థానం ఖాళీ అయినట్లు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది.

## తెలంగాణ శాసనసభ నిరవధిక వాయిదా

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ శాసనసభ నిరవధికంగా వాయిదా పడింది. ఐదు రోజుల పాటు జరిగిన సమావేశాల్లో 40 గంటల 45 నిమిషాల పాటు వివిధ అంశాలపై చర్చ జరిగిందని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. సభలో 66 మంది సభ్యులు మాట్లాడారని, 13 బిల్లులు, నాలుగు లఘు చర్చలు జరిగినట్లు ప్రకటించారు. శాసనసభలో రెండు తీర్మానాలు చేసినట్లు వెల్లడించారు.

## తెలంగాణాతో పాటు హైదరాబాద్ అభివృద్ధికి హిల్ట్ పునాది

**హైదరాబాద్(జనంసాక్షి):**పారిశ్రామిక భూమి బదిలీ విధానం తెలంగాణా ప్రాంతంతో పాటు హైదరాబాద్ నగరంలో స్థిరమైన అభివృద్ధికి దోహద పడుతుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన విధానంతో కాలుష్యరహిత గ్లోబల్ సిటీగా హైదరాబాద్ రూపాంతరం చెందుతుందని ఆయన చెప్పారు.మంగళవారం రోజున రాష్ట్ర శాసనసభలో ప్రవేశ పెట్టిన పారిశ్రామిక భూమి బదిలీ విధానంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణా తో పాటు హైదరాబాద్ నగరం స్థిరంగా అభివృద్ధి చెందడానికి ఈ విధానం పునాది రాయి వంటిదని అభివర్ణించారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన పారిశ్రామిక భూమి బదిలీ విధానం పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు అర్ధరహితమని ఆయన కొట్టిపడేశారు. పారిశ్రామిక భూమి బదిలీ విధానంపై బి.ఆర్.ఎస్.,బిజెపి లు తమ తమ వైఖరిని స్పష్టం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.కాలుష్యాన్ని వేద జల్లుతున్న పరిశ్రమలను ఔటర్ రింగ్ వెలుపలికి తరలించాల వద్దా అన్నది బి.ఆర్.ఎస్.,బి.జె.పి లు తేల్చిచెప్పాలన్నారు..

## ఎన్జీటీ వల్లే రాయలసీమ లిఫ్ట్ ఆగింది

**జలశక్తి శాఖ మాజీ సలహాదారు వెదిరె శ్రీరాం**

**హైదరాబాద్(జనంసాక్షి):**90 శాతం పూర్తయిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఎవరూ ఆపలేదని, నేషనల్ గ్రీన్ ట్రైబ్యున్(ఎన్జీటీ) ఆపిందని జలశక్తి శాఖ మాజీ సలహాదారు వెదిరె శ్రీరాం అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో కృష్ణా-గోదావరి నదీ జలాల కేటాయింపులపై వెదిరే శ్రీరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

## కాలుష్య నివారణకు ఈవీ పాలసీ

**హైదరాబాద్(జనంసాక్షి):**ఈవి వాహనాల బ్యాటరీల సామర్థ్యం పెంపునకు కంపెనీలు చర్యలు చేపట్టాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈవి పాలసీ కింద తయారీదారులు, డీలర్లతో భేటీ ఏర్పాటు చేశామని అన్నారు. ఈవి వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్య పెంపునకు చర్యలు ఉంటాయన్నారు. మంగళవారం శాసనసభలో పొన్నం మాట్లాడుతూ.. ఈవీ వాహనాల రాయితీ అమలుతో రూ.900 కోట్ల పన్ను నష్టం అని.. ఉద్యోగులు ఈవి వాహనాలు కొనుగోలు చేస్తే 20 శాతం తగ్గింపు ఉంటుందని పొన్నం తెలియజేశారు.

### దమ్ముంటే మదురోలా నన్నూ పట్టుకెళ్లు..

**ట్రంప్‌కు కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో సవాల్..**

బొగోటా(జనంసాక్షి):అమెరికా వెనిజులా రాజధాని కారకస్‌పై దాడులు చేసి మదురోను బంధించింది. అయితే, ఇప్పుడు మరో దేశాధినేత కూడా ట్రంప్‌ను సవాల్ చేస్తున్నాడు. కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో సోమవారం అమెరికా ఆపరేషన్‌ను తీవ్రంగా ఖండించారు. ఒక ప్రకటనలో " నన్ను వచ్చి పట్టుకోండి. నేను ఇక్కడే మీ కోసం వేచి ఉన్నాను" అని అన్నారు."ఒకవేళ వారు ళిఅమెరికారి బాంబులు వేస్తే, రైతులు పర్వతాలలో వేలాది మంది గెరిల్లాలుగా మారతారు. మరియు దేశంలో అధిక భాగం ప్రేమించే మరియు గౌరవించే అధ్యక్షుడిని వారు నిర్బంధిస్తే, వారు ప్రజల 'జాగ్వార్'ను విడిచినట్లే అవుతుంది" అని హెచ్చరించారు. 1990లలో నిరాయుధీకరణకు ముందు వామపక్ష గెరిల్లాగా ఉన్న పెట్రో మాట్లాడుతూ.. "నేను మళ్లీ ఆయుధం ముట్టుకోనని ప్రమాణం చేశాను. కానీ మాతృభూమి కోసం నేను మళ్లీ ఆయుధాలు పట్టుకుంటాను" అని అన్నారు.వెనిజులా దాడి తర్వాత ట్రంప్ మాట్లాడుతూ.. కొలంబియాను డ్రగ్స్ విక్రయించే వ్యక్తి పాలిస్తున్నాడని ఆరోపించారు. కొలంబియా బాగా నష్టపోయిందని, ఒక చెడ్డ వ్యక్తి పాలిస్తు న్నాడని అని అన్నారు. ఈ వ్యాఖ్యలు రెండు దేశాల మధ్య ఉద్రిక్తల్ని పెంచా యి. కొలంబియాపై ఆపరేషన్ ప్రారంభించడం తనకు మంచిగా అనిపి స్తుందని ట్రంప్ అన్నారు..

## యూపీలో 2.89 కోట్ల ఓట్లు తొలగింపు

**'సర్' ముసాయిదా విడుదల**

లక్నో(జనంసాక్షి):ఉత్తర్‌ప్రదేశ్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) నిర్వహించిన ఎన్నికల సంఘం సోమవారం ఓటరు ముసాయిదా జాబితా ను విడుదల చేసింది. మొత్తం దాదాపు 2.89 కోట్ల మంది ఓటర్లను తొలగించినట్లు వెల్లడించింది. అందులో 46 లక్షల మంది ప్రాణాలతో లేరని పేర్కొంది. 2.17 కోట్ల మంది ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లారని, 25.47 లక్షల మంది ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటర్లుగా నమోదు చేసుకొని ఉన్నారని తెలిపింది.సమగ్ర సవరణకు ముందు ఉత్తర్‌ప్రదేశ్‌లో దాదాపు 15.44 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. తాజా తొలగింపుతో ఆ సంఖ్య దాదాపు 12.56 కోట్లకు తగ్గింది. ఇఅఎఔఖ యాప్, ఎన్నికల సంఘం వెబ్‌సైట్ ద్వారా ఈ ముసాయిదా జాబితాలో తమ పేరు ఉందోలేదో తెలుసుకోవచ్చని ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. ఒకవేళ ఎవరి పేరైనా మిస్ అయినా, తమ వివరాల్లో తప్పిదాలు ఉన్నా.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ వేదికగా అభ్యంతరాలు సమర్పించే అవకాశం ఉంది. .ఆ అభ్యంతరాలను పరిష్కరించిన తర్వాత ఎస్ఐఆర్ తుది జాబితా మార్చి 6న విడుదల కానుంది. ఎస్ఐఆర్ రెండో దశలో ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, పుదుచ్చేరి ఉన్నాయి. గతేడాది తొలిదశ బిహార్‌లో పూర్తయింది. ఆ తర్వాత అక్కడ అసెంబ్లీ ఎన్నికలు కూడా జరిగాయి. గత నెలలో బెంగాల్‌లోనూ ముసాయిదా విడుదల చేశారు. కాగా.. ఈ ఎస్ఐఆర్‌ను కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. ఉద్దేశపూర్వకంగానే ఓటర్లను తొలగిస్తున్నారని విమర్శిస్తున్నాయి. ఏమాత్రం ప్రణాళిక, సన్నద్ధత లేకుండా తాత్కాలిక పద్ధతుల్లో, తీవ్ర అవకతవకలతో ఎస్ఐఆర్‌ను ఈసీ కొనసాగిస్తోందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ఆరోపిస్తున్నారు. ఈ మేరకు పలుమార్లు ఆమె ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు లేఖలు కూడా రాశారు. తాజాగా ఇదే అంశంపై ఆ పార్టీ ఎంపీ డెరెక్ ఓబ్రియన్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు

## హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చడమే లక్ష్యం

ఫార్మా ఎగుమతులు జరుగుతున్నాయని అన్నారు. ఏరోస్పేస్, రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు ఎక్కువగా జరుగుతున్నాయని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.రేపటి తరాల భవిష్యత్ కోసం హిల్ట్‌పాలసీని తీసుకొస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హిల్ట్‌పాలసీపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. 'హిల్ట్‌పాలసీని సాదాసీదా భూమార్పిడిగా చూస్తున్నారు. దీనిపై సద్విమర్శలు చేస్తే స్వీకరిస్తాం. హిల్ట్ పాలసీ ద్వారా పారిశ్రామిక ప్రాంతం.. నివాస ప్రాంతంగా మారుతుంది. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాల్లో కాలుష్యం లేకుండా చేసేందుకు సీఎం యత్నిస్తున్నారు. నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలివైపునకు తరలిస్తాం అని అన్నారు. ఈ పాలసీ మేము కొత్తగా చేస్తున్నది కాదు. దీనికోసం విస్తృతంగా చర్చలు జరిగాయి. వనరులు సమకూర్చుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది. హిల్ట్ పాలసీ గురించి తెలియకుండా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. పారిశ్రామికవేత్తల భూములను.. ప్రభుత్వ భూములని ప్రచారం చేస్తున్నారు. జీవో ఎంఎస్ 19కు సంబంధించి లీజు భూములపై ప్రభుత్వానికి సర్వాధికారులు ఉంటాయని గత ప్రభుత్వం జీవో తెచ్చింది. స్వచ్ఛందంగా ముందుకు వస్తే భూములు కన్వర్ట్ చేస్తాం. నగరవాసులను కాలుష్యం నుంచి రక్షించాలన్నదే మా లక్ష్యం అన్నారు. మా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హేతుబద్ధత, శాస్త్రీయత ఉండాలని చూస్తున్నాం. భవిష్యత్ గురించి ఆలోచించే మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. మనం ఇన్ఫర్మేషన్ రెవల్యూషన్‌లో ఉన్నామని, అంతరిక్షంలో ఇళ్లు కట్టుకోబోతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నాం కానీ, ఈ భూమిపై పుట్టిన జీవికి స్వచ్ఛమైన గాలి, నీరు అందించలేని అసమర్థ నాగరికతలో ఉన్నామనేది చేదు నిజం. అభివృద్ధి పేరిట జరుగుతున్న పర్యావరణ విధ్వంసాన్ని ఆపి, రాబోయే తరాలకు ఒక 'క్లీన్ ఎన్విరాన్ మెంట్'ను అందించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం 'హిల్ట్' పాలసీకి శ్రీకారం చుట్టిందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. చాలా మంది హిల్ట్ పాలసీని కేవలం పారిశ్రామిక ప్రాంతాలను నివాస ప్రాంతాలుగా మార్చే ఒక సాదాసీదా 'ల్యాండ్ ట్రాన్స్‌ఫార్మేషన్' ప్రక్రియగా చూస్తున్నారు. కానీ ఇది కేవలం రెవెన్యూ రికార్డుల్లో మార్పు కాదు. 'పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలికి తరలించి, మన పిల్లలకు పీల్చేందుకు స్వచ్ఛమైన గాలిని, తాగేందుకు విషరహితమైన నీటిని అందించాలన్నదే మా సంకల్పం. ఇది రాబోయే తరాల కోసం మా ప్రభుత్వం వేస్తున్న ఆరోగ్యకరమైన పునాది అని మంత్రి వివరించారు. 1970వ దశకంలో హైదరాబాద్ పారిశ్రామిక ప్రస్థానం మొదలైంది. అప్పట్లో బాలానగర్, సనత్ నగర్, ఉప్పల్, జీడిమెట్ల వంటి ప్రాంతాలు నగరం వెలుపల ఉండేవి. కానీ నేడు..ఈ ప్రాంతాలు నగరం నడిబొడ్డున చేరాయి. ఫ్యాక్టరీ గోడ పక్కనే అపార్ట్‌మెంట్లు వెలిశాయి. పరిశ్రమల చిమ్నీల నుండి వచ్చే విషపూరిత పొగ నేరుగా బెడ్‌రూమ్‌ల్లోకి ప్రవేశిస్తోంది. నివాస గృహాలకు, పరిశ్రమలకు మధ్య ఉండాల్సిన 'బఫర్ జోన్' మాయమైపోయింది.మనం మన పిల్లల కోసం కోట్ల ఆస్తులు కూడబెట్టవచ్చు కానీ, వారు పీల్చే గాలి, తాగే నీరు విషతుల్యం అయితే ఆ ఆస్తుల వల్ల ఉపయోగం ఏంటని మంత్రి ప్రశ్నించారు. ఇది 'బిడ్డలకు బంగారు గిన్నెలో విషం ఇచ్చి తాగమన్నట్టు' ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి ఒక్కసారి నాశనమైతే తిరిగి రాదని, మనం ఈ భూమికి యజమానులం కాదని, కేవలం ధర్మకర్తలం మాత్రమేనని గుర్తుచేశారు.చరిత్రలో గొప్ప మార్పులన్నీ ఒకే అడుగుతో మొదలవు తాయని, అభివృద్ధి పేరిట జరుగుతున్న విధ్వంసాన్ని ఆపడానికి ఆ మొదటి అడుగు తెలంగాణ నుండే ఎందుకు పడకూడదని మంత్రి శ్రీధర్ బాబు ఉద్ఘాటించారు. రాజకీయ విమర్శలు పట్టించుకోకుండా, నేల మనుగడ కోసం, పిల్లల ప్రాణాలను కాపాడటం కోసం ఈ చారిత్రక బాధ్యతను ప్రభుత్వం కోసం ఈ చారిత్రక బాధ్యతను ప్రభుత్వం భుజానెత్తుకుందని ఆయన స్పష్టం చేశారు. పరిశ్రమలను జనావాసాలకు దూరంగా తరలించడం ద్వారా హైదరాబాద్‌ను కేవలం కాంక్రీట్ వనంగా కాకుండా, ఒక నివాసయోగ్యమైన మహా నగరంగా మార్చడమే 'హిల్ట్' పాలసీ అంతిమ లక్ష్యమని ఆయన వ్యాఖ్యానించారు.

### జిల్లాలు, రెవెన్యూడివిజన్లు, మండలాలను పునర్వ్యవస్థీకరిస్తాం

పునర్వ్యవ స్థీకరణను సరిచేస్తామని పొంగులేటి పునరుద్ఘా టించారు. గత ప్రభుత్వ తప్పదాలతో ఒకే నియోజకవర్గంలోని నాలుగు మండలాలు.. నాలుగు జిల్లాల్లో ఉండే పరిస్థితి ఏర్పడిం దన్నారు. దీనిపై అసెంబ్లీలో చర్చించి అందరి ఆమోదంతో పునర్వ్యవస్థీకరణ చేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు.

### పరిశ్రమలను మూసివేసేలా హిల్ట్ పాలసీ

**హైదరాబాద్(జనంసాక్షి)**జీవో 27 చాలా వివాదాస్ప దంగా ఉందని భాజపా శాస నసభాపక్ష నేత ఏలేటి మహే శ్వర్‌రెడ్డి ఆరోపించారు. హిల్ట్ పాలసీపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లా డారు. " జీవో లీక్ కావడంపై ప్రభుత్వంలో ఆందో ళన ఉంది. టౌన్‌షిప్‌లు, అపార్ట్‌మెంట్‌లు ఉండా లని జీవో 27లో ఉంది. అతితక్కువ ధరకు భూ ములు ఇచ్చారు. హిల్ట్ పాలసీకి సంబంధించి సబ్ కమిటీ నిర్ణయాలను బయటపెట్టలేదు. 22 పారి శ్రామికవాడలను అన్యాక్రాంతం చేస్తున్నారు. ఫా ర్మాసిటీకోసం రైతుల నుంచి సేకరించిన భూము లను ఫోర్త్ సిటీకి ఉపయోగిస్తున్నారు. ఆ భూము లపై హైకోర్టు అఫిడవిట్ అడిగింది. పరిశ్రమలను మూసివేసేలా ప్రస్తుత పాలసీ ఉంది. గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను రద్దు చేసే అధికారం ప్రస్తుత ప్రభుత్వానికి ఉంది. గత ప్రభుత్వం ఇచ్చిన జీవోలో తప్పులు ఉంటే వాటిపై చర్యలు తీసుకోవాలి. పరిశ్రమల భూము లను రియల్ ఎస్టేట్ భూములుగా మార్చాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. భారత రాష్ట్ర సమితికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 43,342 జీవోలు దాచి పెట్టింది. ప్రస్తుత ప్రభుత్వం 19,064 జీవోలు ఇస్తే.. 3,290 జీవోలు మాత్రమే పబ్లిక్ డొమైన్‌లో ఉన్నాయి" అని ఆరోపించారు.

## 10 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు

కనుమ రోజున ఉత్సవాలు, పండుగ సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. జనవరి 17వ తేదీ నుంచి అన్ని పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయని స్పష్టం చేసింది. ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హాస్టళ్లలో ఉండే విద్యార్థులను తమ ఇళ్లకు తీసుకురావడానికి తల్లిదండ్రులు ప్లాన్ చేసుకుంటున్నారు.

### బస్సులను నిలిపివేస్తే సామాన్యులెలా ప్రయాణిస్తారు?

రైతులు పెద్ద మొత్తంలో పంట వ్యర్థాలను తగలబెట్టినప్పటికీ దిల్లీలో కాలుష్య సమస్య రాలేదని సుప్రీం కోర్టు ప్రస్తావించింది. ప్రస్తుత కాలుష్యానికి పంట వ్యర్థాల దహనం, వాహనాలు మాత్రమే కాకుండా ఇంకా సంక్లిష్టమైన కారణం ఉండొచ్చని అభిప్రాయపడింది. ఈ సమస్యకు గల ప్రధాన కారణాన్ని గుర్తించగలిగారా? అని అధికారులను ప్రశ్నించింది. కాలుష్య సమస్యపై లోతైన విశ్లేషణ చేయాల్సిన అవసరముందని అధికారులకు సూచించింది. ముందుగా కాలుష్యానికి గల ప్రధాన కారణాలను గుర్తించి.. తర్వాత దాన్ని ఎదుర్కొనేందుకు సమర్థవంతమైన పరిష్కారాలను కనుగొనాలని ఆదేశించింది.

## ట్రంప్ గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకొంటే అది నాటోకి అంతమే

విస్తరించారు. ప్రస్తుతం 30కి పైగా సభ్యదేశాలు ఉన్నాయి. నాటోలో చేరిన దేశం కూటమి కార్యకలాపాల్లో సైనిక సహకారం అందించడానికి సిద్ధంగా ఉండాలి. డెన్మార్క్ ప్రధాని వ్యాఖ్యల వేళ.. ట్రంప్ సలహాదారు స్టీఫెన్ మిల్లర్ స్పందించారు. గ్రీన్‌లాండ్ డెన్మార్క్‌దే అనడానికి ఆధారం ఏమిటని ప్రశ్నించారు. దానిని నియంత్రణలోకి తీసుకోవడం ద్వారా సైనిక కూటమి, ఆర్కిటిక్ ప్రయోజనాలను అమెరికా కాపాడుతుందన్నారు. మిల్లర్ సతీమణి కేటీ మిల్లర్ పెట్టిన పోస్టు ఇప్పటికే కలకలం సృష్టించింది. అమెరికా జెండా రంగుల్లో ఉన్న గ్రీన్‌లాండ్ మ్యాప్‌ను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. దానికి 'త్వరలో అనే పదాన్ని జత చేసిన సంగతి తెలిసిందే.

## ఇరాన్‌లో ఆందోళనలల్లో జోక్యానికి అమెరికా ప్రయత్నిస్తోంది!

కూరుకుపోయిన ఇరాన్‌లో నిరసనలు కొనసాగు తున్నాయి ధరలు పెరిగిపోవడం, కరెన్సీ విలువ పడిపోవడంతో అనేక మంది ప్రజలు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు తెలుపుతున్నారు. గతంలో కూడా ఇలాంటి నిరసనలు జరగ్గా.. ఇరాన్ అధికారులు వాటిని అణచివేశారు. ఈ తాజా ఆందోళనలపై అంతర్జాతీయ సమాజం దృష్టిసారించింది. మరోవైపు.. వెనెజువెలాపై సైనిక ఆపరేషన్ చేసి.. ఆ దేశాధ్యక్షుడు నికొలస్ మదురోను అమెరికా నిర్బంధించిన సంగతి తెలిసిందే. మదురోపై అధ్యక్షుడు ట్రంప్ తీసుకొన్న చర్యలు ఇరాన్ నిరసనకారుల్లో ధైర్యాన్ని నింపిందని జెరూసలెం పేర్కొంది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై బలప్రయోగం చేస్తే తాము రంగంలోకి దిగుతామంటూ ట్రంప్ కూడా గతంలో ఇరాన్ అధికారులను హెచ్చరించారు. ఈ క్రమంలో అమెరికా జోక్యంపై వార్తలు రావడంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరుగుతాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

**నెతన్యాహు హెచ్చరికలు..**

ఇరాన్ తన బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమాలు పునరుద్ధరించడాన్ని తాము అనుమతించమని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు. పార్లమెంటులో ఆయన మాట్లాడుతూ.. తమపై దాడి జరిగితే ఇరాన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆ దేశంలో కొనసాగుతున్న ఆందోళనల గురించి కూడా నెతన్యాహు మాట్లాడారు. స్వేచ్ఛ, న్యాయం కోసం ఇరాన్ ప్రజలు చేస్తున్న పోరాటానికి తాము మద్దతిస్తున్నట్లు తెలిపారు.

## నేపాల్‌లో ఆందోళనలు..

తదితర సరిహద్దు ప్రాంతాల్లో ఆందోళనకారులు నిరసనలు చేపట్టారు. కొన్నిచోట్ల ఈ ఆందోళనలు హిం సాత్మకంగా మారడంతో స్థానిక యంత్రాంగం చర్యలు చేపట్టింది. ప్రభావిత ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించింది.

## హైదరాబాద్‌లో ఈగిల్ టీమ్ దాడులు

**10 కిలోల గంజాయిని స్వాధీనం**

**హైదరాబాద్,జనవరి6(జనంసాక్షి):**డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు ప్రభుత్వం, పోలీసులు చర్యలు చేపడు తున్నప్పటికీ తరచూ ఎక్కడో ఒకచోట డ్రగ్స్ కలకలం రేపుతూనే ఉన్నాయి. పోలీసులు ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తూ కట్టడి చేస్తున్నప్పటికీ హైదరాబాద్ లో డ్రగ్స్ దందాకు అడ్డుకట్ట పడటం లేదు. హైదరాబాద్ లో ఈగల్ ఫోర్స్, ఎస్ఆర్ నగర్ పోలీసులు సం యుక్తంగా చేపట్టిన ఆపరేషన్ లో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. నేచర్ క్యూర్ హాస్పిటల్ రైల్వే స్టేషన్ దగ్గర రూ. ఐదు లక్షల విలువజేసే 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు డ్రగ్స్ సప్లై చేస్తున్న మైనర్ ను అరెస్ట్ చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న మైనర్ బాలుడు ముంబై డ్రగ్ సిండికేటర్లకు డ్రగ్ ట్రాన్స్పోర్టర్ గా పని చేస్తున్నట్లు గుర్తించారు పోలీసులు.

## ఒకే కుక్క... ఒక్క రోజే... 50 మందిపై దాడి

**నిర్మల్(జనంసాక్షి):**కుక్కల స్వైర విహారంతో జనం బెంబేలెత్తి పోతున్నారు. అవి దాడి చేసినప్పుడు హడావిడి చేస్తున్న అధికారులు తరవాత మరిచి పోతున్నారు. గ్రామం నుంచి పట్టణం వరకు కుక్కల బెడద తీవ్రం అవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తాజా నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో ఓ పిచ్చి కుక్క బీభత్సం సృష్టించింది. సోమవారం ఒక్కరోజే 50మందిపై దాడిచేసి గాయపరిచింది. ఈ పిచ్చికుక్క దాడిలో నలుగురు చిన్నారులు, 20 మంది మహిళలు, 26 మంది పురుషులు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు.

## 'సర్' కోసం చట్ట విరుద్ధ యాప్ వినియోగం

అనారోగ్యంగా, బలహీనంగా ఉన్నవారిని విచారణలకు రావాలని బలవంతం చేస్తూ వేధిస్తోంది. అర్హులైన ఓటర్లను చనిపోయినట్లుగా చూపిస్తోంది. 'సర్' కోసం భాజపా ఐటీ విభాగం రూపొందించిన యాప్‌ను వాడుతోంది. ఇది అప్రజాస్వామికం. రాజ్యాంగ విరుద్ధం. ఇలా సాగడానికి వీలు లేదు" అని మమతా బెనర్జీ అన్నారు. మరోవైపు, మమతా బెనర్జీ ఆరోపణలను భాజపా తిప్పికొట్టింది. ఆమె ఆరోపణలన్నీ నిరాధారం, రాజకీయ ప్రేరేపితమైనవని కొట్టిపారేసింది.

## తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి క్యూర్, ప్యూర్, రేర్ పాలసీ

శాసనసభలో స్వల్పకాలిక చర్చ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడారు. చారిత్రాత్మకంగా, 1991 నుండి ప్రతి దశాబ్దంలో మన ప్రాంతం యొక్క స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి రెట్టింపు అయింది. ఈ రోజు మనం 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్నాము. కానీ తనను వెంటాడుతున్న, ఈ సభలోని ప్రతి సభ్యుడిని వెంటాడాల్సిన ప్రశ్న ఏమిటంటే? తర్వాత ఏమి జరుగుతుంది?మనం ఏమీ చేయకపోతే ..మనం "యథావిధిగా" కొనసాగితే?2047 నాటికి మనం సహజంగానే 1.2 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని ఆర్థికవేత్తలు చెబుతున్నారు. అది గౌరవప్రదంగానే అనిపిస్తుంది. కానీ ఈ రాష్ట్రంలోని ప్రతి రైతును, ప్రతి దళితుడిని, ప్రతి గిరిజనుడిని మరియు ప్రతి మహిళను అభివృద్ధిలోకి తీసుకురావడానికి అది సరిపోదు అన్నారు.ఆ 1.2 ట్రిలియన్ డాలర్ల సహజ వృద్ధికి మరియు మనం ఆశించే 3 ట్రిలియన్ డాలర్ల గమ్యానికి మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చడానికి, మనకు గతం నుండి ఒక నిర్మాణాత్మక విరామం అవసరం అన్నారు. ఈ పేపర్ ఆ విరామం యొక్క విధానాలను వివరిస్తుంది అని తెలిపారు. ఈ దార్శనికత వ్యక్తిగత వృద్ధి నమూనా యొక్క కఠినమైన సూత్రాలపై ఆధారపడి ఉంది, ఈ లక్ష్యాన్ని సాధించడానికి, మనం కేవలం ఎక్కువ మంది కార్మికులను చేర్చితే సరిపోదని ఇది చెబుతుంది అని వివరించారు. మనకు ఒక "ఉత్పాదకత షాక్" అవసరం, మేము మాకు ఒక కఠినమైన లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాము, మా పెట్టుబడి రేటును ఊఆఖలో 52%కి పెంచడం. దీని కోసం మనం మూలధనాన్ని నియంత్రించే రాష్ట్రం నుండి దానిని ఉత్ప్రేరకపరిచే రాష్ట్రంగా మారాలి అని తెలిపారు. దేశీయ పొదుపులు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మరియు మొదటిసారిగా, మా స్టార్టప్‌ల కోసం ఆవిష్కరణలలోని నష్టాన్ని తగ్గించడానికి ఒక ప్రత్యేక ఫండ్ ఆఫ్ ఫండ్స్ మిశ్రమం ద్వారా మేము దీనిని సమీకరిస్తున్నాము అని డిప్యూటీ సీఎం వివరించారు. క్యూర్ - ప్యూర్ - రేర్: చాలా కాలంగా, భారతదేశంలో అభివృద్ధి అంటే "నిర్లక్ష్య సముద్రంలో శ్రేష్ఠత ద్వీపాలు" అని అర్థం. హైదరాబాద్ అభివృద్ధి చెందుతుండగా, మారుమూల జిల్లాలు పైనుండి కిందకు వచ్చే ఆర్థిక ప్రయోజనాల కోసం ఎదురుచూడటం మనం చూస్తున్నాము. ఈ పత్రం ఆ నమూనాను పక్కకు పెడుతుంది అన్నారు. తెలంగాణలో ఎక్కడ ఒక బిడ్డ జన్మించినా, అవి ప్రపంచ ఆర్థిక కేంద్రానికి 180 నిమిషాలలోపు ఉంటాయి అన్నారు.మానవ మూలధనం: జర్మన్ మోడల్, భవనాలు దేశాలను నిర్మించవు, ప్రజలు అలా చేస్తారు. పరిశ్రమ నిరంతరం తమకు ఉద్యోగాలు ఉన్నాయని చెబుతుంది, కానీ మన యువతకు ఆ ప్రత్యేక నైపుణ్యాలు లేవు. ఈ పత్రం ఒక సమూల మార్పును ప్రతిపాదిస్తోంది అన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ విశ్వవిద్యాలయంతో, మేము జర్మన్ డ్యూయల్-సిస్టమ్ ఆఫ్ అప్రెంటిస్‌షిప్‌ను అవలంబిస్తున్నాము అన్నారు . విద్యార్థులు తరగతి గదుల్లో కూర్చోవడం మాత్రమే కాదు వారు 3 నుండి 4 రోజులు షాప్ ఫ్లోర్‌లో మరియు 1 నుండి 2 రోజులు తరగతిలో గడుపుతారు. మేము "డిగ్రీలు" నుండి "కాంపిటెన్సీ"కి మారుతున్నాము అని డిప్యూటీ సీఎం వివరించారు. ఇంకా, ఆరోగ్య ఖర్చును ఊఆఖలో 8%కి పెంచడానికి మేము కట్టుబడి ఉన్నాము. ఎందుకంటే అనారోగ్య శ్రామిక శక్తి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థను నిర్మించదు అన్నారు. ఈ పత్రం యొక్క ప్రధాన ఉద్దేశం కోటి మంది మహిళలను కోటీశ్వరులు గా మార్చడం. మేము స్వయం సహాయక బృందాలకు రుణాలు ఇవ్వడం మాత్రమే కాదు; మేము ఆ సంఘాలను కార్పొరేట్ సంస్థలుగా మారుస్తున్నాము అన్నారు. వారికి వ్యక్తిగత క్రెడిట్ స్కోర్‌లను అందించడానికి మేము వారి తిరిగి చెల్లింపు చరిత్రను డిజిటలైజ్ చేస్తున్నాము, మారుమూల గ్రామంలోని ఒక మహిళ బంజారా హిల్స్‌లోని వ్యాపారవేత్త లాగా మూలధనాన్ని పొందేందుకు వీలు కల్పిస్తుంది అన్నారు. సబ్సిడీ ద్వారా కాకుండా, ఎంటర్‌ప్రైజ్ ద్వారా కోటి మంది మహిళలు లక్షాధికారులు కావాలని మేము కోరుకుంటున్నాము అన్నారు.2047 విజన్ డాక్యుమెంట్ పై చర్చించడానికి ప్రతిపక్ష సభ్యులను, నా సహచరులను ఆహ్వానిస్తున్నాను. మీరు ఆలోచన చేయండి, విశ్లేషించండి, మెరుగైన సూచనలు సలహాలు ఇవ్వండి అన్నారు. తాను గ్లోబల్ సమ్మిట్ లో చెప్పినట్టుగా ఇది ఒక స్థిరమైన ప్రభుత్వ ఉత్తర్వు కాదు, ఇది ఒక సజీవ వేదిక అన్నారు.2014లో, శ్రీమతి సోనియా గాంధీ మార్గదర్శకత్వంలో, మనం రాజకీయ తెలంగాణ కలను సాకారం చేసుకున్నాము. 2024లో, సంపన్న తెలంగాణ కోసం మనం ఒప్పందంపై సంతకం చేద్దాం.ముందుకు సాగుదాం అన్నారు.

## వెనెజువెలా అధ్యక్ష భవనం వద్ద కాల్పులు

**మాకు సంబంధం లేదని ప్రకటించిన అమెరికా**

**కారకాస్(జనంసాక్షి):**

వెనెజువెలా రాజధాని కారకాస్‌లోని అధ్యక్ష భవనం వద్ద భారీ కాల్పులు, పేలుళ్లు కలకలం రేపాయి. అధ్యక్షుడు నికోలస్ మదురోను యూఎస్ భద్రతా సిబ్బంది అరెస్ట్ చేసి తీసుకెళ్లిన తరువాత వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రిగ్జ్ ప్రమాణం స్వీకారం చేశారు. ఇది జరిగిన గంటల వ్యవధిలోనే అంటే సోమవారం రాత్రి సమయంలో కారకాస్‌లోని అధ్యక్ష భవనంపై గుర్తు తెలియని డ్రోన్ సంచరించింది. దీనిని గమనించిన భద్రతా దళాలు.. డ్రోన్‌పై అటాక్ చేశాయి. భారీగా కాల్పులు జరిపాయి. ప్రస్తుతం అక్కడ వాతావరణం ప్రశాంతంగా ఉన్నట్లు సమాచారం. కాగా, ఈ కాల్పులకు ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఇదిలాఉంటే.. ఈ కాల్పుల ఘటనకు అమెరికాకు సంబంధం లేదని వైట్‌హౌస్ నుంచి ఒక ప్రకటన వచ్చింది. డ్రోన్ విషయంలో అమెరికా ప్రమేయం ఏమాత్రం లేదని ప్రకటనలో పేర్కొంది వైట్‌హౌస్. ఇకపోతే అమెరికా డెల్టా ఫోర్స్ సైన్యం జనవరి 3వ తేదీన వెనెజువెలాపై దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన భార్య సిలియా ఎ÷-లోర్స్‌ను కస్టడీలోకి తీసుకుంది. తాజాగా నికోలస్ మదురోను, ఆయన భార్య సిలియాను అమెరికా అధికారులు న్యూయార్క్ కోర్టులో ప్రవేశపెట్టారు. కోర్టులో మదురో తన వాదనలు వినిపిస్తూ.. తాను ఏ తప్పూ చేయలేదని, తనను కిడ్నాప్ చేశారని జడ్జి ముందు స్టేట్‌మెంట్ ఇచ్చారు. మదురోపై ఉన్న నార్కో టెర్రరిజం ఆరోపణలను జడ్జి ఆల్విన్ హెల్లర్ స్టీన్ చదివి వినిపించగా.. అందుకు మదురో సమాధానం ఇస్తూ, తాను నిర్దోషినని, తనకు ఏమీ తెలియదని జవాబు ఇచ్చారు. అంతకు ముందు మదురోను కోర్టుకు తీసుకెళ్తున్న విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ వీడియోలో మదురో కుంటుతున్నట్టు నడుస్తున్నారు. మదురో చేతికి సంకెళ్లు వేసి ఉన్నాయి. బూడిద రంగు ట్రాక్‌సూట్ ధరించి ఉన్న ఆయన సాయుధ ట్రక్కు నుంచి దిగి నెమ్మదిగా హెలికాప్టర్ వైపు నడుస్తున్నారు. ఆ వీడియో చూసిన వాళ్లు మదురోకు గాయాలు అయినట్టు అనుమానిస్తున్నారు. మదురో ఇప్పటికీ తనను తాను వెనెజువెలా అధ్యక్షుడిగా న్యాయమూర్తికి పరిచయం చేసుకున్నారు. తాను అక్కడ కిడ్నాప్‌నకు గురయ్యానని చెప్పారు. కాగా, మదురో భార్య సిలియా ఫ్లోర్స్ కూడా న్యాయమూర్తికి తన వాదన వినిపించారు. తాను ఏ తప్పు చేయలేదని, పూర్తిగా అమాయకురాలినని జవాబు ఇచ్చారు. కాగా, మదురోపై మోపిన అభియోగాలను క్షుణ్ణంగా పరిశీలించిన జడ్జి ఆల్విన్ హెల్లర్ స్టీన్.. తదుపరి విచారణను మార్చి 17కు వాయిదా వేశారు.

## వలపు వలలో చిక్కి..

హ్యాండ్లర్లు ఓ మహిళ పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా ద్వారా సునీల్‌ను పరిచయం చేసుకున్నారు. వారితో చాటింగ్ చేసిన నిందితుడు.. భారత్‌కు చెందిన సైనిక, వాయుసేనల కీలక సమాచారాన్ని పాక్‌కు చేరవేసినట్లు అంబాలా పోలీసులు వెల్లడించారు. ఓ ప్రైవేట్ కాంట్రాక్టర్ వద్ద సూపర్‌వైజర్‌గా పనిచేస్తోన్న సునీల్ పలు మిలిటరీ యూనిట్స్‌కు సంబంధించిన ప్రాజెక్టుల నిర్మాణంలో భాగమయ్యాడు. దీంతో ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ లోపలికి సులువుగా వెళ్లగలిగాడని, అక్కడి నుంచి సున్నితమైన సమాచారాన్ని సేకరించి పాక్‌కు చేరవేసినట్లు పోలీసులు తెలిపారు.ఇటీవల సునీల్ కదలికలపై అనుమానం రావడంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారించడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. పాక్ హ్యాండర్లతో జరిపిన వాట్సాప్ చాట్‌లను, ఫోన్ రికార్డ్‌లను అతడి నుంచి స్వాధీనం చేసుకున్నారు. తనకు చెందిన కొన్ని అనుమానిత బ్యాంక్ ఆర్థిక లావాదేవీలనూ పరిశీలిస్తున్నారు. భారత్‌కు చెందిన రహస్య సమాచారం తెలుసుకునేందుకు సునీల్‌కు ఐఎస్ఐ డబ్బును ఎరగా వేసినట్లు డీఎస్పీ వెల్లడించారు. అయితే, ఈ వ్యవహారంలో ఇంకెవరి ప్రమేయం ఉందేమోననే కోణంలో విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని నాలుగు రోజుల పోలీసు కస్టడీకి తీసుకున్నామన్నారు. దర్యాప్తులో మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని తెలిపారు.

# ఏపీ ట్రాప్‌లోకి కాంగ్రెస్

- మా హయాంలోనే 90శాతం పనులు పూర్తి
- పదిశాతం పనులు పూర్తి చేస్తే నీళ్లు వాడుకోవచ్చు
- పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై బిఆర్ఎస్
- కొత్త ప్రాజెక్టు కడితే ఎప్పటికి పూర్తవుతుందో ?
- రిజర్వాయర్లను సందర్శించిన బిఆర్ఎస్ నేతలు
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి నిరంజన్ రెడ్డి



**మహబూబ్‌నగర్, జనవరి6 (జనంసాక్షి) :** పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం 10 శాతం పనులను పూర్తిచేస్తే నీళ్లను వాడుకోవచ్చని మాజీమంత్రి, బిఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు కొత్త ప్రాజెక్టు కడితే ఎప్పటికి పూర్తవుతుందని ప్రశ్నించారు. ఏపీ ట్రాప్‌లో కాంగ్రెస్ నేతలు పడిపోవద్దన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు 90 శాతం పూర్తయ్యాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. రూ.32 వేల కోట్ల పనులు బీఆర్ఎస్ పూర్తి చేసిందని తెలిపారు. రూ.27 వేల కోట్ల బిల్లులు చెల్లించామని పేర్కొన్నారు. కేసీఆర్ వచ్చాక తెలంగాణ నీటి లభ్యత గురించి తెలియజేశారని అన్నారు. ముందే అప్రమత్తమైతే తెలంగాణ నీటి వాటాను కోల్పోయేది కాదని అభిప్రాయపడ్డారు. పాలమూరులో పడావు పడ్డ ప్రాజెక్టులపై గులాబీ పార్టీ సమరభేరీ మోగించింది. ఈ క్రమంలో జూరాల ప్రాజెక్టును మాజీ మంత్రులు నింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లతో కూడిన బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం సందర్శించింది. నార్లపూర్ పంప్‌హౌజ్, రిజర్వాయర్, వ్టటెం పంప్‌హౌజ్, కరివెన రిజర్వాయర్లను సందర్శించారు. ప్రాజెక్టులను పడావు పెట్టిన ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. జూరాలకు సరాసరి 25 రోజులు వరద వస్తుందని అన్నారు. జూరాల ప్రాజెక్టు కడితే తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. 3 లక్షల పైచిలుకు జనం ముంపునకు గురవుతారని పేర్కొన్నారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయి అన్ని రిజర్వాయర్లను నింపితే 68 టీఎంసీల నీళ్లు వస్తాయని తెలిపారు. అవసరమైతే మళ్లీ నీళ్లను నింపుకోవచ్చని అన్నారు. దీనివల్ల ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. తెలంగాణ నీళ్లను వాడుకుంటే ఇబ్బందని జూరాల ప్రాజెక్టు తీసుకొచ్చారని మండిపడ్డారు. జూరాల ప్రాజెక్టును కాంగ్రెస్ నాయకులు 40 ఏళ్ల నుంచి ప్రజలకు చూపిస్తున్నారని నిరంజన్ రెడ్డి తెలిపారు. జూరాల నుంచి నీళ్లు తీసుకోవడం అంటే పాలమూరుకు నీళ్లు వద్దని చెప్పడమే అని స్పష్టం చేశారు. ఇంత చేసినా జూరాల వద్ద నీళ్లుండవని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచిని తక్కువ చేసి చూపించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఏం కోల్పోయామో అర్థమైతే ఎప్పటికీ మిమ్మల్ని క్షమించరని హెచ్చరించారు. చరిత్రలో కాంగ్రెస్‌కు స్థానమే ఉండదని.. ఎప్పటికైనా చరిత్రలో నిలిచేది కేసీఆరే అని స్పష్టం చేశారు. దొంగ మాటలు, మోసాలతో ప్రజలను ముంచాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి జీవో 24ను ఒకసారి చదువుకోవాలని సూచించారు. 90 శాతం పనులు పూర్తయిన ప్రాజెక్టును ఆపడమేంటని ఆయన ప్రశ్నించారు. తట్టెడు మట్టి తీయకుండానే బీఆర్ఎస్ ప్రభుత్వంపై అబద్దాలు ఆడుతున్నారని మండిపడ్డారు. అనేక కేసులు వేసి ఏపీ ప్రభుత్వానికి కాంగ్రెస్ నాయకులు సహకరించారని ఆరోపించారు. జూరాల నుంచి పాలమూరుకు నీళ్లు అంటేనే పెద్ద కుట్ర అని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. తప్పుల తడకగా ఉత్తమ్ కుమార్ రెడ్డి పీపీటీ ఇచ్చారని విమర్శించారు. హరీశ్‌రావు పవర్‌ఫుల్ ప్రజెంటేషన్‌తో ఉత్తమ్‌కు పీపీటీతో సమాధానమిచ్చారని తెలిపారు. ప్రజలకు అన్ని విషయాలపై సంపూర్ణ అవగాహన ఉందని అన్నారు. కృష్ణా నది నీళ్లను తెలంగాణకు దక్కకుండా చేసేందుకే కుట్రలు కొనసాగుతున్నాయని ఆరోపించారు.అప్పుడైనా.. ఇప్పుడైనా కృష్ణా నీళ్లు పాలమూరుకు రాకుండా చేస్తున్నారని అన్నారు. నిజాం కాలంలోనే కృష్ణా నీటి కోసం అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేశారని తెలిపారు. తుంగభద్రలో నీటి పంపకాలపై 65 టీఎంసీల కోసం 1944లోనే ఒప్పందాలు జరిగాయని అన్నారు. భీమా ప్రాజెక్టును యాదగిరి జిల్లాలో మొదట ప్రతిపాదించారని, ఆలమట్టిని కూడా నిజాం కాలంలోనే ప్రతిపాదించారని తెలిపారు. పాలమూరుకు 174 టీఎంసీల నీళ్లు ఇవ్వాలని నిజాం పలు ప్రాజెక్టులను నిర్మించారని పేర్కొన్నారు. కానీ నిజాం కాలంలో ప్రతిపాదించిన ప్రాజెక్టులను నెహ్రూ ప్రభుత్వం రద్దు చేసిందని గుర్తుచేశారు. అప్పటి నుంచే తెలంగాణకు అన్యాయం చేయడం ప్రారంభమైందని తెలిపారు. సిద్దేశ్వరం దగ్గర కట్టాల్సిన శ్రీశైలం ప్రాజెక్టును 86 కిలోమీటర్ల కింద కట్టారని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. సిద్దేశ్వరం దగ్గర ఆ ప్రాజెక్టు కట్టి ఉంటే గ్రావిటీ ద్వారా పాలమూరుకు నీళ్లు వచ్చేవని పేర్కొన్నారు. జల విద్యుత్ కోసం కట్టిన శ్రీశైలం నుంచి తెలుగుగంగ పేరుతో నీటిని తరలించారని అన్నారు. తెలుగుగంగ ద్వారా కడప, నెల్లూరు జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు నీళ్లు అందించారని పేర్కొన్నారు. కృష్ణా నదిని మొత్తం మలుపుకు పోయేలా పోతిరెడ్డిపాడును చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీశైలం దరిదాపుల్లోకి రాకుండా చేసే కుట్ర అప్పుడు జరిగిందని.. ఇప్పుడు కూడా జరుగుతోందని అన్నారు. కాంగ్రెస్ లేవనెత్తిన అంశం అసాధ్యమని తెలిపారు.




## నేచురల్, ఆర్గానిక్ వ్యవసాయం బెస్ట్

- వ్యవసాయంతోపాటు డైరీ, గొర్రెలు, పౌల్ట్రీ, కూరగాయలు సాగు లాభదాయకం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి
- రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ
- పాల్గొన్న వ్యవసాయ, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, అధికారులు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** నేచురల్, ఆర్గానిక్ వ్యవసాయం బెస్ట్ అని, దీని వల్ల ప్రజల ఆరోగ్యం బాగుంటుందని, భూమి సారవంతంగా మారి రైతుకు కూడా మేలు జరుగుతుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. వ్యవసాయంతోపాటు డైరీ, గొర్రెల పెంపకం, పౌల్ట్రీ పరిశ్రమ, కూరగాయలు సాగు రైతులకు లాభదాయకం అని చిన్నారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం లక్డికాపూల్ లోని ఫ్యాప్సీ కాన్ఫరెన్స్ హాల్ లో రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం డైరీ, వాల్, టేబుల్ క్యాలెండర్స్, ప్లాట్ టెలిఫోన్ డైరీలను వ్యవసాయ, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, టీ.జీ.ఓ. రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఏలూరి శ్రీనివాస్ రావు, శ్యాం, వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర చైర్మన్ బొమిరెడ్డి కృపాకర్ రెడ్డిలతో కలిసి చిన్నారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ భూమిని నమ్ముకున్న రైతులు కానీ, ఇతరులెవ్వరూ కానీ మోసపోరు అని అన్నారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు అవలంభించాలని, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ పద్ధతులు మారాలని ఆయన అన్నారు. వరి సాగులో సేంద్రియ ఎరువులు వాడాలని, మికల్ ఎరువులు ఆరోగ్యంతోపాటు భూ సారాన్ని దెబ్బతీస్తాయని చిన్నారెడ్డి వివరించారు. రాష్ట్రంలో రైతులు పండించే పంటలను విక్రయించేందుకు అందు బాటులో ఉండే మార్కెటింగ్ వ్యవస్థ అభివృద్ధి కావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. దేశ ఆహార ఉత్పత్తికి కృషి చేస్తున్న వ్యవసాయ శాఖ గొప్పదని తెలిపారు. రైతు వేదికలను సద్వినియోగం చేసుకోవాలని, శిక్షణ కాకుండా స్కిల్ డెవలప్మెంట్ అవసరం అని చిన్నారెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయ, రైతు కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి మాట్లాడుతూ దేశానికి రైతు వెన్నెముక అయితే.. ఆ రైతుకు వెన్నెముక వ్యవసాయ శాఖ అధికారులు అని అన్నారు. దేశంలోనే విత్తన భాండాగారం తెలంగాణ రాష్ట్ర మని, ప్రస్తుతం దేశంలో వ్యవసాయం గాడి తప్పిందని, వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుదాం

- పార్టీ కేడర్‌కు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పిలుపు



**సంగారెడ్డి, జనవరి 6 (జనంసాక్షి) :** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాల్టీల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పార్టీ కేడర్‌కు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సంగారెడ్డిలో స్థానిక, సదాశివపేట మున్సిపల్ ఎన్నికల సమావేశాన్ని జగ్గారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ.. తనను మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి పిలవద్దని కేడర్‌కు స్పష్టం చేశారు. భవిష్యత్ ఎమ్మెల్యే అభ్యర్థి నిర్మలా జగ్గారెడ్డిని ఈ ఎన్నికల ప్రచారానికి పిలవాలని పార్టీ కేడర్‌కు ఆయన సూచించారు. ఈ ఎన్నికల్లో టికెట్ల కోసం తన వద్దకు ఎవరూ రావద్దన్నారు. తాను ప్రచారానికి రాకున్నా.. ఈ జగ్గారెడ్డిని సంగారెడ్డి పట్టణ ప్రజలు నమ్ముతారని విశ్వాసం వ్యక్తం చేశారు. మీ గెలుపు కోసం చేసే వాగ్దానాలన్నీ తానే తీరుస్తానంటూ కేడర్‌కు ఈ సందర్భంగా జగ్గారెడ్డి భరోసా ఇచ్చారు. తన జీవితంలో మొత్తం పోలీసులను ఎదిరించి రాజకీయం చేశానని గుర్తు చేశారు. పోలీసులను అడ్డు పెట్టుకుని తానెప్పుడు రాజకీయం చేయలేదని చెప్పారు. అధికారంలో ఉన్నామని.. పోలీసులను అడ్డం పెట్టుకొని గెలవాలని చూడవద్దని పార్టీ నేతలకు ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. ఈ ఎన్నికల్లో టికెట్ల కోసం గాంధీ భవన్‌కు వెళ్లి పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌ను కలిసి ఇబ్బంది పెట్టొద్దన్నారు. ఎన్నికల ప్రచారంలో మీరు ఏం హామీలు ఇస్తారో.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి వాటిని నెరవేర్చే బాధ్యత తనదని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. ఈ ఎన్నికల బరిలో పార్టీ నిలబెట్టిన అభ్యర్థులను ఓడించాలని చూసే వారిపై వేటు ఖాయమని నేతలను జగ్గారెడ్డి హెచ్చరించారు. సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా కూన సంతోష్ ఉంటారని ఈ సందర్భంగా జగ్గారెడ్డి ప్రకటించారు. బీసీ, బీసీ మహిళా, జనరల్ ఇలా ఏ కేటగిరి అయినా.. ఆయనే మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా ఉంటారని స్పష్టం చేశారు. సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ అభ్యర్థిగా షఫీ హాఫీజ్ ఉంటారని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## క్రాప్ హాలీడే ఇచ్చిన ప్రాజెక్టు నుంచి నీళ్లు ఎత్తిపోస్తారా?

- జూరాల నుంచి నీళ్లు ఎత్తిపోయడం అసాధ్యం
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్, జనవరి6 (జనంసాక్షి) :** జూరాల నుంచి పాలమూరు లిఫ్ట్ పెడితే ఒక్క చుక్క నీరు కూడా రాదని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఎన్ని రోజులు పంపింగ్ చేసినా లాభం ఉండదని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాను ఎడారిగా మార్చే ఆలోచనలు చేస్తున్నారని అన్నారు. దీనిపై ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎందుకు ఈ ప్రాజెక్టు గురించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడలేదని ప్రశ్నించారు. యాసంగిలో జూరాల ప్రాజెక్టు కింద ఆయకట్టుకు క్రాప్ హాలీ డే ఇచ్చారని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి గుర్తుచేశారు. క్రాప్ హాలీడే ఇచ్చిన ప్రాజెక్టు నుంచి నీళ్లు ఎత్తిపోస్తారా అని ప్రశ్నించారు. జూరాల నుంచి నీళ్లు ఎత్తిపోయడం అసాధ్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలు మళ్లీ తొండి మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ నేతలు అజ్ఞానంతో మాట్లాడటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. బూత్‌పూర్ రిజర్వాయర్ నుంచి నీటిని ఎలా ఎత్తిపోస్తారని ప్రశ్నించారు. పాలమూరులో పడావు పడ్డ ప్రాజెక్టులపై గులాబీ పార్టీ సమరభేరీ మోగించింది. ఈ క్రమంలో జూరాల ప్రాజెక్టును మాజీ మంత్రులు నింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లతో కూడిన బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం సందర్శించింది. నార్లపూర్ పంప్‌హౌజ్, రిజర్వాయర్, వ్టటెం పంప్‌హౌజ్, కరివెన రిజర్వాయర్లను సందర్శించారు. ప్రాజెక్టులను పడావు పెట్టిన ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అట్టర్ ఎ÷-లాప్ అవుతుందని విమర్శించారు. కొడంగల్ లిఫ్ట్‌తో ప్రజాధనం కచ్చితంగా వృథా అవుతుందని అన్నారు. కేసీఆర్ గొప్పగా ప్రాజెక్టు డిజైన్ చేస్తే.. దాన్ని పడావు పెట్టారని మండిపడ్డారు. కాల్వలకు టెండర్లు పిలిచి పూర్తి చేస్తే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలకు నీళ్లు వస్తాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి అవగాహన లేకుంటే నిపుణులతో మాట్లాడి తెలుసుకోవాలని సూచించారు. మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇచ్చి కమీషన్లు దండుకున్న ఘనత కాంగ్రెస్ పాలకులదే అని లక్ష్మారెడ్డి విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 90 శాతం పూర్తయ్యాయని గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి ఉంటే ఆరు నెలల్లోనే పాలమూరు ప్రాజెక్టు పూర్తయ్యేదని అన్నారు. ప్రాజెక్టులు పూర్తి చేయకుండా నోటికొచ్చిన అబద్దాలు మాట్లాడుతున్నారని లక్ష్మారెడ్డి మండిపడ్డారు. చంద్రబాబుకు చెప్పి రాయలసీమ ప్రాజెక్టును ఆపించానని అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి అంటే.. ఆ వ్యాఖ్యలను ఏపీ ప్రభుత్వం తీవ్రంగా ఖండించిందని తెలిపారు.



## సీఎం ప్రజావాణిలో 545 దరఖాస్తులు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 545 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 135, రెవెన్యూ శాఖకు సంబంధించి 36, విద్యుత్ శాఖకు 27, ఇందిరమ్మ ఇండ్ల కోసం 268, ప్రవాసి ప్రజావాణికి 01 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 78 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

## బ్యాంక్ కార్యకలాపాలు సమర్థవంతంగా నిర్వహించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్..
- డిసిసిబిలో డిసిఓలతో బ్యాంక్ నిర్వహణ తీరు పై కలెక్టర్ సమీక్ష..



**హనుమకొండ ప్రతినిధి జనవరి 6 (జనం సాక్షి) :** జిల్లా సహకార పరపతి బ్యాంక్ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ లోని డిసిసిబి బ్యాంక్ ను డిసిసిబి చైర్ పర్సన్ హోదాలో కలెక్టర్ సందర్శించారు. అనంతరం డిసిసిబి బ్యాంక్ పరిధిలోని జిల్లా సహకార శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డిసిసిబి కార్యకలాపాలు సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బ్యాంక్ నిర్వహణ తీరును అడిగి తెలుసుకుంటూ బ్యాంక్ సాధించిన రికవరీ లు ఎంత? సొంత డిపాజిట్లు ఎంత? బ్యాంకు ప్రాపర్టీలు ఏంటి? లోనింగ్ పాలసీ ఏమిటి? ఉద్యోగుల పని తీరు ఏ విధం గా ఉంది? తదితర విషయాలపై సమీక్షంచి సమర్థవంతం గా చేపట్టుటకు దిశా నిర్దేశం చేశారు.బ్యాంక్ నిర్వహణ తీరు సమర్థవంతంగా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చట్ట ప్రకారం నిర్వహించాలని, బ్యాంక్ యొక్క పెర్ఫార్మెన్స్ ను పెంచుతూ పోవాలని, అదేవిధం గా బ్యాంక్ సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహించాలని అన్నారు. సమావేశం అనంతరం నూతన సం.2026 సందర్భం గా బ్యాంక్ రూపొందించిన క్యాలెండర్ ను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డిసిఓ సంజీవ రెడ్డి, జనగామ డిసిఓ కోదండరాం, డిసిఓ జయశంకర్ భూపాలపల్లి వాలు నాయక్, వరంగల్ డిసిఓ నీరజ , బ్యాంక్ సిఈఓ వజీర్ సుల్తాన్ డిపిఎం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## లాటరీ పేరుతో మోసం

### వ్యక్తి అరెస్టు

**బోథ్, జనవరి 06 (జనంసాక్షి) :** లాటరీల పేరుతో ప్రజలను మోసం చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి తెలిపారు.సొనల గ్రామానికి చెందిన తుమ్మ మహిపాల్(38) ఒక్కో ట్రోన్ 2000 వేల చొప్పున ప్లాట్లు బహుమతి అంటూ మోసం చేసే ప్రయత్నం చేయగా బోథ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితుడి వద్ద నుండి 13 లాటరీ బుక్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా లాటరీల పేరుతో మోసాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కవిత కాంగ్రెస్‌లో చేరినా ఆశ్చర్యం లేదు

- దానం, కడియం లాంటి వారే చేరారు
- తనకు మంత్రి పది ఇవ్వకుంటే కాంగ్రెస్ పార్టీకే నష్టం
- మీడియా సమావేశంలో మల్‌రెడ్డి రంగారెడ్డి



**హైదరాబాద్, జనవరి6 (జనంసాక్షి) :** ఎమ్మెల్సీ కవితపై కాంగ్రెస్ నాయకుడు మల్‌రెడ్డి రంగారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి స్వీట్ వార్నింగ్ కూడా ఇచ్చారు. మల్‌రెడ్డి రంగారెడ్డి మంగళవారం నాడు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న కవిత ఎపిసోడ్‌పై స్పందించారు. కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదన్నారాయన. దానం నాగేందర్, కడియం శ్రీహరి తమ పార్టీలోకి వస్తారని ఊహించలేదని.. చివరికి వారు వచ్చారు కదా అని ఉదహరించారు మల్‌రెడ్డి. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి కూడా చిన్నపాటి వార్నింగ్ ఇచ్చారు. మల్‌రెడ్డి రంగారెడ్డి ఎప్పటి నుంచో మంత్రి పదవి ఆశిస్తున్నారు. హైదరాబాద్ కోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని పలుమార్లు బహిరంగంగానే అడుగుతూ వచ్చారు. ఇప్పుడు కూడా అదే అంశాన్ని ఆయన ప్రస్తావించారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే పార్టీకే నష్టం కలుగుతుందని పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. పార్టీ పెద్దలు ఆలోచించాలని కోరారు. రెండు కోట్ల మంది ప్రజలు ఉన్న జిల్లాకు ఇంత వరకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. రంగారెడ్డి జిల్లా పేరు మార్పుపైనా ఆయన స్పందించారు. పేరు మార్పు తనకు ఇష్టం లేదన్నారు. రంగారెడ్డి జిల్లా పేరు మార్పు అనేది కేవలం ఊహాగానమే అని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లాలో ఎన్ని మున్సిపాలిటీలు అయినా చేసుకోవచ్చని.. జిల్లా స్వరూపం మాత్రం మారొద్దని ప్రభుత్వాన్ని మల్‌రెడ్డి కోరారు. ఫ్యూచర్ సిటీ పరిసరాల్లో రియల్ భూమ్ పెరిగిందన్నారు. భూముల రేట్లు పెరుగుతున్నాయని భూములు ఎవరూ అమ్మడం లేదన్నారు. ఫార్మాసిటీపై పోరాటం చేసినందుకే గతంలో తనను కేసీఆర్ ఓడగొట్టారని మల్‌రెడ్డి చెప్పారు. నాటి ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం ఫార్మాసిటీ వచ్చి ఉంటే 50 కిలోమీటర్ల మేర పొల్యూషన్ అయ్యేదన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఉచిత వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త సూచించారు. నాగోల్ డివిజన్ పరిధిలోని నాగోల్‌లో లో మంగళవారం ఉచిత వైద్య శిబిరం లైఫ్ స్ప్రింగ్ ఫౌండేషన్ అధ్యక్షులు డప్పు వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి కత్తులు అనిల్ కుమార్, కోశాధికారి డప్పు సాయికిరణ ,తెలంగాణ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సంఘం నాగోల్, లైఫ్ స్ప్రింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన అనుభవజ్ఞులైన వైద్యులు సేవలందించగా, సాధారణ వైద్య పరీక్షలు, రక్తపరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షలతో పాటు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. డాక్టర్లకు అభినందనలు తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైద్యానికి అన్ని విధాలా కృషి చేస్తుంది అని ఆయన అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఉప్పల శ్రీనివాస్ గుప్త గారు సూచించారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ మైసయ్య దళిత సంఘాల నాయకులు , వైద్యులు, నిర్వాహకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మతమూ మనస్సూ మనమూ

బిఎస్ రాములు
8331966987



మహిళల పట్ల అనేక వివక్షలు కొనసాగుతున్నాయి. భర్త చని పోతే బొట్టు పెట్టుకోవద్దు. పూలు అలంకరణలు నిషిద్ధం అన్నారు. రెండో పెళ్లి చేసుకోవద్దని భర్తతో పాటు చితిలో వేసి ఒక లక్ష నలభయి వేల మహిళలను సజీవంగా దహనం చేసారు. బ్రిటిష్ ప్రభుత్వం సంఘ సంస్కర్తల విజ్ఞప్తితో సతీ సహగమనం నిషేదించారు. మతం పేరిట ఆడవాళ్లకు చదువు నిషిద్ధం చేస్తే మహాత్మా జ్యోతిరావు ఫూలే, సావిత్రి బాయి ఫూలే బాలికలకు పాఠశాలలు పెట్టి చదువు నేర్పారు. వితంతువులను చేర దీసారు. రాజా రామ్మోహన్ రాయ్, కందుకూరి వీరేశ లింగం పంతులు విధవా వివాహాల సంస్కరణలు చేపట్టారు. ఇలా ఒకటొకటి మారుతూ వస్తున్నది. అయినా పలు రూపాల్లో వివక్ష అణిచివేత కొనసాగుతున్నది. ఆడవాళ్లకు తక్కువ కూలీ ఇవ్వడం, లైంగిక వేధింపులు, తల్లిదండ్రులు తమ పిల్లలను మగపిల్లలనైతే ప్రయివేటు ఇంగ్లీష్ మీడియం బడికి, ఆడపిల్లలనైతే ప్రభుత్వ బడికి పంపుతున్నారు. ఆడ పిల్లలను ఆటల పోటీలకు జిల్లా దాటి పంపరు. మగవారితో స్నేహం చేయనీయరు. వేషధారణ విషయంలో , ఇంటికి వచ్చే సమయం విషయంలో 24 గంటలు బహిరంగ జైలులో వలె క్రమ శిక్షణ పెడుతారు. మగవారికి ఈ నిబంధనలు లేవు. ఉన్నా వాటిని పాటించరు. వేషధారణ విషయంలో బాలికలపట్ల మహిళల పట్ల అనేక నిబంధనలు కొనసాగుతున్నాయి. వీటిని అరికట్టే సాంఘిక సంస్కరణల ప్రభుత్వ వ్యవస్థలు లేవు.

తెల్లవాళ్లతో దక్షణాఫ్రికాలో మహాత్మా గాంధీకి ఒక అవమానం జరిగింది. దాంతో ఇండియాలో స్వాతంత్రం కోసం ఉద్యమించాడు. మహాత్మా జ్యోతి రావు పూలేకు ఒక పెళ్లి ఊరేగింపులో అవమానం జరిగింది. సంఘ సంస్కరణకు పూనుకున్నారు. ఇలా వారు సమస్య మూలాల్లోకి వెళ్లారు. ఇపుడు సమస్య మూలాల్లోకి వెళ్లే చైతన్యం బదులు పరస్పరం అరవడానికి పరిమితం కావడం శోచనీయం. మహిళల వేష ధారణ పట్ల ఎప్పటినుండో అనేక ఆంక్షలు కొనసాగుతున్నాయని మనకు తెలుసు. పురుషులు సృష్టించిన మతాలు పురుషులకనుకూలంగా ఉండడం సహజం. అందువల్ల సమస్య మూలాల్లోకి వెళ్లి పరిష్కారం కోసం కృషి చేయాలి. సమస్య మూలంలో...స్త్రీలకు కులం లేదు అన్నారు. భార్యేషుదాసీ కరణేషు మంత్రి శయనేషు రంభా భోజ్యేషు మాతా! అని విధులు చెప్పారు. బాల్యంలో తల్లిదండ్రుల వద్ద, యవ్వనంలో భర్త వద్ద , వృద్ధాప్యంలో పిల్ల వద్ద వుండాలి. అందువల్ల న స్త్రీ స్వాతంత్ర్యా మర్హతి అన్నారు. ఇలా మహిళలకు స్వేచ్ఛ స్వాతంత్రాలు లేవన్నారు. అయినా మన రాజ్యాంగం అలా కాదని పురుషులతో సమానంగా హక్కులు, స్వాతంత్రం కల్పించింది. మరో మతంలో మహిళలు బురా? వేసుకోవాలి. పిల్లలైతే చెవులు కూడా కనపడకుండా బట్టలు ధరించాలి అన్నారు. అది కూడా కాదని భారత రాజ్యాంగం మహిళలకు సమాన హక్కులు ప్రకటించింది. అయినా మహిళలు ఈ హక్కులను అనుభవించడానికి భయ పడుతూ మగవారి మతం విధించిన పరిమితిలో బతుకు తున్నారు. భారత రాజ్యాంగం పౌరులందరు సమానం అని అంటరాని తనాన్ని, కుల వివక్ష ను , కులాధిక్య భావాలను, పురుషాధిక్య భావాలను నిర్మూలించింది.

**మహిళల పట్ల వివక్ష అణిచివేత కూడా కుల వివక్ష , కులాధిక్యత వంటివే!**

కులాధిక్యత, పురుషాధిక్యత రెండూ పితృస్వామిక పురుషాధిపత్యం నుండి జనిస్తున్నవే! దాన్ని నిర్మూలించడం అనే చైతన్యం పురుషులకు ముఖ్యంగా మహిళలకు , పీడిత కులాల వారికి అవసరం. అందుకు కృషి చేయాలి. ఆ చైతన్యం కలిగించాలి.

**మనస్సు సంగతి :** ఇక్కడ మరో విషయం గమనించాలి. అది మనస్సు సంగతి స్వభావం. మిఠాయి దుకాణం చూసినపుడు కలిగే భావాలు నీలోనివే తప్ప మిఠాయిలోనివి కాదు. రూపాయికి కిలో ఇచ్చినా కొందరు ఎద్దు మాంసం తినరు. . ఒకరిని ఫలానా కులం స్త్రీ అనగానే నీలో కలిగే భావాలు నీలోనివే! ఇలా ఒక మహిళను చూసినపుడు కలిగే భావాలు నీలోనివే తప్ప మహిళలోనివి కాదు. ఒక పువ్వు ను చూసినపుడు కలిగే భావాలు నీలోనివే తప్ప పువ్వు లోనివి కాదు. నీలో కలిగే భావాలకు నీలో స్థిర పరుచుకున్న విలువలు , భావాలు స్పందనలు కారణం. స్వీటును తినాలనే భావం నీలోనిదే తప్ప స్వీటు లోనిది కాదు. అట్లే బట్టలను బట్టి వగలను బట్టి అలంకారాలను బట్టి నీలో కలిగే భావాలు నీలోనివే.!! ఒక నాటకంలో వారి డ్రెస్సులనడక నడత బట్టి కూలి, జవాన్, కలెక్టర్, భూస్వామి వంటి భావాలు కలుగుతాయి. ఆ భావాలు ఆ వేషధారణలో లేవు. ఆ వస్తువులలో లేవు. నీ భావాలకు ఎదుటి వారిని బాధ్యులను చేస్తున్నావు. ఎదుటి వారిని తప్పు పడుతున్నావు. పిల్లవాడు మిఠాయి కావాలని ఏడుస్తే మిఠాయి వాన్ని తిట్టి పొమ్మన్న తల్లి మనకు తెలుసు! అలాగే మద్య పాన నిషేధం అమలు జరుపాలని ఉద్యమాలు జరిగాయి. తాగుమని ఎవరన్నారు? నీ మనస్సు కోరింది. కనపడితే స్వీటు తినాలనే కోరిక, సినిమా పోస్టర్ చూసి సినమా చూడాలనే కోరిక, మద్యం , మహిళ అందుబాటులో వుంటే అనుభవించాలనే కోరిక మద్యంలో గాని మహిళల్లో గాని లేదు. అవి నీలో కలిగిన భావాలే!! అయినా మద్య నిషేదం విధించాలని అంటాము. పిల్లలు ఫలానా టీవీ యూట్యూబ్ చూడకూడదని నిషేదం విధిస్తాము. మనస్సు కంట్రోల్ చేసికోలేనపుడు మద్య నిషేదం, విధిస్తాము. మహిళల పట్ల పురుషులకు కలిగే భావాలను నిషేదించ లేక మహిళలే జాగ్రత్తలు తీసుకోవాలని అంటుంటుంటారు. సినిమాల్లో టీవీల్లో యూ ట్యూబులలో పలు రెచ్చ గొట్టే అంగాంగ ప్రదర్శనలు మగ ఆధిపత్యం, మహిళను ఆట వస్తువుగా భోగ వస్తువుగా అబల గా చూపిస్తున్నారు. ఇవన్నీ పితృస్వామిక పురుషాధిపత్యం లో భాగంగా కొనసాగుతున్నాయి. వాటిని మతాలు మత సంస్కృతి లో భాగంగా ఆచరిస్తున్నారు. అనేక విధి నిషేదాలు ఆచరించే మతం ముఖ్యమా? అందరిని సమానంగా చూసే భారత రాజ్యాంగం ముఖ్యమా? అనేది తేల్చుకోవడం అవసరం! మహిళా రచయిత్రులు సమస్యలకు మూలమైన పురషాధిపత్య పితృస్వామిక వ్యవస్థ స్వభావాన్ని విలువలను , సంస్కృతిని వాటి మూలాలను అర్థం చేయించడం అవసరం. మనస్సుకు కళ్లెం వేయాలని కోరికలే దుఃఖానికి కారణం అని చెప్పిన బుద్దుడిని తలుచుకోవడం అవసరం.

# వెనిజులాపై అమెరికా దాడి.. 21వ శతాబ్దంలో సార్వభౌమత్వం

21వ శతాబ్దంలో ప్రపంచం బహుధ్రువ రాజకీయ వ్యవస్థ వైపు వేగంగా సాగుతోంది. అయితే 2026 జనవరిలో వెనిజులాపై అమెరికా చేసిన సైనిక దాడి ఆ అభివృద్ధిపై తీవ్రమైన ప్రశ్నలు రేత్తించింది. నికోలస్ మదురోను బంధించడం కేవలం ఒక దేశ రాజకీయ సంఘటన మాత్రమే కాదు, అంతర్జాతీయ శక్తి సమీకరణల్లో ఏర్పడిన అసమానతలకు, సార్వభౌమత్వం బలహీనతలకు, న్యాయ వ్యవస్థల్లో లోతైన సమస్యలకు ప్రత్యక్ష సాక్ష్యం. 1990ఉ2025 మధ్య అమెరికా చేసిన 70 శాతం విదేశీ జోక్యాలు "ప్రజాస్వామ్య పరిరక్షణ" లేదా "మానవ హక్కులు" కారణాలతో జస్టిపై చేయబడ్డాయి. ఆ జోక్యాల్లో 60 శాతం పైగా దేశాలు సహజ వనరులు, ముఖ్యంగా చమురు, గ్యాస్ నిల్వలతో సంబంధం కలిగి ఉన్నాయి. వెనిజులా ప్రపంచంలోనే అతిపెద్ద చమురు నిల్వలలో ఒకటిగా ఉండటం, ఈ దాడికి భౌగోళిక-ఆర్థిక కోణాన్ని స్పష్టంగా చూపిస్తోంది. 2013ఉ2025 మధ్య అమెరికా ఆంక్షల కారణంగా దేశ జిడిపి సుమారు 75 శాతం పడిపోయింది. చమురు ఎగుమతులపై ఆధారపడే దేశంగా, విదేశీ మారక నిల్వలు 2014 లో 300 బిలియన్ డాలర్ల నుంచి 2024 నాటికి 50 బిలియన్ డాలర్లకు తగ్గాయి. 2019-2020 మధ్య ద్రవ్యోల్బణం 100 శాతం మించిపోయింది. దేశంలో సామాజిక అసంతృప్తి పెరిగింది, బాహ్య జోక్యానికి అనుకూల వాతావరణం ఏర్పడింది.

2025-2026 మధ్య ప్రజల 60 శాతం కనీస ఆహారం, వైద్యసౌకర్యాలను పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. యు ఎన్ హెచ్ సి ఆర్ ప్రకారం, 2025 చివరగా 1.2 మిలియన్ ప్రజలు శరణార్థులుగా బయటకు వెళ్లారు. ఇది 2020-2025 మధ్య 35 శాతం పెరుగుదల. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సామర్థ్యం 2000ఉ2025 మధ్య సరిగా పనిచేయలేదని 65 శాతం అభివృద్ధి చెందుతున్న దేశాలు భావిస్తున్నాయి. వెనిజులా దాడి ఈ అనమ్మకాన్ని మరింత బలపరుస్తోంది. 2018-2025 మధ్య ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి కీలక నిర్ణయాలను మాత్రమే తీసుకుంది. నిర్లక్ష్యం అభివృద్ధి చెందుతున్న దేశాలపై అస్థిరతను పెంచింది.

లాటిన్ అమెరికా దేశాలు 1950-2000 మధ్య సుమారు 40 సార్లు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అమెరికా జోక్యాలను ఎదుర్కొన్నారు. బ్రెజిల్, మెక్సికో, కొలంబియా, క్యూబా దేశాలు సార్వభౌమత్వం ఉల్లంఘన ఆమోదయోగ్యం కాదు అని స్పష్టంగా ప్రకటించాయి. 2025-2026 మధ్య, లాటిన్ అమెరికా ప్రజల్లో 72 శాతం విదేశీ సైనిక జోక్యాన్ని తమ దేశాల అభివృద్ధికి ప్రధాన అడ్డంకిగా భావిస్తున్నారు. 2026 లో కొలంబియా, బ్రెజిల్, మెక్సికో వంటి ప్రధాన దేశాలు తక్షణమే అమెరికా దాడులను ఖండించాయి. రష్యా, చైనా, ఇరాన్ దేశాలు దాడిని ఖండించగా, యూరోపియన్ కొన్ని దేశాలు సంయమనం పాటించాయి. 2020-2025 మధ్య, ప్రపంచ సైనిక వ్యయాలు 18 శాతం పెరిగాయి, 55 శాతం ప్రధాన శక్తుల మధ్య పెరుగుతున్న అనమ్మకం కారణం. 2024-2025 మధ్య, అమెరికా సైనిక దళాలు వెనిజులా సమీప ప్రాంతంలో మోహరించబడ్డాయి. 2026 జనవరిలో చేసిన దాడి ప్రాంతీయ శాంతి, ఆర్థిక వ్యవస్థ, ప్రజల ప్రాణాలకు నేరుగా ప్రమాదకరంగా మారింది. యూరోప్ లోని కొన్ని దేశాలు ఐక్యరాజ్యసమితి చట్టాలు, భద్రతా విధానాలను పునరుద్ధాటించడంలో యోచి స్తున్నారు.

భారత్ 2014-2025 మధ్య స్వతంత్ర వ్యూహాత్మక సమతుల్యతను పాటించింది. ప్రపంచ వాణిజ్యంలో 85 శాతం సముద్ర మార్గాలపై ఆధారపడిన భారత్, అంతర్జాతీయ అస్థిరతను ప్రత్యక్షంగా అనుభవించడానికి జాగ్రత్త వహించింది. 2025ఉ2026 మధ్య, వెనిజులా పరిణామాలపై భారత్ మౌనంగా, పరిశీలనాత్మకంగా స్పందించింది. భారత ప్రభుత్వం పర్యాటకులకు, వ్యాపారులకు మార్గదర్శకాలను 2026 జనవరిలో జారీ చేసింది. 2025ఉ2026 మధ్య, లాటిన్ అమెరికా దేశాలు వెనిజులా దాడి కారణంగా పెరిగిన శరణార్థుల సమస్యను ఎదుర్కొంటున్నాయి. యు ఎన్ హెచ్ సి ఆర్ నివేదిక ప్రకారం, 2025 చివరగా సుమారు 1.2 మిలియన్ వెనిజులా ప్రజలు శరణార్థులుగా బయటకు వెళ్లారు. ఈ సంఖ్య 2020ఉ2025 మధ్య 35 శాతం పెరుగుదల. ప్రాంతీయ అస్థిరత సుదూరమైన ఆర్థిక, రాజకీయ ప్రభావాలను కలిగిస్తోంది. సాంకేతిక పరిశోధన ప్రకారం, 2025ఉ2026 మధ్య, వెనిజులా ఉత్పత్తి 40 శాతం తగ్గింది. ఇంధన ఉత్పత్తి 2019-2024 మధ్య 30 శాతం తగ్గిందని అంతర్జాతీయ నివేదికలు పేర్కొన్నాయి. ప్రజల ప్రాణాలు గణాంకాలుగా మారుతున్న సందర్భంలో, శరణార్థుల సంఖ్య, ప్రాంతీయ అస్థిరత, ఆర్థిక సంక్షభం పెరుగుతున్నాయి. 2025- 2026 మధ్య, వెనిజులా దాడి 15 శాతం ప్రజలకు నేరుగా ప్రభావం చూపింది. 2026 జనవరిలో పరిస్థితు లు మరింత సంక్లిష్టమయ్యాయి. వెనిజులా ఘటన ప్రపంచానికి హెచ్చరిక. నేడు ఒక దేశం, రేపు మరో దేశం శక్తి రాజకీయాల బలంగా ప్రభావితమవుతుంది. సహజ వనరులు ఉన్న దేశాలపై ముప్పు పెరుగుతోంది. మానవ హక్కులు, ప్రజాస్వామ్యం రాజకీయ ఆయుధాలుగా మారా యి. ప్రజల ప్రాణాలు గణాంకాలుగా మిగిలిపోతున్నాయి.

భారత్ 2014-2025 మధ్య స్వతంత్ర వ్యూహాత్మక సమతుల్యతను పాటించింది. ప్రపంచ వాణిజ్యంలో 85 శాతం సముద్ర మార్గాలపై ఆధారపడిన భారత్, అంతర్జాతీయ అస్థిరతను ప్రత్యక్షంగా అనుభవించాల్సి వస్తుందని అవగాహనతో సంయమన వైఖరిని ఎంచుకుంది. భారత విదేశాంగ విధానంలో 2025-2026 మధ్య, వెనిజులా దాడిని ల౦ వేసే విధంగా కాకుండా, సాధ్యమైనంత వరకు మౌనంగా, జాగ్రత్తగా పరిస్థితులను పరిశీలించింది. భారత ప్రభుత్వం పర్యాటకులకు, వ్యాపారులకు మార్గదర్శకాలను 2026 జనవరిలో జారీ చేసింది. 2025-2026 మధ్య, లాటిన్ అమెరికా దేశాలు వెనిజులా దాడి కారణంగా పెరిగిన శరణార్థుల సమస్యను ఎదుర్కొంటున్నాయి. UNHCR నివేదిక ప్రకారం, 2025 చివరగా సుమారు 1.2 మిలియన్ వెనిజులా ప్రజలు శరణార్థులుగా బయటకు వెళ్లారు. ఈ సంఖ్య 2020-2025 మధ్య శరణార్థుల గణాంకాలతో పోల్చితే 35 శాతం పెరుగుదల. ప్రాంతీయ అస్థిరత సుదూరమైన ఆర్థిక, రాజకీయ ప్రభావాలను కలిగిస్తోంది. సాంకేతిక పరిశోధన ప్రకారం, 2025-2026 మధ్య, వెనిజులా ఉత్పత్తి 40 శాతం తగ్గింది. ఇంధన ఉత్పత్తి 2019-2024 మధ్య 30 శాతం తగ్గిందని అంతర్జాతీయ నివేదికలు పేర్కొన్నాయి. ప్రజల ప్రాణాలు గణాంకాలుగా మారుతున్న సందర్భంలో, శరణార్థుల సంఖ్య, ప్రాంతీయ అస్థిరత, ఆర్థిక సంక్షభం పెరుగుతున్నాయి. 2025-2026 మధ్య, వెనిజులా దాడి 15 శాతం ప్రజలకు నేరుగా ప్రభావం చూపింది. 2026 జనవరిలో పరిస్థితులు మరింత సంక్లిష్టమయ్యాయి. వెనిజులా ఘటన ప్రపంచానికి హెచ్చరిక. నేడు ఒక దేశం, రేపు మరో దేశం శక్తి రాజకీయాల బలంగా ప్రభావితమవుతుంది. సహజ వనరులు ఉన్న దేశాలపై ముప్పు పెరుగుతోంది. మానవ హక్కులు, ప్రజాస్వామ్యం రాజకీయ ఆయుధాలుగా మారాయి. ప్రజల ప్రాణాలు గణాంకాలుగా మిగిలిపోతున్నాయి.

3.వెనిజులాపై అమెరికా దాడి ఒక దేశ రాజకీయ సంక్షభం మాత్రమే కాదు. ఇది అంతర్జాతీయ శక్తి సమీకరణల్లో జరుగుతున్న లోతైన మార్పులకు సంకేతం. సార్వభౌమత్వం బలహీనమవుతోంది. బలవంతుడిదే న్యాయం అన్న సిద్ధాంతం పైచేయి సాధిస్తోంది. ఐక్యరాజ్య సమితి సామర్థ్యంపై అనుమానాలు పెరుగుతున్నాయి. భద్రతా మండలి సంస్కరణలు అత్యవసరం. లాటిన్ అమెరికా దేశాల ప్రతిఘటన చరిత్రతో బలపడింది. విదేశీ జోక్యాలు ప్రజాస్వామ్యాన్ని బలపరిచలేదు. గత 50 సంవత్సరాల అధ్యయనాల్లో జోక్యాల తర్వాత అస్థిరతే పెరిగింది. వెనిజులా ఉదాహరణ ఆ సత్యాన్ని నిరూపిస్తోంది. ప్రపంచం బహుధ్రువంగా మారుతోంది. శక్తివంతులే నిబంధనలు నిర్ణయిస్తున్నారు. చిన్న దేశాల భద్రత ప్రశ్నార్థకంగా ఉంది. సహజ వనరులు ఉన్న దేశాలపై ముప్పు పెరుగుతోంది. చమురు, వాయు రాజకీయాలు యుద్ధాలకు దారితీస్తున్నాయి. మానవ హక్కుల మాటలు రాజకీయ ఆయుధాలుగా మారాయి. ప్రజల ప్రాణాలు గణాంకాలుగా మిగిలిపోతున్నాయి. శరణార్థుల సంఖ్య పెరుగుతోంది. ప్రాంతీయ అస్థిరత గ్లోబల్ అస్థిరతగా మారుతోంది. ఆర్థిక సంక్షభాలు సైనిక ఘర్షణలతో ముడిపడుతున్నాయి. యువత భవిష్యత్తు రాజకీయ ఆటలో బలి అవుతోంది. అభివృద్ధి పేరుతో విధ్వంసం సాగుతోంది. శాంతియుత పరిష్కారాలకు స్థానం తగ్గుతోంది. సంభాషణల బదులు క్షపణులు మాట్లాడుతున్నాయి. అంతర్జాతీయ న్యాయం శక్తివంతుల చేతిలో బందీ అవుతోంది. ఇది ప్రపంచానికి ప్రమాదకర సంకేతం. వెనిజులా ఘటన ఒక హెచ్చరిక. రేపు మరో దేశం కావచ్చు. నేడు మౌనం రేపటి అస్థిరతకు బీజం. ప్రజాస్వామ్యం బలవంతంగా ఎగుమతి చేయలేం. అది ప్రజల నుంచే పుట్టాలి. స్వాతంత్ర్యం సైనిక బలంతో రాదు. సార్వభౌమత్వం గౌరవంతోనే నిలుస్తుంది. అంతరా ౖతీయ వ్యవస్థకు నైతిక పునాదులు అవసరం. లేకపోతే శక్తి రాజకీయాలే ఆధిపత్యం చెలాయిస్తాయి. చిన్న దేశాల గొంతుక మౌనమవుతుంది. ప్రపంచం భయంతో జీవించాల్సి వస్తుంది. శాంతి ఒక నినాదంగా మిగిలిపోతుంది. యుద్ధంసాధారణంగా మారుతుంది. వెనిజులా ఈ మార్పుకు అద్దం.



డాక్టర్.రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

# రక్తం తాగుతున్న అమెరికన్ సామ్రాజ్యవాదం


ఇరవై ఒకటవ శతాబ్దంలోకి ప్రపంచం అడుగుపెట్టినప్పటికీ, ప్రపంచం చూస్తుండగానే ఏదైనా చేయడానికి వెనకాడని అమెరికా సామ్రాజ్యవాదం అసలైన రూపాన్ని శనివారం వెనిజువేలాలో చూశాం. ఎనిమిది దశాబ్దాల క్రితం రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత జపాన్‌పై అణుబాంబులు వేసి పసిపిల్లలతో సహా లక్షలాది మందిని కాల్చిచంపిన అమెరికా భీకరత్వాన్ని ప్రపంచం చూసింది. అనంతరం వియత్నాంలో రెండు దశాబ్దాల పాటు సాగిన ఆక్రమణలో లక్షలాది మందిని పొట్టన పెట్టుకోవడాన్ని, చివరికి ఆ రైతు ప్రజల పోరాటం ముందు మోకరిల్లి వెనక్కి తగ్గిన దృశ్యాన్ని కూడా చూశాం. తరువాత కూడా అనేక దేశాల్లో అమెరికా ఆక్రమణలు, కుట్రలు కొనసాగాయి. అయినప్పటికీ, మానవులు మరింత సంస్కృతులుగా మారిన ఈ ఆధునిక కాలంలో కూడా మానవత్వ విరుద్ధమైన సామ్రాజ్యవాద యుద్ధోన్మాదానికి ఏమాత్రం మార్పు లేదని, కొత్త సంవత్సరంలో తనతొలి దాడితోనే అమెరికా మరోసారి నిరూపించింది.

వెనిజువేలా అధ్యక్షుడు నికోలాస్ మదురోను, ఆయన భార్యను అపహరించిన ఈ అఘాయిత్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌లోని నియంతృత్వ దురాశకూ, ఆర్థిక లాభానికీ నిదర్శనం మాత్రమే కాదు. అమెరికా "సైనిక చర్య"కు అరగంట కూడా పట్టలేదని వార్తలు చెబుతున్నాయి. అయితే కనీసం ఐదు నెలలుగా దీనికి సంబంధించిన ఏర్పాట్లు అమెరికా చేస్తోందన్నది స్పష్టమే. ఈ కుట్రలో భాగంగానే గత అక్టోబరులో నార్వేజియన్ కమిటీ, వెనిజువేలాలో యుద్ధోన్మాదాన్ని ప్రోత్సహించే తీవ్ర రైట్ వింగ్ బావాజాల మచ్చాడో కు నోబెల్ శాంతి బహుమతి అందించింది. దాని ద్వారా మదురోను, వెనిజువెలా ప్రభుత్వాన్ని అంతర్జాతీయంగా విలన్ చేసిన తరువాతే అమెరికా దాడి జరిగింది. ఈ ఘటనలో నోబెల్ శాంతి కమిటీ కూడా సహ నిందితురాలే. ఇంతకుముందు వెనిజువేలాలో కూలదోపే ప్రయత్నాలను అక్కడి తన అనుచరుల చేత చేయించిన అమెరికా, ఈసారి నేరుగా సైనిక దాడికే దిగింది.

అమెరికాకు వెనిజువెలా నుంచి ఎలాంటి భద్రతా ముప్పు లేదు. ఈ రెండు దేశాలకు మధ్య సరిహద్దులు కూడా లేవు. భౌగోళికంగా వీటి మధ్య 4500 కిలోమీటర్లకు పైగా దూరం ఉంది. సామ్రాజ్యవాద ఆధిపత్యానికి లొంగడానికి సిద్ధంగా లేనందుకే వెనిజువెలా అమెరికాకు కంటిలో ముల్లుగా మారింది. తమ సహజ వనరులను దేశం, ప్రజల ప్రయోజనాల కోసం వినియోగించుకునే హక్కును, సార్వభౌమాధికారాన్ని వెనిజువేలా వామపక్ష ప్రభుత్వం గట్టిగా నిలబెట్టింది. అదే కారణంగా నిర్బంధం లేకుండా దోచుకున్న అమెరికా, అక్కడి చమురు కంపెనీలు వెనిజువేలాపై శత్రుత్వంతో దాడులు ప్రారంభించాయి. 2002లో హ్యూగో చావెజ్‌ను కూలదోసేందుకు చేసిన ప్రయత్నం ప్రజా ప్రతిఘటనతో విఫలమయ్యాక, అమెరికా ఏకపక్ష ఆంక్షలు విధించి ఆర్థిక యుద్ధాన్ని ప్రకటించింది. దాంతో వెనిజువేలా ఆర్థికంగా నలిగిపోయేలా చేసి, ప్రజలను కష్టాల్లోకి నెట్టడం ద్వారా అట్టడుగు తిరుగుబాటుకు వేదిక సిద్ధం చేసింది. మదురో మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు సహకరిస్తున్నాడని ట్రంప్, అమెరికా ఆరోపిస్తున్నాయి. కానీ ఆ ఆరోపణలకు ప్రపంచాన్ని నమ్మించే ఒక్క ఆధారాన్నీ చూపలేకపోయాయి.

నిజానికి లాటిన్ అమెరికా నుంచి అమెరికాకు చేరే మాదకద్రవ్యాల్లో వెనిజువెలా తీరాల ద్వారా వెళ్లేవి అతి స్వల్ప శాతం మాత్రమే. అవి అమెరికాకు చేరుతున్నాయంటే, సరిహద్దుల్లో, నౌకాశ్రయాల్లో, విమానాశ్రయాల్లో అడ్డుకోవాల్సిన బాధ్యత ట్రంప్ ప్రభుత్వానిదే.

అది చేయకుండా అట్టడుగు కుట్రకు కథలు అల్లుతూ పచ్చి అబద్ధాలు చెప్పడమే ట్రంప్ చేస్తున్న పని. దక్షణ అమెరికా మొత్తాన్ని అమెరికా ఆధిపత్యంలోకి తెచ్చే పాత మాన్‌రో సిద్ధాంతాన్ని మళ్లీ అమలు చేయడంలో వెనిజువెలా ప్రధాన అడ్డంకిగా మారిందన్నదే, అంతర్జాతీయ చట్టాలు, ప్రపంచ మర్యాదలను ఏమాత్రం లెక్కచేయకుండా అక్కడ తిరుగుబాటు చేయడానికి ట్రంప్‌ను ప్రేరేపించింది. 'బెల్ట్ అండ్ రోడ్ల ప్రాజెక్ట్ ద్వారా ఆ ప్రాంతంలో భారీగా పెట్టుబడులు పెంచుతున్న చైనా ప్రభావాన్ని తగ్గించాలన్నదీ ట్రంప్ లక్ష్యమే. ట్రంప్ చెబుతున్నట్లు మాదకద్రవ్యాలు, ఉగ్రవాదం, ప్రజాస్వామ్యం వంటి కారణాలు ఏవీకావు. ఇది 50 సంవత్సరాలుగా అమెరికాను ఆధిపత్య ఆర్థికశక్తిగా ఉంచిన పెట్రోడాలర్ వ్యవస్థను కాపాడుకోవడం కోసమే అని గ్రహించాలి.



**మదురోతోనే వెనెజువెలా ప్రజలు :**

దేశంపై దాడి చేసి వెనిజువేలా అధ్యక్షుడు నికోలాస్ మదురోను, ఆయన భార్య సీలియా ఫ్లోరెస్‌ను అమెరికా సైన్యం అపహరించిన ఘటనకు వ్యతిరేకంగా వెనిజువెలా అంతటా తీవ్ర నిరసనలు ప్రజలు చేస్తున్నారు. రాజధాని కరాకస్‌తో పాటు ప్రధాన నగరాల్లో వృద్ధులు, యువకులు, మహిళలు, పిల్లలు వేల సంఖ్యలో రోడ్లపైకి వచ్చారు. మదురోకు మద్దతుగా బ్యానర్లు పట్టుకొని, నినాదాలు చేస్తూ ప్రజలు ప్రదర్శనలు నిర్వహించారు. వెనిజువెలా సార్వభౌమాధికారంపై ఎవరి చేయి పడనివ్వబోమని, తమ ప్రియ నాయకుడు మదురోను ఎంతటి మూల్యం చెల్లించైనా తిరిగి తీసుకువస్తామని వెనెజువెలా ప్రజలు గట్టిగా ప్రకటించారు. కరాకస్‌లోని మిరాఫ్లోరెస్ రాజభవనం ముందు, ప్రధాన రహదారుల్లో ప్రజలు భారీగా గుమ్మిగూడి అనేక చోట్ల అమెరికా జెండాలను నిరసనకారులు దహనం చేశారు. అమెరికా సామ్రాజ్యవాద ఆక్రమణకు వ్యతిరేకంగా, నియంతృత్వానికి వ్యతిరేకంగా లాటిన్ అమెరికాలో మార్మోగే"గ్రింకో గో హోము నినాదంతో ప్రజలు పగలు-రాత్రి తేడా లేకుండా రోడ్లపై తమ నిరసనలు కొనసాగిస్తున్నారు. విదేశీ సైన్యం దేశంలోకి చొరబడటం ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రగిలించింది. మరోసారి దాడి జరిగితే దేశమంతా ప్రతిఘటిస్తామని ప్రజలు హెచ్చరించారు. తాత్కాలిక అధ్యక్షురాలిగా ఎన్నికైన డెల్సీ రోడ్రిగ్స్ వెనిజువెలా గగనతలంలో విదేశీ విమానాలపై నియంత్రణ విధించారు.

**మద్దతుగా ప్రపంచవ్యాప్తంగా నిరసనలు:**

స్వతంత్ర సార్వభౌమ దేశమైన వెనిజువెలాలోకి చొరబడి అమెరికా చేపట్టిన అత్యంత అమానుషమైన దాడిపై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. సముద్ర దొంగల చర్యలను తలపించేలా వెనిజువెలా అధ్యక్షుడు నికోలాస్ మదురోను, ఆయన భార్య సీలియా ఫ్లోరెస్‌ను కిడ్నాప్ చేసి డిటెన్షన్ సెంటర్లో బందించింది. అమెరికా పై ధిక్కారం న్యాయ అవగాహన, ప్రజాస్వామ్య ఆలోచనలు కలిగిన ప్రతి ఒక్కరినీ షాక్‌కు గురిచేసింది. వామపక్ష ప్రభుత్వాలు ఉన్న దేశాల నాయకులే కాకుండా, ఇతర రాజకీయ ధోరణులు అనుసరించే పాలకులు కూడా ట్రంప్ ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండించారు. వెనిజువెలాలో జరిగిన దాడిలో తమ పాత్ర లేదని, అంతర్జాతీయ చట్టాలను పాటించాల్సిందేనని అమెరికాకు అత్యంత సన్నిహిత మిత్రదేశమైన బ్రిటన్ ప్రధాని కియర్ స్టార్మర్ తక్షణమే స్పందించడం గమనార్హం. మదురో ప్రభుత్వాన్ని అధికారికంగా గుర్తించని స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ కూడా అమెరికా దాడిని తిరస్కరించారు. స్పెయిన్ రాజధాని మాడ్రిడ్‌లోని అమెరికా ఎంబసీ ముందు వేలాది మంది పాల్గొన్న ప్రదర్శన జరిగింది. వెనెజువెలా సార్వభౌధికారంలో అమెరికా జోక్యంపై పెద్దఎత్తున నిరసనలు చేసి మదురోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ నియమాలను ఉల్లంఘించి, దేశాన్ని అనిశ్చితిలోకి నెట్టేలా జరిగిన జోక్యాన్ని అంగీకరించలేమని సాంచెజ్ స్పష్టంగా చెప్పారు. సాధారణంగా అమెరికాకు మద్దతు ఇచ్చే ఫిలిప్పీన్స్, దక్షణ కొరియా వంటి దేశాల్లో కూడా విస్తృత స్థాయిలో నిరసన ర్యాలీలు జరిగాయి.

వెనిజువెలాపై ఆక్రమణ దాడికి వ్యతిరేకంగా అమెరికాలో కూడా తీవ్ర ఆగ్రహం వెల్లువెత్తుతోంది. వాషింగ్టన్, న్యూయార్క్, లాస్ ఏంజెలెస్, బోస్టన్ సహా వందకు పైగా నగరాల్లో వేలాది మంది వీధుల్లోకి వచ్చి నిరసన తెలిపారు. మరో దేశాధ్యక్షుడిని అపహరించే అధికారం అమెరికా ప్రభుత్వానికి లేదని వారు నినాదించారు. దాడిని ఖండించిన పోప్ లియో XIV, వెనిజువెలా సార్వభౌమత్వం రాజ్యాంగబద్ధమైన పాలనను పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ ఆందోళనలు ప్రపంచమంతా జరుగుతుండగానే వెనిజువెలాలో మదురోకు జరిగినట్లు మరెక్కడైనా జరగవచ్చన్న బెదిరింపును ట్రంప్, అతని అనుచరులు పదేపదే చెబుతూ బెదిరింపులు చేస్తున్నారు. 'తాను చెప్పిన దానికి సరైన పని చేయకపోతే' మదురో చెల్లించిన దానికన్నా ఎక్కువ మూల్యం చెల్లించాల్సి వస్తుందని వెనిజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగెస్‌ను ట్రంప్ బెదిరిస్తున్నారు. డెన్మార్క్‌కు చెందిన గ్రీన్‌ల్యాండ్‌ను తమకు అప్పగించాలని ట్రంప్ డిమాండ్ చేస్తున్నాడు. ౖనడా రాజధాని ఒట్టావాలోని అమెరికా ఎంబసీ ముందు జరిగిన నిరసనలో ౖనడియన్లు, లాటిన్ అమెరికన్ ప్రజలు పాల్గొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెనిజువేలా జెండా రంగుల్లో ఉన్న చమురు సీసాను లాభంగా తాగుతున్నట్టు చిత్రీకరించిన బ్యానర్లు ప్రదర్శించారు. ఇటలీలోనూ తీవ్ర నిరసనలు జరిగాయి. రోమ్‌లోని అమెరికా ఎంబసీ ముందు వేలాది మంది సోమవారం నిరసన తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద చమురు నిల్వలు వెనిజువెలా వద్ద ఉన్నందుకే అమెరికా ఈ ఆక్రమణ చర్య చేసిందని తక్షణమే మదురోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

అంతర్జాతీయ చట్టాలు, ఐక్యరాజ్యసమితి చార్టర్ పాటించాలి. అభివృద్ధి చెందిన దేశాలు ఇవి అమలు చేసి ఆదర్శంగా నిలిచినప్పుడే ప్రపంచ స్థిరత్వం సాధ్యమని ఆయన అన్నారు. ఏ దేశానికీ ప్రపంచ పోలీస్‌గా, అంతర్జాతీయ న్యాయమూర్తిగా వ్యవహరించే హక్కు లేదని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి స్పష్టం చేశారు. ఇతర దేశాలపై బలవంతం చేయడం, బెదిరింపులు చైనా తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన తెలిపారు. అమెరికా మీడియా ప్రచారం చేస్తున్న అబద్ధాలను మన దేశంలోని అనేక మీడియా సంస్థలు మింగేస్తున్నాయి. అమెరికాకు మత్తుపదార్థాలు అక్రమ రవాణా చేసే మాఫియా గ్యాంగ్‌లతో మదురోకు సంబంధం ఉందన్న ఆరోపణలు నిరాధారమైనవేనని బహుళజాతి కార్పొరేట్ మీడియాకు కూడా తెలుసు. మదురో ప్రభుత్వాన్ని అపఖ్యాతిపాలు చేయడానికి సంవత్సరాలుగా అల్లిన అబద్ధ కథనాలన్నీ కూలిపోయిన తరుణంలోనే అమెరికా నేరుగా ఈ దాడికికు దిగింది.

**మోదీ ప్రభుత్వ మౌనం :** ప్రపంచం మొత్తం ఈ అంశంపై కదిలిపోతున్నా, మోదీ ప్రభుత్వం మాత్రం మౌనంలోనే ఉంది. నూనె సంపదపై లాభం, రాజకీయ విద్వేషం పెరిగి ట్రంప్ ఆదేశాల మేరకు జరిగిన సైనిక చర్యను పేరుకైనా ఖండించడానికి భారత్ సిద్ధంగా లేదు. వెనిజువెలాలో పరిణామాలు ఆందోళనకరమని, రెండు పక్షల మధ్య శాంతి చర్చలు అవసరమని మాత్రమే విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటన చేసింది. అమెరికా మిత్రదేశాలైన యూరోపియన్ దేశాలు ప్రస్తావించిన అంశాలను కూడా ఆ ప్రకటనలో చేర్చడానికి భారత్ ముందుకు రాలేదు. భారత్ సభ్యదేశంగా ఉన్న బ్రిక్స్ కూటమిలోని బ్రెజిల్, దక్షణాఫ్రికా అమెరికా దాడిని కఠినంగా వ్యతిరేకించి ఖండించినా మోదీ ప్రభుత్వం కదలికలో లేదు. బీజేపీ ప్రభుత్వ అతివాద విధానాలకు, ట్రంప్ ప్రభుత్వంతో ఉన్న వ్యూహాత్మక సంబంధాలకు అనుగుణంగానే ఈ విషయంలోనూ వైఖరి తీసుకుంది. గ్లోబల్ సౌత్ దేశాల ప్రయోజనాలను కాపాడుతున్నామన్న వాదనను భారత్ ఇకపై చేయలేని పరిస్థితి వచ్చింది. ఈ అవమానకరమైన వైఖరిని మోదీ ప్రభుత్వం తప్పక వెనక్కి తీసుకోవాలి. అన్ని అంతర్జాతీయ చట్టాలను బహిరంగంగా ఉల్లంఘించి వెనిజువెలాపై అమెరికా చేసిన దాడిని మోదీ ప్రభుత్వం ఖచ్చితంగా ఖండించాలి. ప్రపంచ ప్రజాస్వామ్య శక్తులు, వామపక్షలు, శాంతి కోరే ప్రజలు ఈ దాడులను ఖండించాలి. వెనెజువెలా ప్రజల స్వయంకల్పన హక్కును గౌరవించాలి. "వెనెజువెలాపై దాడులు ఆపండి" అనే నినాదం నేడు అంతర్జాతీయ ఐక్యతగా మారాల్సిన అవసరం ఉంది.



టి.నాగరాజు
ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి.
ఫోన్: 9490098292

## చెలదితెర

మంచి చెడులు
ఎంచి చూడగ రెండు
ఆశాబంధం లో
జీవితం...
కష్టాలె మెండు
మనచేతలతోనె
ఆనందాలు పండు

రేడియమ్
9291527757

## ఎట్లైతే అట్లాయే..

కడుపుల
పేగుల్లేని
పాలమూరు
లేబరోల్లం..

రొండ్రొండు
జీవ నదులుండీ
జీవగంజికి
అల్లాడేటోల్లం..

పొట్టతిప్పలకు
యాడ్యాడో
ఎట్టిగా తిరిగి
రాలిపోయేటోల్లం..

మా ఉమ్మడి
పాలమూరుకూ
నడి గడ్డకూ
న్యాయంగా..

హక్కై దక్కాల్సిన
క్రిష్ణా తుంగభద్ర
నదీజలాలు
యాడ బాయే..

దశబ్దాలుగా
దోచుడేనాయే
కడుపాకలితో
సచ్చుడేనాయే..

అధికారమున్నోడి
దుడ్డు బలమున్నోడి
మూట ముల్లెలే నిండె
సొల్లు మాటలే చెల్లే..

జబర్దస్తీ జేసిరీ
ముఠాలు గట్టిరీ
కూడబలుక్కునిరీ
గెలిసిమరీ దోసిరే..

ఉమ్మడిదైతేంది
సొరాష్ట్ర మైతేంది
ఓడితేమీ గెల్సితేమీ
మీరెల్లా మా
నీల్లదొంగలే..

అసెంబ్లీల అర్సుడు
వొగని మీదొకడు
ఎగిరెగిరి దుంకుడు
వొర్లుడంతా నాటకం

పంపకాల కోసం
పానముండంగనే
పీక్కుతిన మూగిన
పెద బోదెలు మీరు..

ఎట్లైతే అట్లాయే
మానీళ్ళు మాకు
మాబతుకు మాకు
ఇపుడైన ఇస్తిరాసరే..

కళ్ళప్పగించు కోని
నోరెల్ల బెట్టు కోని
ఎన్నాళ్ళు సూసేము
నిలువునా పాతేము..

బియ్యారెస్సైతేమి
కాంగ్రెస్సైతేమి
బీజేపీ పార్టేమి
ఎల్లరూ ద్రోహులే..

బతుకుల్ని దోసెటి
దొంగల్నెల్లాబట్టి
జానులేని జిల్లోల్లం
దుక్కుల్లేసి పాస్తం..

డా.ఇక్బాల్ పాషా
9440775732

# సైబర్ నేరాల నియంత్రణలో రాష్ట్రస్థాయి గుర్తింపు

- శాంతి భద్రతల పరిరక్షణలో కొందరికి ఉత్తమ సేవా పథకాలు
- పురస్కార గ్రహీత పోలీసులను అభినందించిన ఎస్పీ స్నేహమేహ్రు

**వికారాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 6 (జనం సాక్షి) :** సైబర్ నేరాల నియంత్రణలో ముఖ్య భూమిక పోషించిన కానిస్టేబుల్ జావిద్ పాషా కు రాష్ట్ర స్థాయి పురస్కారం లభించింది. అలాగే శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతిభ కనబరిచిన జిల్లాకు చెందిన ఐదుగురు పోలీస్ అధికారులకు రాష్ట్రస్థాయి ఉత్తమ సేవ పురస్కారాలు లభించాయి. ఈ మేరకు వికారాబాద్ ఎస్పీ స్నేహమేహ్రు ఒక ప్రకటనలో తెలియజేశారు.రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన మోమిన్‌పేట్ పిఅబశ్రీశ్రీఎస్ సైబర్ వారియర్ జావిద్ పా షాపు ను జిల్లా ఎస్పీ స్నేహ మేహ్రూ అభినందించారు.సైబర్ నేరాల నియంత్రణలో బాధితులకు సత్వర న్యాయం అందించడంలో విశేష ప్రతిభ కనబరిచిన మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ సైబర్ వారియర్ (కానిస్టేబుల్) ఎం.డి. జావిద్ పాషా కు రాష్ట్ర స్థాయి పురస్కారం లభించింది.



హైదరాబాద్‌లోని స్టేట్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లోనిర్వహించినకార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి సైబర్ సెక్యూరిటీ అడిషనల్ డీజీ షికా గోయల్ చేతుల మీదుగా జావిద్ పాషా ప్రశంసా పత్రం నగదు బహుమతిని అందుకున్నారు. సైబర్ మోసాలకు గురైన బాధితుల నగదును రికవరీ చేయడంలో మరియు కేసుల ఛేదనలో పోలీస్ అధికారులకు సమన్వయంతో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ, చురుగ్గా వ్యవహరించిన జావిద్ పాషా ను వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పోలీసుల కృషికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రావడం పట్ల ఎస్పీ హర్షం వ్యక్తం చేస్తూ, ఇదే స్ఫూర్తితో సైబర్ నేర రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఉత్తమ సేవా పతకాలు పొందిన పోలీస్ అధికారులనుజిల్లా ఎస్పీ స్నేహమే హ్రు అభినందించారు.శాంతిభద్రతల పరిరక్షణలో విధి నిర్వహణలో అసాధారణ ప్రతిభ కనబరిచిన వికారాబాద్ జిల్లాకు చెందిన ఐదుగురు పోలీస్ అధికారులను ప్రభుత్వం ఉత్తమ సేవా పతకాల తో గౌరవించింది. నూతన సంవత్సర పురస్కారాలలో భాగంగా ప్రకటించిన ఈ పతకాలను అందుకున్న అధికారులను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ప్రత్యేకంగా అభినందించారు. పతకాలు సాధించిన వారు: శ్రావణ కుమార్ (డీఎస్పీ, ఏఎస్సై) మోహన్ రాజ్ (ఏఆర్ఎస్సై) ప్రకాశ్ (ఏఆర్ఎస్సై) సంజీవయ్య (ఏఆర్ఎస్సై) విఠలయ్య (హెడ్ కానిస్టేబుల్)ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. అధికారులు తమ విధి నిర్వహణలో చూపే అంకితభావానికి ఈ పతకాలు గుర్తింపు. ఇది మిగిలిన సిబ్బందికి కూడా స్ఫూర్తినిస్తుంది. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో ప్రజలకు సేవలందించాలని అని జిల్లా ఎస్పీ కోరారు.

## సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జనవరి 6 (జనంసాక్షి) :** నేటి సమాజంలో విద్యార్థులు సావిత్రి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని ప్రధాన వక్త ఆర్ రాంరెడ్డి ఫరూక్ నగర్ మండల విద్యాధికారి టి. మనోహర్ అన్నారు మంగళవారం నాడు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఫరూక్ నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద కస్తూర్బా గాంధీ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాన వక్త ఆర్ రామ్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు సావిత్రిబాయి పూలేను మార్గదర్శకంగా తీసుకోవాలని విద్యతోనే సమాజాన్ని మార్చగలమని నాడు ఎన్ని అవమానాలు అవరోధాలు ఎదుర్కొన్న సమాజంలో మహిళలు నేటికీ వివక్షకు గురవుతున్నారని ఆ వివక్ష పోవాలంటే కేవలం చదువు ఒకటే మార్గంమాని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మొగిలిగిద్ద ప్రధానోపాధ్యాయులు శేఖర్ రెడ్డి యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిలు వెంకటయ్య నరసింహులు కస్తూర్బా గాంధీ స్పెషల్ ఆఫీసర్ అరుణ మండల అధ్యక్షులు జే.లక్ష్మ దేవమ్మ ,ప్రధాన కార్యదర్శి బిజిలి సత్యం ,ఉపాధ్యక్షులు అరుణ సీనియర్ నాయకులు బి.కృష్ణయ్య జనవిజ్ఞాన వేదిక రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎటూరి కురుమయ్య శివలీల కస్తూర్బా గాంధీ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు జరగాలి



**మానవపాడు, జనవరి 6 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో.. డాక్టర్ యాకూబ్ భాష ఆధ్వర్యంలో ఆశ డే మీటింగ్ నిర్వహించి అన్ని కార్యక్రమాలపై ప్రక్షళన చేస్తూ.. గర్భిణీ స్త్రీలను ఎర్లీ రిజిస్ట్రేషన్, రక్తహీనతకు గురి కాకుండా ఐరన్ మాత్రలు ఇవ్వడం గవర్నమెంట్ హాస్పటల్లో కాన్పులు జరగాలని, టీబీ అనుమానిత వారికి స్కూటం తీసుకొని పరీక్షలు చేయించాలని, జ్వరంతో ఉన్న వారిని గుర్తించి ఆరోగ్య కేంద్రంకు పంపించాలని.. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్ని ప్రోగ్రామ్స్ లో 100% నివేదికలు సాధించాలని మరియు, వ్యాక్సిన్హ్యూమన్ పాపిలోమా వ్యాక్సిన్ కొత్తగా వచ్చింది 14 సంవత్సరాల పైబడ్డ వారిని సర్వే చేసి 90 రోజుల్లో వ్యాక్సినేషన్ ఇస్తారని 14 నుండి, 15 సంవత్సరాల వరకు బాలికలకు మాత్రమే ఇస్తారు. ఈ వ్యాక్సిన్ సర్వికల్ క్యాన్సర్ నియంత్రిస్తుందని తెలిపారు. వీటిపై సూచనలు ఇవ్వడం జరిగిందని.. అనంతరం యూనిఫామ్స్ చీరల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, వీణశ్రీ,హెలెన్, అక్కమ్మ, చంద్రన్న, సంధ్య, అనూష,సంధ్య, ఫార్మసిస్ట తిరుమలరావు, సోనీ, మాబి, రాణి, ప్రసన్నకుమారి, సుహాసిని, రేచల్, పుష్ప, జయమ్మ, స్వరూప, కృష్ణవేణి, ప్రసన్న, చిట్టెమ్మ, రేవతి, వినోదిని, ఇందిరమ్మ, అనసూయమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విరాసత్ కోసం అర్ధనగ్న నిరసన

- అధికారుల చుట్టూ తిరిగిన ప్రయోజనం శూన్యం
- విసుగెత్తి అర్ధనగ్నంగా కార్యాలయం ముందు బైఠాయింపు
- చౌడాపూర్ తాసిల్దార్ కార్యాలయంలో ఘటన



**వికారాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 6 (జనం సాక్షి) :** సమస్యలు పరిష్కారం కానప్పుడు పై అధికారులకు ఫిర్యాదు చేయడం సహజం. ధరణి వచ్చి భూమాతగా మారిన భూ సమస్యకు మోక్షము లేదు. అధికారుల చుట్టూ తిరిగి ఫిర్యాదులు చేసి చేసి విసుగెత్తి సమస్య పరిష్కారం కోసం కార్యాలయం ముందు వినుత్నంగా అర్ధనగ్నంగా బైఠాయించిన సంఘటన వికారాబాద్ జిల్లా చౌడాపూర్ తహసిల్దార్ కార్యాలయంలో జరిగింది. చౌడపూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన సత్యం అనే వ్యక్తి భూ సమస్య పరిష్కారం కోసం మంగళవారం నాడు తాసిల్దార్ కార్యాలయంలోకి అర్ధనగ్నంగా ప్రవేశించి కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలియజేశాడు. తనకు ఆరెకరాల 18 గంటల భూమి ఉందని భూమి విరాసత్ చేయడం కోసం స్థానిక తహసిల్దార్ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. తన తల్లి పేరు భూమి విరాసత్ చేయని కారణంగా విసుగెత్తి అర్ధ నగ్నంగా కార్యాలయంలోకి ప్రవేశించి కార్యాలయం ముందు బైఠాయించి హంగామా సృష్టించాడు. ఊహించని రీతిలో సత్యం అర్ధనగ్నంగా కార్యాలయంలోకి ప్రవేశించడంతో అక్కడున్న మహిళా సిబ్బంది సమస్యలు చెప్పడానికి కార్యాలయానికి వచ్చిన మహిళలు ఇబ్బందులు పడవలసి వచ్చింది. హనుమయ్య అనే రైతుకు ముగ్గురు భార్యలు ఉన్నట్లు తెలుస్తుంది. రెండవ భార్య ఈశ్వరమ్మ కొడుకు సత్యం తన తల్లి పేర భూమి విరాసత్ చేయాలని స్థానికతసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. కానీ తాసిల్దార్ వీరికి విరాసత్ చేయలేదు. ఎప్పుడు వెళ్లిన ఏదో కారణం చెప్పి కార్యాలయం చుట్టూ తిప్పించుకోవడంతో విసుకు చెందిన సత్యం అర్ధనగ్నంగా కార్యాలయం ముందు నిరసన తెలియజేశాడు. దీంతో తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది సత్యం కు సర్ది చెప్పి సమస్య పరిష్కారమయ్యే విధంగా చూస్తామని చెప్పడంతో గొడవ సర్దుమనిగింది.

## తుంకుంట డబల్ బెడ్ రూం వాసులకు బస్ సౌకర్యం కల్పించాలి



**శామీర్‌పేట్, జనవరి 6 (జనం సాక్షి) :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని తూంకుంట డబుల్ బెడ్ రూమ్ కాలనీ ప్రాంత వాసులు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలపై సంబంధిత అధికారుల దృష్టికి తీస్కుళ్లారు.ఈ క్రమంలో జిల్లా ఆర్టిఏ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి తో డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు కలిసి హకీంపేట్ డిపో మేనేజర్ సరితకి వినతి పత్రాన్ని సమర్పించారు. ముఖ్యంగా తూంకుంట డబుల్ బెడ్ రూమ్ కాలనీ ప్రాంతానికి నేరుగా బస్ సౌకర్యం కల్పించాలని కోరారు.ప్రస్తుతం సరైన బస్సు సదుపాయం లేకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు,వృద్ధులు మరియు మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు వివరించారు. అలాగే మేన్ రోడ్ వద్ద బస్సులు ఆగకపోవడం వల్ల ప్రయాణికులు దూరం నడవాల్సి వస్తోందని,ఇది సౌకర్య పరంగా ఇబ్బందిగా మారిందని తెలిపారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సరిత వినతి పత్రాన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించారు. తూంకుంట డబుల్ బెడ్ రూమ్ కాలనీ ప్రాంత వాసుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని త్వరలోనే బస్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు.అంతేకాకుండా మేన్ రోడ్ వద్ద బస్సులు తప్పనిసరిగా ఆగేలా డ్రైవర్లకు మరియు కండక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు ఆర్ అనిల్ కుమార్, చంద్ర శేఖర్,ఆర్ జావకి,శివ నాయక్,సిహెచ్ రవి,జి నాగమణి,చంద్రకళ,బంటు, అక్బర్,హేమలత, తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ వందేళ్ళ ఉత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయండి




**చేర్యాల, జనవరి 6 (జనంసాక్షి) :** భారత గడ్డపై సీపీఐ పందేళ్ళ ఉత్సవాల బహిరంగ సభ ఈనెల 18న ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగనుందని ఈ సభలను విజయవంతం చేయాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ పిలుపునిచ్చారు. మంగళవారం చేర్యాల మండల సీపీఐ కార్యాలయంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, నంగి కనకయ్య, వలబోజు నరసింహాచారి, పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, గూడెపు సుదర్శన్, పోనుగోటి శ్రీనివాసరెడ్డి, పొన్నబోయిన శ్రీనివాస్, బండారి సిద్దయ్య, ఎగుర్ల ఎల్లన్న, నంగి సత్తయ్య, పోచబోయిన పరమ శేఖర్, కర్రె ఆంజనేయులు, కేఆర్ రోహిత్ రెడ్డి, విజేష్‌లు ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేయండి



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 6 (జనం సాక్షి) :** వచ్చే మున్సిపల్ ఎన్నికల నిర్వాహనకు ఏర్పాట్లు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నియమించబడిన నోడల్ అధికారులతో ఎన్నికల నిర్వహణ సిద్ధతపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...సంబంధిత నోడల్ అధికారులు ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లతో ముందుగానే సిద్ధంగా ఉండాలని, తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాలను కచ్చితంగా పాటించాలని, ఎక్కడా అలసత్వానికి తావివ్వకూడదని హెచ్చరించారు. నోడల్ అధికారులు మరోసారి తమకు కేటాయించిన బాధ్యతలను పునఃసమీక్షంచుకుని, ఎన్నికల నియమ నిబంధనలను క్షుణ్ణంగా చదివి అవగాహన పెంచుకోవాలని, చిన్న తప్పిదం కూడా జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని, శాఖల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత తహసిల్దార్లు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాపై రాజకీయ పార్టీలతో సమీక్ష



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 6 (జనం సాక్షి) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని 12 మున్సిపాలిటీల్లో తొమ్మిది జీహెచ్ఎంసీలో విలీనమవగా, మిగిలిన మూడు మున్సిపాలిటీలు ు మూడుచింతలపల్లి, ఎల్లంపేట్, ఆలియాబాద్ ు పరిధిలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితా సవరణపై జిల్లా కలెక్టర్ మను చౌదరి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీలు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఓటరు జాబితా మ్యాపింగ్ సమయంలో బోగస్ ఓట్లు, మృతుల పేర్లు, డబుల్ ఓట్లు గుర్తించి తొలగించాలన్నారు. ఈసారి ఎన్నికలు బ్యాలెట్ పేపర్ల ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. వార్డుల పునర్వ్యవస్థీకరణ కారణంగా మారిన పోలింగ్ బూత్‌లను సరిచేసి, ప్రజలకు సౌకర్యంగా ఉండేలా దగ్గర ప్రాంతాల్లోనే పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవసరమైన చోట బూత్‌ల సంఖ్యను పెంచాలని సూచించారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు వ్యక్తం చేసిన సమస్యలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాంబశివరావు, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ మతిన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమంగా పాఠశాలకు రావాలి




**చిలప్‌చేడ్, జనవరి 6 (జనంసాక్షి) :** మండలంలోని రహీంగూడ తండా, నీల్య తండా, రహీం గూడ లలో నేడు మండల విద్యాధికారి విట్టల్ సందర్శించి పాఠశాలకు క్రమంగారాని పిల్లల ఇళ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలలకు క్రమంగా పంపాలని బడి ఈడు కలిగిన ప్రతి విద్యార్థి క్రమంగా స్కూల్ కి హాజరు కావాలని అన్నారు. రహీం గూడా తండాలో బడి మానివేసిన సూర్యను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సోమక్కపేట నందు ఆరవ తరగతిలో చేర్చుకోవడం జరిగింది వారి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థి ప్రతిరోజు పాఠశాలకు పంపాలని సూచించడం జరిగింది.అనంతరం మండల పరిషత్ పాఠశాల సోమక్కపేట తండా సందర్శించి విద్యార్థులతో పాటు మధ్యాహ్న భోజనం చేసి మధ్యాహ్న భోజనానికి పర్యవేక్షంచడం జరిగింది మధ్యాహ్న భోజనంపై వంట వారికి తగు సూచనలు చేయడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సోమక్కపేట పదవ తరగతి విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులకు పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తగు సూచనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అజయ్ కుమార్, యాదవ్ గౌడ్ పాల్గొన్నారు.

# కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటు చేయండి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కోరిన అఖిలపక్ష బృందం

**అమీన్పూర్, జనవరి 6 (జనం సాక్షి) :** పరిపాలన సౌలభ్యం, ప్రజల సౌకర్యార్థం కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ పాత అమీన్పూర్ మండల పరిధిలోని ఎనిమిది గ్రామాల అఖిలపక్ష బృంద సభ్యులు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2018లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అమీన్పూర్ పేరుతో కిష్టారెడ్డిపేట, పటేల్ గూడ, సుల్తాన్పూర్, జానకంపేట, దాయర, ఐలాపూర్, ఐలాపూర్ తాండ, వడకపల్లి గ్రామాలతో కలిసి మండలాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో విలీనం చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అమీన్పూర్



మున్సిపాలిటీనీ జిహెచ్ఎంసి లో విలీనం చేయడంతో పాటు బీరంగూడ, అమీన్పూర్ కేంద్రాలుగా రెండు డివిజన్లు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విభజనలో అమీన్పూర్ మండలానికి తీవ్ర అన్యాయం జరిగిందని వారు ఎమ్మెల్యేకు విన్నవించారు. 8 గ్రామాల పరిధిలో 60 వేలకు పైగా జనాభాతో పాటు సుల్తాన్ పూర్ ఇండస్ట్రియల్ పార్క తో పాటు 40 వేలకు పైగా ఓటర్లు ఉన్నారని వారు తెలిపారు. పరిపాలన సౌలభ్యం, అభివృద్ధి వికేంద్రీకరణ కోసం కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటుకు సంపూర్ణ సహకారం అందించాలని వారు ఎమ్మెల్యేకు విన్నవించారు. ఎందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి నూతన డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ ఈర్ల దేవానంద్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు, సత్యనారాయణ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి శ్రీనివాస్, మాజీ సర్పంచులు ఏర్పుల కృష్ణ , ఈర్ల శ్రీకాంత్, భాస్కర్ గౌడ్, దేవదానం.మాజీ ప్రజా ప్రతినిధులు, బిజెపి కౌన్సిలర్ సభ్యులు అంజిరెడ్డి బిజెపి మండల ఉపాధ్యక్షుడు శ్రీహరి, నాయి కోటి మహేందర్, మాణిక్యం, దొంతి పెంటేష్, సుదర్శన్, శ్రీని వాస్ చారి, ప్రశాంత్ రెడ్డి, దొంతి వెంకటేష్, కాజిపల్లి రమేష్, ముత్యాల అశోక్, శ్రీనివాస్, నగేష్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక స్థలం కాపాడాలి



**సంగారెడ్డి టౌన్, జనవరి 6 (జనం సాక్షి) :** దళిత కుటుంబ లకు చెందిన స్మశాన వాటిక స్థలం అక్రమణ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోని స్మశాన వాటిక స్థలం కాపాడాలని మంగళవారం, ఎస్‌సి, ఎస్‌టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు వినతి. అందోల్ మండలం చందం పేట గ్రామం సర్వే నెంబర్ 692 లో ఉన్న దళిత కుటుంబాలకు చెందిన స్మశాన వాటిక స్థలం అక్రమ మించి బొంద లు సైతం తొలగగిస్తూ దళిత కుటుంబ లకు చెందిన స్మశాన వాటిక స్థలానికి వెళ్లే దారిని సైతం మూసి వేస్తూ దళిత కుటుంబ లకు చెందిన స్మశాన వాటిక స్థలం ఆక్రమించి పంట పొలాలు చేసుకుంటున్న వారి పై చర్యలు తీసుకోని స్మశాన వాటిక స్థలం కాపాడాలని కోరుతూ తెలంగాణా ఎస్ సి ఎస్ టీ కమిషన్ చైర్మన్ కి వినతిపత్రం ఇచ్చిన అందోల్ మండలం చందం పేట గ్రామం దళిత కుటుంబ ల ప్రజలు మేకల మల్లేశం, మహేందర్, బాలేషా, రాములు, కిష్టమ్మ, పద్మ, శిరీషా, విజయ కుమారి, మచ్చేందర్ సాయి కుమార్ అనిల్ కుమార్ రామస్వామి తదితరులు ఇట్టి కార్యక్రమంలో ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కుమారుడి చేతిలో తండ్రి హతం

- సుత్తి, కర్రతో తలపై దాడి
- మెదక్ జిల్లాలో విషాద ఘటన



**పాపన్నపేట, జనవరి 6 (జనంసాక్షి) :** డబ్బు కోసం తండ్రినే పెద్ద కుమారుడు హతమార్చాడు. ఈ విషాద సంఘటన మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని సీతానగర్ గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు .. సీతానగర్ గ్రామానికి చెందిన లంగాడి లక్ష్మయ్య (48) వ్యవసాయంతో పాటు ఓ లైన్ మెన్ వద్ద విద్యుత్ పనుల కోసం ప్రైవేటు సహాయకుడిగా పని చేస్తున్నాడు. ఇతడికి భార్య శేఖమ్మతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కొడుకు శ్రీకాంత్ వివాహానికి,వ్యవసాయానికి కొంత అప్పులు అయ్యాయి. పెద్ద కొడుకు శ్రీకాంత్ కు లక్ష్మయ్యకు తరచూ డబ్బుల కోసం గొడవ జరిగేది. డబ్బులు ఇవ్వకపోతే చంపుతా అంటూ తరచూ శ్రీకాంత్ తండ్రిని బెదిరించేవాడు. సోమవారం రాత్రి లక్ష్మయ్య ఇంటికి రాగానే శ్రీకాంత్ మళ్లీ డబ్బులు అడగడంతో ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. శ్రీకాంత్ ఆవేశంలో ముందుగా సుత్తి తో తండ్రిపై దాడి చేయగా తల్లి శేఖమ్మ అతని వద్ద నుంచి సుత్తిని లాక్కోవడంతో శ్రీకాంత్ మళ్లీ అక్కడే ఉన్న కర్రతో లక్ష్మయ్య తలపై దాడి చేయడంతో తీవ్ర గాయమైంది. వెంటనే కుటుంబీకులు మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షంచి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి భార్య శేఖమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

# విద్యార్థులకు పాఠాలు చెప్పిన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్

**గద్వాల నడిగడ్డ, జనవరి 6 (జనం సాక్షి) :** విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు హాజరై బాగా చదువుకునేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎల్లప్పుడూ వారిని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. మంగళవారం కేటిదొడ్డి మండలంలోని పాగుంట గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడి నుండి పాఠశాల నిర్వహణ,విద్యార్థుల హాజరు,బోధన విధానం, సౌకర్యాలపై సమగ్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ తప్పనిసరిగా ప్రతిరోజూ తరగతులకు హాజరై, శ్రద్ధతో చదువుకోవాలని స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల ఎఫ్.ఆర్.ఎస్ హాజరు యాప్ ను పరిశీలించి, ఉపాధ్యాయులు అందరూ పాఠశాలకు సకాలంలో హాజరై 100% హాజరు నమోదు కావాలన్నారు. విద్య అనేది భవిష్యత్తుకు పునాది కాబట్టి హాజరును అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి, వారి తెలుగు మరియు ఆంగ్ల భాషా నైపుణ్యాలను పరిశీలించి వారికి విద్యాబోధన చేశారు. కొంతమందిని బోర్డుపై చదివించడంతో పాటు ప్రశ్నలు అడిగి వారి విద్య సామర్థ్యాలను తెలుసుకున్నారు. విద్యార్థులు చదవడం చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రాథమిక విద్యే జీవితానికి పునాది అని పేర్కొంటూ,అక్షరాభ్యాసం, చదవడం, రాయడం, అర్థం చేసుకునే నైపుణ్యాలు పక్కాగా నేర్పాలని సూచించారు. పునాది బలంగా ఉంటేనే ఉన్నత విద్యలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తారని తెలిపారు.అలాగే పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి,మెనూ ప్రకారం పరిశుభ్రమైన పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమైనదని, విద్యతోపాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధలు వహించాలన్నారు.విద్యా ప్రమాణాల మెరుగుదలకు అధికారులు, ఉపాధ్యాయులు,వారి తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని సూచించారు.తదుపరి, గ్రామపంచాయతీలో పెన్షన్ పంపిణీ వ్యవస్థను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పోస్టల్ ద్వారా వచ్చే పెన్షన్లు సమయానికి అందుతున్నాయా, బయోమెట్రిక్ ప్రక్రియ సక్రమంగా జరుగుతోందా అని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.పెన్షన్ డబ్బులు సమయానికి అందించబడాలని, బయోమెట్రిక్ విధానాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో కలెక్టర్ మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, తహసీల్దార్ హరికృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి,సర్పంచ్ అంజనప్ప,పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, పోస్టాఫీసు అధికారి లక్ష్మణ్,గ్రామ ప్రజలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పూర్తి పారదర్శకతతో ఓటర్ జాబితాను రూపొందిస్తాం

- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

**గద్వాల నడిగడ్డ, జనవరి 6 (జనం సాక్షి) :** ఓటర్ జాబితాలో వచ్చిన అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పూర్తి పారదర్శకతతో ఓటర్ జాబితాను రూపొందిస్తామని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో పురపాలక ఎన్నికల సందర్భంగా ముసాయిదా ఓటర్ జాబితాపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ అభ్యంతరాలు, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గద్వాల, అయిజ, వడ్డేపల్లి, అలంపూర్ నాలుగు మున్సిపాలిటీలు ఉన్నాయని తెలిపారు. డిసెంబర్ 1, 2025 నాటి ఓటర్ జాబితాను ఆధారంగా చేసుకుని ఎన్నికల ప్రక్రియ నిర్వహించబడుతుందని తెలిపారు.ఓటర్ జాబితా సవరణలో



భాగంగా ఓటర్లను ఇంటింటి సర్వే ద్వారా పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు.ప్రతి ఓటర్‌ను వారి నివాస భౌగోళిక పరిధి,ఇంటి నంబర్,వార్డు సరిహద్దుల ఆధారంగా సంబంధిత వార్డులోనే నమోదు చేయాలని అధికారులకు సూచించారు.ఒక ఓటర్‌కు ఒకే ఓటు హక్కు ఉంటుందని, గ్రామపంచాయతీలో ఉన్న ఓటర్లు మున్సిపల్ పరిధిలో ఓటు హక్కు వినియోగించుకోకుండా ఒకేసారి రెండు చోట్ల ఓటర్‌గా నమోదు ఉండకూడదని తెలిపారు.ఒక వార్డులో ఉండి ఇంకొక వార్డులో ఉన్న ఓట్లను పరిశీలించి సరి చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటర్ జాబితాలో వచ్చిన ప్రతి అభ్యంతరాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా గద్వాల మున్సిపాలిటీలోని 13,16,17 వార్డులకు సంబంధించిన అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తప్పులు లేని ఓటర్ జాబితా రూపొందించి పురపాలక ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, తహసీల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల కబ్జాపై చర్యలు తీసుకుంటాం



**తూప్రాన్, జనవరి 6 (జనం సాక్షి) :** ముప్పిరెడ్డిపల్లి గ్రామ శివారులో ఉన్న పరిసరాలలో ఉన్న చెరువులు కబ్జాకు గురవుతున్నాయని వాటికి ఎఫ్టిఎల్ ఏర్పాటు చేసి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు గ్రామ సమావేశంలో తెలిపారు ముప్పిరెడ్డి పల్లి గ్రామ సభ సర్పంచ్ రాజనర్సు అధ్యక్షతన సెక్రటరీ రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. గ్రామంలో చెరువులు కొందరు వ్యక్తులు చేస్తున్నారని పాలకవర్గం పట్టించుకోకుంటే చెరువులు కనిపించకుండా పోతాయని వెంటనే రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి ఎఫ్టిఎల్ ఏర్పాటు చేయాలని వాటి రక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరగా ఈ విషయంపై సంప్రదించి రక్షణ చర్యలు తీసుకుంటామని సర్పంచ్ రాజనర్సు తెలిపారు.

# కోటకొండ డబుల్ రోడ్డును వెంటనే పూర్తి చేయాలి

**నారాయణపేట, జనవరి 6 (జనం సాక్షి) :** నారాయణపేట మండలం అప్పకిపల్లి నుండి కోయిల కొండ కు వెంటనే డబుల్ రోడ్డు పనులు పూర్తి చేయాలని మంగళవారం బిజెపి, బిఆర్ఎస్ నాయకులు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోడ్డు 2022 - 23 సంవత్సరంలో మంజూరు అయిందనీ అన్నారు.. అట్టి రోడ్డు పనుల్లో బొమ్మను పాడ్ నుండి బోయి ల పల్లి వరకు రోడ్డు పనులు ఆపివేశారని అలాగే కోట కొండ గ్రామ శివారులో ఫారెస్ట్ పర్మిషన్ రాలేదని అట్టి పను లు కూడా నిలిపివేశారనీ తెలిపారు. అదేవిధంగా కోట కొండ గ్రామంలో కూడా ఎలాం టి పనిని ప్రారంభించ లేదన్నారు. ఇట్టి పనులు ఆపడం వలన రోడ్డుపై వెళ్ళే ప్రజలకు దుమ్ము, ధూళితో పాటు ప్రయాణం కూడా నరకప్రాయంగా సాగుతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు వైద్యం కోసం వెళ్ళడానికి, అంబులెన్సు కూడా గ్రామాలకు రావడానికి ఎంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. గత వర్షాకాలంలో రోడ్డు బుర దమయమయ్యి బస్సులు రాక నారాయణ పేటకు వెళ్లే విద్యార్థులకు ఎంతో ఇబ్బంది పడ్డారని అన్నారు. రోడ్డు పనులు వెంటనే పూర్తిచేయా లని చాలా సార్లు ధర్నాలు చేయడం జరిగిందన్నారు. ఇదే విషయమై కలెక్టర్,ఎమ్మెల్యే లకు ఎన్నిసార్లు తెలియజేసిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని నేటికి ఎలాంటి పురోగతి లేదని అన్నారు. కోట కొండ డబుల్ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించి రోడ్డును పూర్తి చేయాలని లేని పక్షంలో అదే రోడ్డు పై బైఠాయించి ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని, ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోటకొండ గ్రామ సర్పంచ్ ఈద్గి వెంకట్రాములు గౌడ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు_ంచే శ్రీనివాసులు , బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వేపూర్ రాములు, గ్రామ్ ఉపసర్పంచ్ చేనప్ప యాదవ్ , బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సాక ప్రవీణ్ , నాయకులు చెందులాల్ , వరంగల్ చంద్ర శేఖర్ , వెంకటయ్య , గొల్ల చేనప్ప తదితరులు పాల్గొన్నారు.



# తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలి

- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను

**నారాయణపేటజిల్లా బ్యూరో, జనవరి 6 (జనం సాక్షి) :** ఎలాంటి తప్పిదాలు లేని తుది ఓటరు జాబితా రూప కల్పనకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో పురపాలక తుది ఓటరు జాబితా రూపకల్పనపై అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదన పు కలెక్టర్ జిల్లా స్థాయి సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ కు సంబంధించి అభ్యంతరాల పై చర్చించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా స్వచ్ఛత, ఖచ్చిత త్వంప్రజాస్వామ్యానికి కీలక మని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా, అర్హత లేని పేర్లు తొలగించే ప్రక్రియలో రాజకీ య పార్టీలు నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని కోరారు. ఓటరు నమోదు, మార్పులు, తొలగింపుల పై అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులో సమర్పించాలని, క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఇప్పటికే జిల్లాలోని నారాయణపేట మక్తల్, కోస్గి, మద్దూరు మున్సిపాలిటీలలో అన్ని వార్డులకు సంబంధిం చిన వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటరు లిస్టును ప్రచురించ డం జరిగిందని ఆయన గుర్తు చేశారు.ఏమైనా అభ్యంత రాలు ఉంటే తెలపాలని, ఏ చిన్న పొరపాటు లేని తుది ఓటరు జాబితాను రూపొం దించడంలో అన్ని పార్టీల నాయకులు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమా వేశంలో నారాయణపేట మున్సిపల్ కమిషనర్ గోల్కొం డ నర్సయ్య, మక్తల్ కమిష నర్ శ్రీ రాములు, కోస్గి కమిష నర్ నాగరాజు , మద్దూరు కమిషనర్ శ్రీ కాంత్, కలెక్టరేట్ సీ సెక్షన్ అధికారినిలు జయ సుధ, రాణి దేవి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రారంభమైన మహనీయుల స్మారక క్రికెట్ టోర్నమెంట్

**రేవల్లి, జనవరి 6 (జనంసాక్షి) :** రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహనీయుల స్మారక క్రికెట్ టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంబించారు. క్రికెట్ టోర్నమెంట్‌ను తల్పునూర్ గ్రామ సర్పంచ్ గౌండ్ల పావని ప్రారంభించారు. టోర్నమెంట్ మొదటి మ్యాచ్ తూడుకుర్తి వినోద్ టీం, తల్పునూర్ లయన్స్ టీం తలపడగా, 30 పరుగుల తేడాతో తూడుకుర్తి వినోద్ టీం గెలుపొందింది. రెండవ మ్యాచ్ కొంకలపల్లి వర్సెస్ గగ్గలపల్లి టీంలు తలపడగా, ఒక పరుగు తేడాతో గగలపల్లి టీం విజయం సాధించింది. మూడవ మ్యాచ్ తల్పునూర్ (ఏ) టీం, గొల్లపల్లి జెట్ ఫైటర్స్ టీం తలపడగా 46 పరుగుల తేడాతో తల్పునూర్ (ఏ) టీం విజయం సాధించింది.



## మున్సిపల్ ఎన్నికలలో కష్టపడి పని చేయాలి

- మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**తూప్రాన్, జనవరి 6 (జనం సాక్షి) :** దేశం బాగుండాలి, దేశ ప్రగతి ముందుకు పోవాలి అని దేశ ప్రధానిగా పని చేస్తున్న వ్యక్తి మన జననేత నరేంద్ర మోడీ.. అలా అహర్నిశలు దేశం కోసం తాను పని చేస్తుంటే మనం సైతం రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపద్యంలో కష్టపడి తూప్రాన్ మున్సిపల్ లో పనిచేయాలని తూప్రాన్ పట్టణ కేంద్రంలోని మమత పంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి మెదక్ ఎంపీ రఘు నందన్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలో ప్రతి నాయకుడు కష్టపడి పనిచేసి మీ పార్టీని మున్సిపల్ ఎన్నికల్లో ముందుకు తీసుకుపోవాలని కార్యకర్తలకు ఉపోద్ఘాటించారు. తూప్రాన్ మున్సిపల్‌లో 16 వార్డులో నైపుణ్యత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేసి బీజేపీ నుండి బరిలో నిలపాలని వారి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హితవు పలికారు. ముఖ్యంగా తూప్రాన్ బిజెపి పార్టీలో నాయకత్వ లోపం ఉందన్నారు నాయకుల మధ్య సమన్వయ లోపం ఉందన్నారు. ముందుగా మీరు ఐక్యమత్యం తో ముందుకు పోవాలి ప్రతి ఒక్కరినీ సాధనంగా ఆహ్వానించాలి, ప్రతి ఒక్కరినీ గౌరవించాలి ఇలా కాకుండా ఒకరి మీద ఒకరు సాకులు చెప్పకుండా సమన్వయంతో ఎన్నికల్లో ముందుకు సాగాలని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామ్మోహన్ గౌడ్, నాయకులు నత్తి మల్లేష్, సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, వనగామ శ్రీనివాస్, సాయి, గాడిపల్లి భాస్కర్, దుర్గరాజు యాదవ్, పట్టణ అధ్యక్షులు జానకిరామ్ గౌడ్, మహేష్ గౌడ్ కంటయపాలెం వేణు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోండి

**తూప్రాన్, జనవరి 6 (జనం సాక్షి) :** ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో కొన్ని దుకాణాలలో గంజాయి వికరిస్తున్నారని వాటిపై పంచాయతీ అధికారులు తనిఖీ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు గ్రామ సభలో తెలిపారు ముప్పిరెడ్డిపల్లి గ్రామసభ గ్రామ సర్పంచ్ రాజనర్సింహ ఆధ్వర్యంలో జరిగింది. సమావేశంలో గ్రామ సెక్రటరీ రమేష్ మాట్లాడుతూ గంజాయి వికయాలపై మనోహరాబాద్ ఎస్ఐ సమాచారం ఇచ్చామని విక్రయిస్తున్నట్లు ఖచ్చితమైన సమాచారం ఇస్తే దాడులు చేస్తామని గంజాయి కి అలవాటు పడిన వారికి వారిలో మార్పుకు కౌన్సెలింగ్ ఇస్తామని విక్రయాలు జరిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు ఎస్సై చెప్పారని, సమాచారం ఇచ్చిన వారి పేరును గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారని చెప్పారు. గంజాయి విక్రయిస్తున్న సమాచారం ఈ విషయంపై పంచాయతీ సిబ్బంది దుకాణాలపై దాడులు చేయాలని కోరగా పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో దుకాణాలపై తనిఖీలు నిర్వహించనున్నట్లు సర్పంచ్ రాజ నరసింహ తెలిపారు. గ్రామ పంచాయతీల కార్యవర్గ సమావేశంలో 32 పనులకు తీర్మానాలు చేశారని నిధుల లభ్యతను బట్టి ఏఏ పనులు చేయాలని నిర్ణయిస్తామని నిధుల లభ్యతను బట్టి పనులు చేస్తామని సెక్రటరీ రమేష్ తెలిపారు. గత పాలకవర్గం రెండు కోట్ల పనులు చేశారని వారికి కొన్ని బిల్లులు ఇచ్చేది ఉందని తెలిపారు 38 లక్షల పంచాయతీ టాక్స్ రావాలని కొన్ని కంపెనీల వారు ఇవ్వడంలేదని వాటిని వసూలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్రామంలో కూడళ్ల వద్ద ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని సిమెంటు రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు. గ్రామంలో ఎలాంటి నేరాలు జరగకుండా ఉండడానికి సీసీ_మెరాలు ఏర్పాటు చేయడానికి కొన్ని కంపెనీల సహాయంతో ఏర్పాటు చేయాలని గ్రామ సూచించగా సర్పంచ్ అంగీకరించారు. గ్రామంలో 72 సీసీ_మెరాలు అవసరం పడుతుందని ప్రస్తుతం ఉన్న సీసీ_మెరాలు రిపేర్ చేయించాలని ఇంకా ఎన్ని సీట్లు_మెరాలు అవసరమో ప్రతిపాదన సిద్ధం చేయాలని కంపెనీల వారితో సీసీ_మెరాలు ఏర్పాటుకు పంచాయతీ సభ్యులు కలిసి వెళ్లి కోరాలని తెలిపారు. సోలార్ వీధిలైట్లు పెట్టడానికి దాతలు సహకారంతో ఏర్పాటు చేయడానికి గ్రామస్తులు కోరగా అందుకు అంగీకరించారు. సిసి రోడ్లు లేని వీధులలో సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామపంచాయతీకి వచ్చి నిధులలో 8 శాతం లైబ్రర సెస్ పోతుందని గ్రామంలోని లైబ్రరీ ఏర్పాటు చేస్తే యువకులు ప్రతిరోజు చదువుకుని అవకాశం ఉందని అందుకు ప్రయత్నించాలని గ్రామస్తులు కోరగా సర్పంచ్ అంగీకరించారు. గత పాలకవర్గం వారు చేసిన పనులకు గడనిధులు 15 ఫైనాన్స్ నిధులు రాలేదని గత పాలకవర్గానికి డబ్బులు చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. పంచాయతీలు ఆరు లక్షల 50 వేలు మాత్రమే నవదినిలో ఉందని 38 లక్షలు బకాయిలు రావాల్సి ఉందని వాటిని వసూలు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు సెక్రటరీ తెలిపారు గ్రామస్తులు ఎవరైనా గ్రూపులలో గ్రామపంచాయతీ పాలకవర్గంపై గానీ గ్రూపులలో ట్రోల్ చేయవద్దని ఎవరైనా వ్యక్తిగతంగా చేసిన వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పంచాయతీ సెక్రటరీ రమేష్ తెలిపారు.ఈ సమావేశంలో ఉప సర్పంచ్ రామ్ రెడ్డి సత్యనారాయణ గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఎన్నికల దృష్ట్యా ఎక్సైజ్ శాఖ విస్తృత దాడులు

- ఎక్సైజ్ సిఐ వెంకటే రెడ్డి

**కల్వకుర్తి, జనవరి 6 (జనంసాక్షి) :** కల్వకుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో రానున్న ఎన్నికల నేపథ్యంలో నాటు సారా అక్రమ నల్ల బెల్లం స్థావరాలు అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపులపై కల్వకుర్తి ఎక్సైజ్ టీం నాగర్ కర్నూల్ డిస్టిక్ టాస్కోర్స్ విస్తృతంగా దాడులు నిర్వహించాయి. ఈ దాడిలో గుండూర్ ఎలికట్ట తోటపల్లి గ్రామాలలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వారిపై మూడు కేసులు నమోదు చేసి 21 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎక్సైజ్ సిఐ వెంకట్ రెడ్డి తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గం లోని వెల్దండ మండలం పోచమ్మ తండా సిలోన్ బావి తండా లింగారెడ్డిపల్లి లో దాడులు జరిపి 600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 150 కేజీలు నల్ల బెల్లం 15 కేజీల పట్టిక ఐదు లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని రెండు కేసులు నమోదు చేయడమైనదని తెలిపారు. రానున్న ఎన్నికల దృశ్య గ్రామాలలో అక్రమంగా నాటు సారా తయారుచేసిన అమ్మిన కఠిన చర్యలు ఉంటాయని ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి తెలిపారు.



# రబీ సాగు రైతులకు ఇబ్బందులు ఉండొద్దు

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి) : రబీ సాగు రైతులకు ఎలాంటి ఇబ్బందులు రావొద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. రబీ సాగుకు నీటి లభ్యత, ఎరువుల సరఫరాపై ఇరిగేషన్, వ్యవసాయ అధికారులతో మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం మొక్కజొన్న 29 వేల ఎకరాలు, వరి 97,570 ఎకరాల్లో సాగవుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో యూరియా కొరత లేదని, ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచే యూరియా విక్రయాలు ప్రారంభించాలన్నారు. విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 2,600 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్ అందుబాటులో ఉందని, అవసరాన్ని బట్టి ఎప్పటికప్పుడు ఇండెంట్లు పెట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. వేసవి కాలంలో మైనర్, మేజర్ నీటి వనరుల కింద పంటల సాగు, నీటి లభ్యత తదితర అంశాలపై వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఇరిగేషన్ అధికారులు బసవ ప్రసాద్, తిరుపతిరావు, వ్యవసాయ శాఖ ఏడీలు, ఇరిగేషన్ డీఈలు పాల్గొన్నారు.

# జయశంకర్ జిల్లాలో తప్పుడు ధృవపత్రాల దుమారం!

- కాటారం మండల వాసికి రేగొండలో క్యాస్ట్ సర్టిఫికెట్
- తప్పుడు కుల ధృవపత్రంతో సర్పంచ్ గా గెలిచారని స్థానికుల ఫిర్యాదు
- అయోమయంలో అధికారులు



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తప్పుడు ధ్రువ పత్రాల జారీ దుమారం రేపు తుంది జిల్లాలోని కాటారం మండల వాసికి రేగొండ తాసిల్దార్ కార్యాలయంలో బీసీ కాస్ట్ సర్టిఫికేట్ ఇచ్చారని కొంతమంది జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది ఈ విషయంపై అధికారులు అయోమయంలో ఉన్నారు సర్టిఫికెట్ తాను ఇవ్వలేదని తమ సిబ్బంది ద్వారానే వెళ్లిందని స్థానిక తహసిల్దార్ చెబుతుండడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది వివరాల్లోకి వెళితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని గుండ్రాత్ పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవిని స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా బీసీ రిజర్వేషన్ కు కేటాయించారు. గ్రామానికి చెందిన తోటపల్లి సావిత్రి - రాజిరెడ్డి వాస్తవంగా రెడ్డిగాండ్ల (ఓసీ) కులానికి చెందినవారు కాగా, బీసీ-బి (గాండ్ల -6) కేటగిరీలో తప్పుడు ధృవీకరణ పత్రం సమర్పించి గత నెల 17న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు. ఈ విషయం ముందుగానే గమనించిన మరో సర్పంచ్ పోటీదారుడు డిసెంబర్ 6న ఎన్నికల అధికారికి వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ, సంబంధిత అధికారులు స్పందించకుండా ఆమె సమర్పించిన పత్రాలను సక్రమంగా పరిశీలించకుండానే ఆమె నామినేషన్ ను ధ్రువీకరించినారు. ఆ తరువాత 17న జరిగిన ఎన్నికలలో ఆమె తప్పుడు బీసీ-బి (గాండ్ల) కుల ధృవీకరణ పత్రం ఆధారంగా పోటీ చేసి గెలుపొందినారు.

### కాటారం మండలవాసికి రేగొండలో

### ఎలా ఇచ్చారో..?

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గుండ్రాత్ పల్లి గ్రామంలో నివసిస్తున్న తోటపల్లి సావిత్రికి రేగొండ తహశీల్దార్ కార్యాలయంలో కుల ధృవీకరణ సర్టిఫికెట్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. వాస్తవంగా కాటారం మండల వాసికి అక్రమ మార్గంలో రేగొండ మండలం నుండి తప్పుడు పత్రాలు రావడం, ఆ పత్రాలు, ఎన్నికల నామినేషన్ ప్రక్రియకు ఒక రోజు ముందు డిసెంబర్ 2న రేగొండ తహసిల్దార్ కార్యాలయం నుండి రావడం వెనుక అసలు మతలబు ఏమిటోనని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఓసి కులస్థురాలుకు బీసీ-బి (గాండ్ల) కుల ధృవీకరణ పత్రం సీఎన్డీ022534367100 తో రావడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై దుమారం లేవడంతో స్పందించిన తహశీల్దార్ మాట్లాడుతూ తాను ఈ సర్టిఫైట్ జారీ చేయలేదని, ఎవరు జారీ చేశారనే దానిపై తమ సిబ్బందిపై విచారణ జరుగుతుందని దాట వేశారు.

### స్థానికుల ఫిర్యాదుతో వెలుగులోకి..

కాటారం మండలం గుండ్రాత్ పల్లికి చెందిన సర్పంచ్ పోటీ అభ్యర్థి గోనె ముకుందం ఈతప్పుడు ధృవీకరణ పత్రంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం జిల్లా వ్యాప్తంగా వెలుగులోకి వచ్చింది. తప్పుడు ధృవీకరణ పత్రం ఆధారంగా తోటపల్లి సావిత్రి ఎన్నికల్లో పోటీ చేసి అక్రమంగా గుండ్రాత్ పల్లి గ్రామ సర్పంచ్ గా గెలుపొందారని, ఎన్నికల నియమాలను ఉల్లంఘించి అక్రమంగా గెలుపొందిన తోటపల్లి సావిత్రి ఎన్నికను తక్షణమే రద్దు చేయాలని, ఆమె అక్రమంగా పొందిన బీసీ-బి (గాండ్ల) కుల ధృవీకరణ పత్రాన్ని రద్దు చేయాలని, పంచాయతీ ఎన్నికలలో పక్షపాతంగా వ్యవహరించిన రిటర్నింగ్ ఆఫీసర్ బి. స్వామి, తప్పుడు కుల ధృవీకరణ పత్రం జారీ చేసిన రేగొండ తహసిల్దార్ పై విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బాధితుడు కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా, అధికారుల విచారణ చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా ఒక మండల నివాసికి మరో మండలం నుండి తప్పుడు కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయడం పట్ల బీసీ వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు ఏం చేస్తున్నట్లు అని మండిపడుతున్నాయి.

# ఓటరు జాబితా రూపకల్పనలో ఎలాంటి తప్పిదాలు ఉండకూడదు

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ములుగు బ్యూరో,జనవరి 6 (జనంసాక్షి) : పొరపాట్లు లేని తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.మంగళవారం కలెక్టర్ ఛాంబర్లో పురపాలక తుది ఓటరు జాబితా రూపకల్పనపై అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ కు సంబంధించి అభ్యంతరాలపై చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా స్వచ్ఛత ఖచ్చితత్వం ప్రజాస్వామ్యానికి కీలకమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా,అర్హత లేని పేర్లు తొలగించే ప్రక్రియలో రాజకీయ పార్టీలు నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని కోరారు.ఓటరు నమోదు,మార్పులు,తొలగింపుల పై అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులో సమర్పించాలని,ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జనగాం సంపత్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- పరకాల ఇందిరా మహిళా డైరీ చీఫ్ ప్రమోటర్లతో సమీక్ష ఎమ్మెల్యే రేవూరి



హనుమకొండ ప్రతినిధి, జనవరి 6 (జనం సాక్షి) : మంగళవారం హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు డిఆర్ డి ఏ అధికారులు మరియు పరకాల ఇందిరా మహిళ పాల ఉత్పత్తి తరల సహకార సమాఖ్య లిమిటెడ్ చీఫ్ ప్రమోటర్ల సమావేశాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.మహిళలు అంటే ఆత్మవిశ్వాసానికి,నమ్మకానికి ప్రతిరూపమని అన్నారు. మనందరికీ భయం బాధ్యత ఉంటేనే ముందుకు వెళ్తామన్నారు. పరకాల ఇందిరా మహిళా డైరీకి ప్రస్తుతం10వేల మందికి పైన సభ్యత్వం, వాటదనం కట్టి ఉన్నారని అన్నారు. 70 సంవత్సరాల లోపు మహిళలు సభ్యత్వం తీసుకోవడానికి అర్హులని తెలిపారు. చిన్న రైతులు, చిన్న కుటుంబాలు అభివృద్ధి చెందడమే లక్ష్యంగా పరకాల ఇందిరా మహిళా డైరీ కృషి చేస్తుందని అన్నారు. మొత్తం డైరీ పరిధిలో 58 పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలు ఉన్నాయని అన్నాడు. డైరీ కి సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తి చేసి త్వరలోకి అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీ కావ్య

స్టేషన్ ఘన్ పూర్, జనవరి 06 (జనంసాక్షి) : యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన క్యాలెండర్ ను హనుమకొండలోని ఎంపీ నివాసంలో యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జానీ బాబా ఆధ్వర్యంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య చేతుల మీదుగా యూత్ కాంగ్రెస్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అఖిల్, ఎన్ఎస్యూఐ నాయకులు సృజన్, అవినాష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నా రు.

# కుటుంబ సభ్యులకు ఎంపీ నాగేష్ పరామర్శ

- ఆర్మీ జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ నాగేష్



బోథ్, జనవరి 06 (జనంసాక్షి) : మండలంలోని మర్లపెల్లి గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ ఇటీవల విధులు నిర్వహిస్తున్న ప్రాంతాలో మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఎంపీ నాగేష్ మంగళవారం జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగడ సానుభూతి తెలిపారు.కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.అలాగే మండల మండల కేంద్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు రవీందర్,ప్రశాంత్,రమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

- ప్రతి విద్యార్థి ఆంగ్ల భాషపై పట్టు సాధించే విధంగా తీర్చిదిద్దాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ ప్రతినిధి జనవరి 6 (జనంసాక్షి) : ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రతి విద్యార్థి ఆంగ్ల భాష పై పట్టు సాధించే విధంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. మంగళవారం హనుమకొండ వడ్డేపల్లి లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న ఇంగ్లీష్ ఎన్రిచ్మెంట్ ప్రోగ్రాం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆంగ్ల, తెలుగు, హిందీ భాష లో విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు.విద్యార్థులు ఆంగ్ల భాషలో ఆశించిన స్థాయిలో ప్రావీణ్యం చూపకపోవడంతో కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆంగ్ల భాష బోధనను మరింత ప్రభావవంతంగా నిర్వహించాలని, విద్యార్థుల చదువు నైపుణ్యాలను మెరుగుపరచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాలలో ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులతో ఇంగ్లీషులోనే మాట్లాడాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, వంటగదిని కలెక్టర్ పరిశీలించారు. భోజన పదార్థాలను తనిఖీ చేశారు. మెనూను ఖచ్చితంగా పాటించాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజు గౌడ్, ఎంఈఓ నెహ్రూ, ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల , జనవరి 5, (జనంసాక్షి) : విద్యుత్ అవసరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేని నాణ్యమైన పవర్ ను అందించేందుకు సబ్ స్టేషన్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లి ప్రాంతంలో సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి స్థలాన్ని పరిశీలించారు.

# అంగన్‌వాడీ గైర్హాజరు..

- ఒంటి గంటకే పిల్లలు ఇంటికి..
- కరువైన పర్యవేక్షణ



భీమిని, డిసెంబర్ 7 (జనంసాక్షి) : భీమిని మండల కేంద్రంలోని రెండవ అంగన్వాడీ కేంద్రంలో పనిచేస్తున్న జే సులోచన విధులను నిర్లక్ష్యం చేస్తూ కేంద్రంలో సక్రమంగా పనిచేయడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు ఉదయం 9:30 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అంగన్వాడీ కేంద్రంలో ఉండాల్సింది పోయి ఒంటి గంటకే ఇంటికి వెళ్ళిపోతున్నాడంతో చిన్నపిల్లలు రోడ్లపై తిరుగుతున్నారు సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో విధులను నిర్లక్ష్యం చేస్తూ ఇష్టం వచ్చిన టైం కు అంగన్వాడి కేంద్రానికి వస్తు తనకు తోచిన టైం కు ఇంటికి వెళ్తున్న తీరుపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి ఎవరు చూస్తారులే ఏమవుతుంది లే అనే నిర్లక్ష్యంతో ఇష్టం వచ్చినట్లు విడుదలకు వస్తూ ఒదని కేంద్రం పరిధిలోని చిన్న పిల్లల తల్లులు ఆరోపిస్తున్నారు. ఇదే విషయమై సిడిపిఓ స్వరూపారాణిని వివరణ కోరగా విధులపట్ల లక్ష్యం వహిస్తున్న అంగన్వాడి పై చర్యలు తీసుకుంటామని విధులను ఎవరు విస్మరించిన నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు ఉంటాయని ఉదయం 9:30 నుండి 4:00 వరకు తప్పకుండా కేంద్రంలో ఉండాలని లేని పక్షంలో చర్యలు తప్పు అని తెలిపారు


# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



బెల్లంపల్లి, జనవరి 6, (జనంసాక్షి) : బెల్లంపల్లి పట్టణంలోని టూ టౌన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని పట్టుకొని అరెస్టు చేసినట్లు టూ టౌన్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టడంలో భాగంగా మంగళవారం చేపట్టిన ప్రత్యేక నిఘాలో ఒక వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి 36 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. బెల్లంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించగా అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా బెల్లంపల్లి మండలం మాల గురిజాలకు చెందిన కొనురి రామకృష్ణ వద్ద నుంచి 36 గ్రాముల ఎండు గంజాయి ప్యాకెట్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. అనంతరం జరిపిన విచారణలో మహారాష్ట్రలోని బల్లార్షా రైల్వే స్టేషన్ వద్ద గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇక్కడ విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. నిందితుని వద్ద నుంచి గంజాయితో పాటు ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈసందర్భంగా ఎస్సై కిరణ్ కుమార్ మాట్లాడుతూ యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, డ్రగ్స్ విక్రయాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని స్పష్టం చేశారు. ఎవరైనా గంజాయి కొనుగోలు చేసినా, విక్రయించినా చట్టపరమైన తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల కొనుగోలు, అమ్మకాలు, రవాణాకు సంబంధించిన సమాచారం ఏమైనా తెలిస్తే, వెంటనే పోలీసులకు తెలపాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని, మాదక ద్రవ్యాల రహిత సమాజం కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.

# నిర్మల్ ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ బ్యూరో, జనవరి 06 (జనంసాక్షి) : నిర్మల్ ఉత్సవాల నిర్వహణకు తక్షణమే ఏర్పాట్లు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ నెల 19 నుంచి 23 వరకు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. గతేడాది ఉత్సవాలకు వచ్చిన మంచి గుర్తింపును గుర్తుచేసిన కలెక్టర్, ఈసారి మరింత ఉత్సాహంతో అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాలు విజయవంతం చేయాలని తెలిపారు. ఎన్టీఆర్ మినీ స్టేడియం సిద్ధం చేయడం, సుందరీకరణ, లైటింగ్, మరుగుదొడ్లు, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, ఉత్సవాలకు విస్తృత ప్రచారం కల్పించాలని పేర్కొన్నారు.


# నాణ్యమైన బొగ్గును అందించాలి



కాసిపేట జనవరి 06 (జనంసాక్షి) : ప్రతి ఉద్యోగి తన బాధ్యతగా భావించి బొగ్గు ఉత్పత్తి లో ప్రాథమిక దశలోనే నాణ్యత పాటించి,వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును అందించాలని కాసిపేట 1 ఇంక్లైన్ మేనేజర్ డి. సతీష్ అన్నారు.మంగళవారం ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రపంచీకరణ నేపథ్యంలో పోటీతత్వాన్ని ఎదుర్కొని వినియోగదారుల కు నాణ్యమైన బొగ్గును అందించడం వల్ల వినిగదారులు బొగ్గు కొనుగోలు చేస్తారని అన్నారు.భూగర్భ గనిలో బొగ్గును వెలికి తీసే క్రమంలో సెలు, మట్టి లాంటి వాటిని వేరుచేయాలని అన్నారు.నిన్న ఉన్నతాధికారుల సమావేశంలో బొగ్గు ఉత్పత్తి, నాణ్యత అంశాలను పరిగణలోకి తీసుకుని ఉత్పత్తి చేయాలని అన్నారు. అనంతరం బెల్లంపల్లి ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్ మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి ఎంత ముఖ్యమో నాణ్యత కూడా అంతే ప్రదానానమని అన్నారు.ఉత్పత్తి తో పాటు రక్షణతో పని చేయాలని ఈ సంవత్సరం టార్గెట్ ను అందుకోవాలని మూడు నెలల సమయం ఉన్నందున ఉత్పత్తి లక్ష్యన్ని అందుకోవడాని ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రక్షణ అధికారి నిఖిల్,అండర్ మేనేజర్ హిమాలయ, బన్న లక్ష్మన్ దాస్,రంజిత్,మురళి,సదయ్య ఉద్యోగులు పాల్గొన్నారు.

# కాకతీయ యూనివర్సిటీలో అవినీతి బాగోతం!

- విచారణ కమిటీ రాగానే కాలిపోయిన హాస్టల్ ఆఫీస్ కంప్యూటర్ ...



హనుమకొండ ప్రతినిధి, జనవరి 6 (జనంసాక్షి) : హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ హాస్టల్ ఆఫీస్‌లో ఇటీవల కంప్యూటర్ విద్యుత్ షాక్‌తో కాలిపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. గతంలో ఎన్నడూ జరగని ఈ ఘటన, ప్రతిరోజూ యధావిధిగా ఉపయోగించే కీలక కంప్యూటర్ అకస్మాత్తుగా కాలిపోవడం వెనుక పెద్ద కుట్ర ఉందని యూనివర్సిటీ విద్యార్థులు అనుమానిస్తున్నారు. కేయూ హాస్టళ్లలో జరుగుతున్న అవినీతి వ్యవహారాలపై ఆరోపణలు వెల్లువెత్తడంతో యూనివర్సిటీ యాజమాన్యం విచారణ కమిటీని ఏర్పాటు చేసిన నేపథ్యంలో, కమిటీ రాక సమయానికే ఈ కీలక కంప్యూటర్ కాలిపోవడం మరింత అనుమానాస్పదంగా మారింది. హాస్టల్ ఆఫీస్‌కు సంబంధించిన అక్రమ బిల్లులు, నకిలీ లావాదేవీలు, డిపాజిట్ వివరాలు, టెండర్ ఫైళ్లు, ఉద్యోగుల ట్రాన్స్ఫర్ సమాచారం వంటి కీలక డేటా ఇదే కంప్యూటర్‌లో ఉండటంతో, ఆధారాలను ఉద్దేశపూర్వకంగా నాశనం చేసేప్రయత్నంగా ఈ ఘటన జరిగి ఉండవచ్చని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.ముఖ్యంగా హాస్టల్ ఆఫీస్‌లో నవీన్ అనే వ్యక్తి కేంద్రంగా ఈ మొత్తం వ్యవహారం నడుస్తోందని విద్యార్థుల వాదన. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా జారీ చేసిన మెస్ కార్డుల ద్వారా, విద్యార్థులు చెల్లించాల్సిన అసలు డిపాజిట్ మొత్తాల్లో సగాన్ని సొంత ఖాతాలకు మళ్లించుకున్నట్లు తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాంటి కీలక సమయంలో కంప్యూటర్ కాలిపోవడం యాదృచ్ఛికం కాదని, ఇది పూర్తిగా ప్రణాళికాబద్ధంగా జరిగిన చర్యగా విద్యార్థులు భావిస్తున్నారు. వెంటనే కాలిపోయిన కంప్యూటర్‌లోని డేటాను ఫోరెన్సిక్ పద్ధతుల్లో రికవరీ చేసి, ఈ ఘటనకు బాధ్యులైన వారందరిపై నిష్పక్షపాత విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనకు కారణమైనట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నవీన్ అనే వ్యక్తిని వెంటనే విధుల నుంచి శాశ్వతంగా తొలగించాలని, అతడిని రక్షించిన అధికారుల పాత్రపై కూడా విచారణ జరిపి, అవినీతికి పాల్పడ్డ ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేయూ విద్యార్థులు యూనివర్సిటీ యాజమాన్యాన్ని, ఉన్నత విద్యాశాఖను, విజిలెన్స్ మరియు ఏసీబీ అధికారులను కోరుతున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
07 జనవరి 2026

# లంచాలకు విద్యార్థుల ప్రాణాలను పణంగా పెట్టిన రెవెన్యూ అధికారులు

- యాజమాన్యానికి కొమ్ముకాసిన రెవెన్యూ అధికారులు
- బస్సు ప్రమాదంలో బోగస్ రిపోర్ట్ ఇచ్చిన వేంసూర్ రెవెన్యూ అధికారులు
- రెండో విచారణలో రెవెన్యూ అధికారుల బాగోతం బహిర్గతం



**పెనుబల్లి, జనవరి 6 (జనంసాక్షి) :** ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం గణేష్ పాడు గ్రామ వద్ద ఈనెల 2న జరిగిన ప్రైవేట్ స్కూల్ బస్సు ప్రమాద సంఘటనలో వేంసూరు మండల రెవెన్యూ అధికారులు జరిపిన విచారణ బోగస్ విచారణగా తేలింది, ఈ విచారణలో రెవెన్యూ అధికారులు లంచాలకు కక్కుర్తి పడి బస్ ప్రమాదంలో ఉన్న విద్యార్థుల ప్రాణాలను ఫణంగా పెట్టారని బహిర్గతమైంది, వేంసూరు మండలం మొద్దుల గూడెం శ్రీ వివేకానంద ప్రైవేట్ స్కూల్ కు చెందిన వ్యాను విద్యార్థులతో వెళుతూ బోల్తా పడిన సంఘటన లొ భారీ ప్రమాదం నుండి ఎంతో భవిష్యత్తు ఉన్న చిన్నారులు స్వల్ప గాయాలతో బయటపడిన సంఘటనపాటకులకు విధితమే. ఈ ప్రమాద సంఘటనపై స్థానిక ఎం ఎల్ ఏ, మంత్రుల ఆదేశాల మేరకు కల్లూరు రెవెన్యూ డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ వేంసూర్ రెవెన్యూ అధికారులను సమగ్ర విచారణ చేయవలసిందిగా ఆదేశించారు. ఈ విచారణలో రెవెన్యూ అధికారులు మానవత్వాన్ని మంట కలిపి లంచాలకు కక్కుర్తి పడి ప్రమాద సమయంలోవంద మంది చిన్నారులు అనుభవించిన నరకయాతనకు, వారి తల్లిదండ్రుల మనోవేదనకు ఏమాత్రం విలువ ఇవ్వకుండా స్కూల్ యాజమాన్యం ఎరవేసిన లంచానికి కక్కుర్తి పడి ప్రమాద సంఘటనలో నిజాలనుకప్పి పుచ్చి బోగస్ సమాచారాన్ని ఇచ్చారు. ఈ సంఘటనలో బస్సులో 80 మంది విద్యార్థులు మాత్రమే ఎక్కారని ప్రమాద సమయంలో 63 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారని, డ్రైవర్ మద్యం మత్తులో డ్రైవింగ్ చేసిన విషయాన్ని కప్పిపుచ్చి తప్పుడు సమాచారం ఇచ్చారు, ప్రమాద సంఘటనలో రెవిన్యూ అధికారులు తప్పుడు సమాచారం ఇచ్చారని అనుమానంతో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పెనుబల్లి రెవెన్యూ అధికారులను పూర్తి సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు. పెనుబల్లి రెవెన్యూ అధికారులు ప్రమాదంలో ఉన్న ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను ప్రత్యక్ష సాక్షలను విచారించిన అధికారులు సరియైన సమాచారం కలెక్టర్ కు అందించారు, ఈ విచారణలో బస్సులో 120 మంది విద్యార్థులు ఉన్నారని మార్గమధ్యలో 17 మంది విద్యార్థులు దిగిపోయారని ప్రమాదం జరిగిన ఘటనలో 103 మంది విద్యార్థులు ఉన్నారని పెనుబల్లి రెవిన్యూ అధికారులు నివేదికను సమర్పించారు. ఈ విచారణలో బస్_పాసిటీకి మించి విద్యార్థులను ఎక్కించారని బస్సు డ్రైవర్ పూర్తిగా మద్యం మత్తులో డ్రైవింగ్ చేశాడని విచారణలో వెల్లడైనట్టు సమాచారం. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడి స్కూల్ యాజమాన్యంతో చేతులు కలిపి వారిచ్చే లంచానికి కక్కుర్తి పడి వారికి సపోర్ట్ చేసిన వేంసూర్ రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేసి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 6 (జనం సాక్షి) :** ప్రభుత్వ ఆసుపత్రిలో సాదరణ ప్రసవాలు పెరిగేలా చూడాలని, డాక్టర్లు, ఏఎన్ఎంలు,ఆశాలు, పనిచేయాలని,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వి.హనుమంతరావు సూచించారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో పరిశుభ్రత పాటించాలని, చికిత్స పొందుతున్న రోగులను వైద్యం సరిగా అందుతుందా! అని అడిగి తెలుసుకున్నారు. మంగళవారం ఆశా డే కావడంతో అప్పటికే ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పాల్గొని, వాళ్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. డిసెంబర్ నెలలో మండలంలో ఎన్ని డెలివరీలు జరిగాయని,కలెక్టర్ అడగక 35 డెలివరీలు జరిగాయని, అందులో 9 ప్రైవేట్ ఆసుపత్రిలో జరిగాయని, సమాధానం ఇచ్చారు. 100% ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేలా సిబ్బంది పనిచేయాలని, ఆ వైపుగా గ్రామంలో ప్రజలను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కూడా డెలివరీలు జరిగేలా పనిచేయాలని, మెడికల్ ఆఫీసర్లకు సూచించారు. ఇద్దరు మహిళా డాక్టర్లు ఉండడం మంచి విషయమని, ప్రసవాలు పెరిగేలా పనిచేయాలని వారిని ఆదేశించారు. ఆయన వెంట చౌటుప్పల్ ఆర్డీవో వి.శేఖర్ రెడ్డి, తాసిల్దార్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో కే. ప్రమోద్ కుమార్,ఎస్సై జగన్, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రవీనా, జ్యోత్స్న ఉన్నారు.

# మున్సిపల్ టెన్షన్..

- క్యాడర్ ప్రక్షళనకు కోమటిరెడ్డి స్కెచ్



**చండూరు, జనవరి 6 (జనంసాక్షి) :** రాబోయే మున్సిపల్ ఎన్నికలను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల ఫలితాలు, కాంగ్రెస్ క్యాడర్ పనితీరుపై వస్తున్న విమర్శల నేపథ్యంలో ఆయన తన వ్యూహాన్ని మార్చుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం.

### సర్పంచ్ ఎన్నికల ఎఫెక్ట్

ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ అభ్యర్థులు ఊహించిన దానికంటే ఎక్కువ స్థానాల్లో విజయం సాధించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పార్టీ గుర్తులు లేని ఎన్నికల్లోనే బి.ఆర్.ఎస్ ప్రభావం చూపితే, పార్టీ గుర్తులతో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో పరిస్థితి ఎలా ఉంటుందనే ఆందోళన కాంగ్రెస్ వర్గాల్లో నెలకొంది. ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నప్పటికీ, బి.ఆర్.ఎస్‌ను పూర్తిస్థాయిలో కట్టడి చేయలేకపోతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.

### ఫోటోలకే పరిమితమైన క్యాడర్.?

కాంగ్రెస్ క్యాడర్ లో సమన్వయం లోపించడమే ఈ పరిస్థితికి ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎమ్మెల్యే వెంట ఉంటూ ఫోటోలకు ఫోజులిచ్చే వారే తప్ప, క్షత్రస్థాయిలో పక్కాగా పనిచేసే నాయకులు లేరనే అసంతృప్తి నియోజకవర్గంలో వ్యక్తమవుతోంది. ఎమ్మెల్యే మంచివారే అయినా, ఆయన చుట్టూ ఉండే క్యాడర్ సరిగ్గా లేదనే ముచ్చట జోరుగా సాగుతోంది.

### రెండు మున్సిపాలిటీలపై ఫోకస్ - క్లీన్ స్వీప్ లక్ష్యం

మునుగోడు నియోజకవర్గ పరిధిలో ఉన్న చండూరు, చౌటుప్పల్ మున్సిపాలిటీలపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించారు. ఈ రెండు మున్సిపాలిటీలను క్లీన్ స్వీప్ చేసి తన సత్తా ఏంటో నిరూపించుకోవాలని ఆయన భావిస్తున్నారు.

### అనూహ్య మార్పులు

బాధ్యతలు అప్పగించే విషయంలో ఎమ్మెల్యే చాలా నిర్ణయాత్మకంగా ముందుకు వెళ్తున్నారు. దీంతో మున్సిపల్ ఎన్నికల నాటికి క్యాడర్ లో భారీ మార్పులు జరిగే అవకాశం ఉంది. అవసరమైతే చివరి నిమిషంలో అనూహ్యంగా కొత్త వ్యక్తులు కూడా బరిలో ఉండే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## దేశంలో దేవాలయాల పరిరక్షణ మనందరి బాధ్యత



**మొయినాబాద్, జనవరి 6 (జనంసాక్షి) :** దేశంలో దేవాలయాల పరిరక్షణ మనందరి బాధ్యత అని, సనాతన ధర్మరక్షణకు ఇది అత్యంత అవసరమని, చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ పేర్కొన్నారు. మంగళవారం మొయినాబాద్ మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలోని శతాబ్దానికి పైగా చరిత్ర కలిగిన శ్రీ చెన్నకేశవ దేవాలయాన్ని ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంగరాజన్ మాట్లాడుతూ.. మోత్కుపల్లి గ్రామంలో నవాబుల కాలంలో మోత్కుపల్లి గ్రామంలో ఉన్న చెన్నకేశవ దేవాలయాన్ని ఔరంగజేబు కూల్చడం జరిగిందని, దానిని ప్రస్తుతం అభివృద్ధి చేసి భక్తులకు దర్శనానికి కృషి చేయడం మోత్కుపల్లి సర్పంచ్ సంపూర్ణ రాములును ఆయన అభినందించారు. చెన్నకేశవ దేవాలయ అభివృద్ధి పనులు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు, నూతన సర్పంచ్ సంపూర్ణ రాములు గెలుపొందిన రెండో రోజు నుండి దేవాలయ అభివృద్ధి పనులు ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఈనెల 14, 15 తేదీలలో జరగనున్న చెన్నకేశవ స్వామి ఉత్సవాలకు ఆలయాన్ని అంగరంగ వైభవంగా సిద్ధం చేస్తున్నారని తెలిపారు. ఆలయ పునర్నిర్మాణంతో పాటు ఉత్సవ ఏర్పాట్లు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. 1936 వరకు అణగారిన వర్గాలకు దేవాలయ ప్రవేశం లేకపోయిన పరిస్థితులను గుర్తు చేస్తూ.. అలాంటి సామాజిక నేపథ్యం నుంచి వచ్చిన సర్పంచ్ సంపూర్ణ రాములు దేవాలయ అభివృద్ధికి ముందడుగు వేయడం సామాజిక సమానత్వానికి, సనాతన ధర్మ విలువలకు నిదర్శనమని, రంగరాజన్ అన్నారు. గతంలో నవాబుల కాలంలో ఔరంగజేబు ఈ దేవాలయాన్ని కూల్చివేయగా.. గ్రామ ప్రజలు అప్పటి ముఖ్యమంత్రి టీ.అంజయ్య ఆధ్వర్యంలో ఆలయాన్ని తిరిగి నిర్మించారని తెలిపారు. అప్పటి నుంచి ఈ దేవాలయం భక్తులకు నిరంతరం దర్శన భాగ్యాన్ని కల్పిస్తోందన్నారు. గ్రామస్తులందరూ ఏకమై దేవాలయ అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని పేర్కొనారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలను మరియు సర్పంచ్ సంపూర్ణ రాములను రంగరాజన్ ప్రత్యేకంగా అభినందించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలి

- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**చేవెళ్ల, జనవరి 6 (జనంసాక్షి) :** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు సత్తా చాటాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డి అన్నారు. దేవునిఎర్రవల్లికి చెందిన కాంగ్రెస్, భారాస కార్యకర్తలు మంగళవారం మాజీ ఎమ్మెల్యే రత్నం, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి ఆధ్వర్యంలో భాజపాలో చేరారు. వారికి ఎంపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో భాజపా అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాణిక్యరెడ్డి, పత్తి సత్యనారాయణ, విఠల్రెడ్డి, చీర శ్రీనివాస్, రాందాస్, మల్లేష్, కాంతిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్, సుభాష్రెడ్డి, శ్రీకాంత్, మల్లేషం, ఎల్లయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- టిడబ్ల్యూజేఎఫ్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు బి. దేవేందర్



**రాజేంద్రనగర్, జనవరి 6 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిడబ్ల్యూజేఎఫ్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు బి. దేవేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం శంషాబాద్ మండలం నర్కూడ గ్రామ పరిధిలో జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ రాజేంద్రనగర్ నియోజకవర్గస్థాయి సమావేశం యూనియన్ అధ్యక్షులు అలమనేటి గోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. గత మూడు నెలల కార్యక్రమాల నివేదికను కార్యదర్శి ఇ. బుచ్చన్న ప్రవేశపెట్టగా, చర్చ అనంతరం తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు కలాల్ సుదర్శన్ గౌడ్‌తో కలిసి మాట్లాడిన బి. దేవేందర్, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టుల సంక్షేమంపై నిర్లక్ష్యం కొనసాగుతోందని విమర్శించారు. జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, భద్రత కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ. భానుమూర్తి, ఎం. శ్రీనివాస్, పి. నర్సింహ యాదవ్, పి. యాదగిరి, కోళ్ల యాదయ్య, మంచర్ల రవీందర్,_.సతీష్ బాబు, ఆర్. జ్ఞానేశ్వర్, మద్దూరి శ్రీనివాస్, విజయ్ , సుధీర్ కుమార్, ప్రవీణ్ కుమార్, హరీశ్వర్ రెడ్డి, కిట్టు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాల్లో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం



**శామీర్‌పేట్, జనవరి 6 (జనం సాక్షి) :** రోడ్ భద్రత మాసోత్సవాల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆదేశాలు, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మార్గదర్శకత్వంలో 6వ రోజు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హకీంపేట్ ఆర్టీసీ ట్రైనింగ్ సెంటర్‌లో అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్టీసీ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ నర్సింహా నిర్వహించగా పలువురు బస్సు డ్రైవర్లకు రోడ్ భద్రతపై శిక్షణాత్మక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ..రోడ్ భద్రత అనేది కేవలం వాహన నిబంధనల పాటనతోనే కాకుండా డ్రైవర్ల శారీరక,మానసిక ఆరోగ్యంతో కూడా ముడిపడి ఉందన్నారు. అనంతరం ఆర్టీసీ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ నర్సింహా మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలలో మానవ తప్పిదాలే ప్రధాన కారణమని,అందులో డ్రైవర్ల ఆరోగ్య సమస్యలు కూడా ముఖ్యమైన అంశమని అన్నారు. రోడ్ భద్రత మాసోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని చెప్పారు.

# పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు..

- కాసులవేటలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది
- నోటీసులు జారీ చేసి అక్రమ వసూళ్లు



**మల్కాజిగిరి, జనవరి 6 (జనంసాక్షి) :** మల్కాజిగిరి మున్సిపల్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ విభాగంలో తిష్టవేసిన కొందరు క్షత్రస్థాయి సిబ్బంది చేతివాటంతో నిబంధనలు గాలికి ఎగురుతున్నాయి. ముఖ్యంగా మల్కాజిగిరి సర్కిల్‌లోని మౌలాలి, వినాయక నగర్, నేరెడ్‌మెట్ డివిజన్ లలో ఆర్కే హెచ్ కాలనీ, ఆర్టీసీ కాలనీ,హనుమాన్ నగర్, మౌలాలిలలో అక్రమ నిర్మాణాల జోరు సాగుతోంది. ఈ అక్రమ దందా వెనుక టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న చైన్ మెన్ కుమార్, న్యాక్ ఇంజనీర్ ప్రజ్వల్ కీలకంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చినప్పుడు లేదా క్షత్రస్థాయిలో గుర్తించినప్పుడు, ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వాల్సిన ఇద్దరు సిబ్బంది నిర్మాణదారులతో లోపాయికారీ ఒప్పందాలు కుదుర్చుకుంటున్నట్లు సమాచారం. అధికారులకు తెలియకుండా తూతూమంత్రంగా నోటీసులు జారీ చేసి, అందినకాడికి దండుకొని ఆ ఫైళ్లను అటకెక్కించేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీరికి తోడు సెక్షన్ అధికారి సంగీత ఆశీస్సులు కూడా వీరికి ఉండటంతో, వీరు చెప్పిందే వేదంగా అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. భవన నిర్మాణ అనుమతుల్లో నిబంధనలు ఉల్లంఘిస్తూ, అదనపు అంతస్తులు, సెల్లార్లు, రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ భవన నిర్మాణాలు, ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్న అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. దీనివల్ల ప్రభుత్వానికి రావాల్సిన లక్షలాది రూపాయల ఆదాయం క్రింది స్థాయి సిబ్బంది జేబుల్లోకి వెళ్తోంది. ఈ సిబ్బంది ప్రోత్సాహంతోనే నిర్మాణదారులు రెచ్చిపోయి రోడ్లను ఆక్రమిస్తూ, సెట్‌బ్యాక్‌లు వదలకుండా,అదనపు అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారు. ఇన్ని అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కిందిస్థాయి సిబ్బంది వసూలు చేస్తున్న మామూళ్లలో పైస్థాయి అధికారులకు కూడా వాటాలు అందుతున్నాయా అనే చర్చ మల్కాజిగిరిలో జోరుగా సాగుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, విజిలెన్స్ విభాగం స్పందించి అక్రమ నిర్మాణాలను అరికట్టాలని, అవినీతికి పాల్పడుతున్న కుమార్, ప్రజ్వల్‌తో పాటు వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## పెండింగ్‌లో ఇందిరమ్మ ఇళ్ల ఫైనల్ బిల్లులు

- కలెక్టర్‌కు సర్పంచ్ మన్నె శ్రీనివాస్ రెడ్డి మెమొరాండం



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 6 (జనం సాక్షి) :** సంస్థాన్ నారాయణపురం గుడిమల్కాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల భవనం శిథిలావస్థలో ఉండటంతో విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడిందని, అలాగే గ్రామంలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ఫైనల్ బిల్లులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంటూ గ్రామ సర్పంచ్ జిల్లా కలెక్టర్‌కు మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మన్నె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మా గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల ఆదర్శ పాఠశాలగా ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణమని తెలిపారు. ఆదర్శ పాఠశాలగా ఎంపికైనప్పటికీ భవనం శిథిలావస్థలో ఉండటం దురదృష్టకరమని, తక్షణమే నూతన భవనం లేదా మరమ్మతులు చేపట్టాలని,అలాగే చదువు బోధించడానికి ఒక ఉపాధ్యాయుడు అవసరమని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఇందిరమ్మ పథకం కింద నిర్మాణం పూర్తయిన ఇళ్లకు సంబంధించిన ఫైనల్ బిల్లులు విడుదల కాకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ సువర్ణ, గ్రామపంచాయతీ జిపిఓ బాలరాజు, ఉపసర్పంచ్ గాదె సైదులు, ఒకటో వార్డు సభ్యురాలు సంపంగి సత్తమ్మ, రెండో వార్డు సభ్యుడు వీరమల్ల కార్తీక్, ఐదో వార్డు సభ్యురాలు టంగుటూరి పద్మ, ఆరవ వార్డు సభ్యుడు ఉడుగు నాగరాజు, ఏడో వార్డు సభ్యుడు సయ్యద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## నేడు హుజూర్‌నగర్‌లో మంత్రి ఉత్తమ్ క్షత్రస్థాయిలో పర్యటన



**హుజూర్‌నగర్, జనవరి 6 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేయనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. నేడు హుజూర్ నగర్‌లో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఆయన స్వయంగా క్షత్రస్థాయిలో పరిశీలించనున్నారు. హుజూర్ నగర్ పట్టణ పరిధిలోని రామస్వామి గుట్ట వద్ద నిర్మాణంలో ఉన్న 2160 సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్‌లను మంత్రి ఉత్తమ్ పరిశీలించనున్నారు. త్వరలోనే లబ్ధిదారులకు ఇళ్లను అందజేయనున్నారు. రూ. 6 కోట్లతో నిర్మిస్తున్న కొత్త ఐటీఐ భవనం, రూ. 40 కోట్లతో ఏర్పాటు చేసిన అధునాతన శిక్షణ కేంద్రం (ఏటిసి) పనులను సమీక్షించనున్నారు. రూ. 4.5 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రూ. 7.5 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాల కొత్త భవన నిర్మాణాలను సందర్శిస్తారు. రూ. 8 కోట్లతో నిర్మిస్తున్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కమ్ షాపింగ్ కాంప్లెక్స్, రూ. 7 కోట్లతో చేపట్టిన నీటిపారుదల శాఖ కార్యాలయ పనులను పరిశీలిస్తారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి వైద్య సేవలను పర్యవేక్షిస్తారు. అనంతరం స్థానిక నాయకులతో సమావేశమై నియోజకవర్గ పరిస్థితులపై చర్చించనున్నట్లు ప్రకటనలో తెలిపారు.

## భూ భారతి చట్టంతో జరిగిన న్యాయం

- 50 సంవత్సరాలకు తీరిన కల
- ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు



**చిన్నంబావి, జనవరి 6 (జనం సాక్షి) :** చిన్నంబావి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మండల తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా చిన్నమరూర్ గ్రామానికి చెందిన 10 మంది రైతులకు భూమి పట్టా పంపిణీ చేశామని, గతంలో సర్వే నం 201 ఉన్న 7 ఎకరాల 26 గుంటల భూమి అధికారుల తప్పిదాల కారణంగా నిషేధిత జాబితాలో తప్పుగా రికార్డు చేశారని సమగ్ర విచారణ తర్వాత బాధిత రైతులకు భూ భారతి చట్టం ద్వారా పట్టాలు అందించామని, చిన్నమారుర్ గ్రామంలో సర్వేనెం 201లో శ్రీనివాస్ రావు కు చెందిన 11 ఎకరాల 34 గుంటల విస్తీర్ణంలో భూమిలో 1976 సంవత్సరంలో 201 సర్వే నంబర్ లో ఉన్న భూమి నుంచి శ్రీశైలం హైడ్రీ ప్రాజెక్టులో భాగంగా 4 ఎకరాల 8 గుంటల భూమినీ శ్రీశైలం ఖరీజు ఖాతాలీ లో చేర్చారు. ప్రభుత్వ నష్టం పరిహారం కూడా ఆ 4 ఎకరాల 8 గుంటలకు ఆరోజుల్లో అందుకోవడం జరిగింది. మిగిలిన భూమిని శ్రీనివాస్ రావు గ్రామానికి చెందిన పింజరి పెద్ద బలేసాబ్ సాబ్, పింజరి చిన్న బాలే సాబ్, పకీర్ సాబ్ కు అమ్మడంతో వారితో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా నేటి వరకు సాగు చేస్తున్నారని ఆయన అన్నారు. పింజరి చిన్న బాలేసాబ్ కుమారుడు నబీ సాబ్ మాట్లాడుతూ మా కుటుంబ సభ్యులు సర్వే నం :- 201లో ఉన్న భూమి పట్టా కోసం అనేకమార్లు మండల, జిల్లా కార్యాలయాలలో అర్జీలు పెట్టిన ఏలాంటి ఫలితం రాలేదు. మా తల్లిదండ్రుల తర్వాత మేము కూడా కార్యాలయాలకు అనేక అర్జీలు పెడుతూ కోర్టులకు విన్నవించగా కోర్టు ద్వారా సర్వే నం. 201 భూమి మొత్తం ఖరీజ్ ఖాతాలీ భూమిగా నమోదు చేశారని చెప్పగా మేము పలుమార్లు కార్యాలయాలకు అర్జీలు పెట్టనా మా భూమి పట్టా కాలేదు. గత 50 సంవత్సరాలుగా మా భూమిపై అనేక దఫాలుగా భూమి పట్టా కోసం పోరాడుతూనే వస్తున్నాము. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం 2025 గ్రామ సదస్సులో మరో మారు అర్జీ సమర్పించగా మండల తహసీల్దార్ శ్రీనివాస్ సిబ్బంది మోఖ విచారణ జరుపగా గతంలో ఉన్న అధికారుల తప్పిదాల సర్వే నం: 201/1లో ఉన్న 7 ఎకరాల 26 గుంటల భూమి నిషేధిత జాబితాలో ఉన్నట్లు తప్పుగా రికార్డు కావడం జరిగిందన్నారు. ఇట్టి సర్వే నం 201/1లో ఉన్న 7ఎకరాల 26 గుంటల భూమిని భూ భారతి చట్టం ద్వారా నిషేధిత జాబితా నుంచి తొగించి ఆర్జిదారుని పేరిట పట్టా చేయాలని ఆర్డీవో కు స్థానిక తహసీల్దార్ నివేదిక చేయగా ఆ నివేదికపై రికార్డు యుక్తముఖంగా విచారణ చేసిన ఆర్డీవో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి నివేదిక అందించగా ఆ వేదికపై జిల్లా కలెక్టర్ స్వయంగా చిన్నమారూర్ గ్రామాన్ని సందర్శించి సర్వే నం. 201/1లో ఉన్న భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించి చిన్నమారుర్ గ్రామానికి చెందిన 10 మంది రైతులకు పట్టా చేయవలసిందిగా స్థానిక తహసీల్దార్ కు ఆదేశాలు జారీ చేశారు. తదనంతరం తమ 50 ఏళ్ల కల నేటితో తీరిందని, రాష్ట ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం భూ భారతి ద్వారా మా భూమిపై పట్టా హక్కులు లభించాయని పింజరి నబీ సాబ్ ఆనందం వ్యక్తం చేశారు.







# నుంచి మరో కొత్త స్కీమ్.. ఒక్కసారి కడితే జీవితాంతం బీమా..

### జనవరి 12 నుంచే అందుబాటులోకి

**న్యూఢిల్లీ:** భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఈ కొత్త సంవత్సరం 2026 ప్రారంభంలోనే రెండు కీలక నిర్ణయాలు తీసుకుంది. బ్రాండ్ న్యూ ఇన్సూరెన్స్ ప్రొడక్ట్ లాంచ్ చేయడంతో పాటు ల్యాప్స్ అయిన పాలసీలను పునరుద్ధరించుకునేందుకు ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తోంది. తమ వినియోగదారులు సింగిల్ ప్రీమియం చెల్లించడంతోనే మంచి బెనిఫిట్స్ పొందేలా కొత్త పాలసీ తీసుకొచ్చింది. అలాగే ప్రీమియం చెల్లించలేక ఆగిపోయిన పాలసీలను పునరుద్ధరించుకునేందుకు మరో అవకాశం కల్పిస్తోంది. మరి ఈ రెండు నిర్ణయాల గురించిన వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

ఎల్ఐసీ కొత్త పాలసీ

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తాజాగా కొత్త ప్లాన్ లాంచ్ చేసింది. ఎల్ఐసీ జీవన్ ఉత్సవ్ సింగిల్ ప్రీమియం స్కీమ్ లాంచ్ చేసింది. ఈ కొత్త పాలసీ వినియోగదారులకు జనవరి 12, 2026 నుంచి అందుబాటులో ఉంటుందని తెలిపింది. ఈ జీవన్ ఉత్సవ్ సింగిల్ ప్రీమియం ప్లాన్ అనేది నాన్ పార్టిసిపేటివ్, నాన్ లింక్డ్, ఇండివిడ్యువల్, సేవింగ్స్, పూర్తి జీవితానికి బీమా కల్పించే ప్లాన్. ఈ మేరకు స్టాక్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో ఎల్ఐసీ తెలిపింది. అయితే, కొత్త ప్లాన్ గురించిన పూర్తి వివరాలు ఇంకా వెల్లడించలేదు. గత ఏడాది ఎల్ఐసీ ప్రొటెక్షన్ ప్లస్ (ప్లాన్ 886), ఎల్ఐసీ బీమా కవచ్ (ప్లాన్ 887), ఎల్ఐసీ జన్ సురక్షన్ (ప్లాన్ 880), ఎల్ఐసీ బీమా లక్ష్మి (ప్లాన్ 881), ఎల్ఐసీ స్మార్ట్ పెన్షన్ ప్లాన్ (ప్లాన్ 879) లాంచ్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ సింగిల్ ప్రీమియం ప్లాన్ తెచ్చింది. ఒక్కసారి ప్రీమియం చెల్లిస్తే జీవితాంతం బెనిఫిట్స్ అందుకునేలా ఈ ప్లాన్ రూపొందించినట్లు తెలుస్తోంది.

ఆగిపోయిన పాలసీల పునరుద్ధరణ

తమ వినియోగదారులకు మరో అవకాశం కల్పిస్తూ ప్రీమియం చెల్లించలేక ఆగిపోయిన పాలసీను పునరుద్ధరించుకునేందుకు ఛాన్స్ ఇస్తోంది ఎల్ఐసీ. వ్యక్తిగత పాలసీలు ల్యాప్స్ అయిన వారి కోసం ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు ఎల్ఐసీ తెలిపింది. అర్హులైన పాలసీదారులు నాన్ లింక్డ్, మైక్రో ఇన్సూరెన్స్ ప్లాన్స్‌ను పునరుద్ధరించేందుకు ఈ ప్రత్యేక క్యాంపెయిన్‌ను ఉపయోగించుకోవాలని సూచించింది. ఈ ప్రత్యేక కార్యక్రమం జనవరి 1, 2026 రోజునే ప్రారంభమైంది.

# ఆన్‌లైన్‌లో కొన్న బంగారంపై లోన్ సాధ్యమేనా?



దైనందినఆర్థికజీవనంలోమనకుఅనేకఅనుమానాలు, సందేహాలుఉంటాయి. ఈనేపథ్యంలోరియల్టీ, బ్యాంకింగ్, బంగారం, స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్, ఇన్సూరెన్స్ .. ఇలా భిన్న అంశాలపై పాఠకులు అడిగిన ప్రశ్నలకు నిపుణుల ద్వారా సమాధానాలు అందిస్తోంది ఆదాయంతో పోల్చితే గృహ రుణంపై చెల్లించే ఈఎంఐ ఎంతవరకూ ఉండాలి? సాధారణంగా అయితే గృహరుణంపై చెల్లించే ఈఎంఐగా మీ ఆదాయంలో 30 శాతాన్ని మించకపోతే మంచిది. 35-40 శాతమైతే కాస్త రిస్కే. ఎందుకంటే నెలవారీ క్యాష్ ఫ్లో తక్కువగా ఉంటుంది. ఇక 40 శాతం దాటితే వద్దనే చెప్పాలి. ఇంటి ఖర్చులకు డబ్బులు మిగలటం చాలా కష్టమవుతుంది. మెడికల్, ఉద్యోగ ఎమర్జెన్సీలు తలెత్తితే మేనేజ్ చేయటం కష్టం. అధిక వడ్డీలకు అప్పులు చేసి ఇరుక్కుపోయే ప్రమాదముంటుంది. ఒకవేళ ఎక్కువ మంది సంపాదిస్తుంటే, 6-12 నెలల ఎమర్జెన్సీ నిధి చేతిలో ఉన్నపుడు, ఇతరత్రా రుణాలేవీ లేనప్పుడు మాత్రం 40 శాతానికి అటూ ఇటుగా ఉన్నా మేనేజ్ చేయొచ్చు. ఇద్దరూ కలిసి ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఓపెన్ చేయటానికి ఇబ్బందులుండవు. పన్ను ప్రయోజనాలు ఫస్ట్ హోల్డర్‌కే వర్తిస్తాయి. ఎఫ్‌డీ తెరిచేటపుడు దాన్ని విత్‌డ్రా చేయటం, రెన్యూవల్ చేయటం వంటి హక్కులు ఇద్దరిలో ఏ ఒక్కరికైనా ఉండేలా స్పష్టంగా పేర్కొనాలి. అలాకాని పక్షంలో ఫస్ట్ హోల్డర్‌కే ఆ హక్కులుంటాయి. తన మరణం తరువాతే మిగిలిన వ్యక్తికి వస్తాయి. ఇద్దరు కలిసి ఎఫ్‌డీ తెరిటేపుడు ఒకరు సీనియర్ సిటిజన్ అయితే వారినే ఫస్ట్ హోల్డర్‌గా పేర్కొంటే వడ్డీ కాస్త ఎక్కువ వస్తుంది. లేని పక్షంలో ఇద్దరిలో ఎవరు తక్కువ ట్యాక్స్ బ్రాకెట్లో ఉంటారో వారి పేరిట తెరిస్తే... వడ్డీపై పన్ను తక్కువ చెల్లించాల్సి వస్తుంది. ఆన్‌లైన్లో కాయిన్లు, ఆభరణాల రూపంలో కొంటే దాన్ని తనఖా పెట్టవచ్చు. స్వచ్ఛతకు సంబంధించిన కొన్ని నిబంధనలున్నాయి. వాటికి లోబడి బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు తనఖా పెట్టుకుంటాయి. ఒరిజినల్ బిల్లు తప్పనిసరిగా ఉండాలి. బంగారం 22 లేదా 24 క్యారెట్ల స్వచ్ఛతను కలిగి ఉండాలి. హాల్‌మార్క్ ఉంటే ఈజీగా అంగీకరిస్తారు. కొన్ని బ్యాంకులైతే ప్రయివేటు మింట్‌ల నుంచి వచి?చన కాయిన్లను 50 గ్రాములకన్నా ఎక్కువ తీసుకోవటం లేదు. అలాంటి పక్షంలో ముత్తూట్, మణప్పురం వంటి ఎన్‌బీఎఫ్‌సీలు బెటర్. మీకు బంగారంపై రుణం సత్వరం కావాలంటే ఎన్‌బీఎఫ్‌సీలే నయం. బ్యాంకులు నిబంధనల విషయంలో కఠినంగా ఉంటాయి.

**స్టాక్ మార్కెట్...**

ట్రేడింగ్ ఖాతా తెరవటానికి సిబిల్ స్కోరు అవసరం లేదు. కాకపోతే 18 ఏళ్లు నిండి ఉండాలి. పాన్ కార్డు, ఆధార్ నంబరు, బ్యాంకు ఖాతా, మొబైల్ నంబరు, ఈమెయిల్ ఉండాలి. షేర్లలో ఇన్వెస్ట్ చేయటం వరకూ పర్వాలేదు గానీ... ఎఫ్అండ్ఓ, కమోడిటీ-కరెన్సీ డెరివేటివ్స్‌లో ట్రేడింగ్ చేయాలంటే మాత్రం ఆదాయపు ధ్రువీకరణ పత్రం అవసరం. దీనికోసం ఐటీఆర్, 3 నెలల శాలరీ స్లిప్స్, బ్యాంక్ స్టేట్‌మెంట్, నెట్‌వర్త్ సర్టిఫికెట్ వంటివాటిలో ఏదైనా సరిపోతుంది. షేర్లను హోల్డ్ చేయడానికి డీమ్యాట్ ఖాతా తప్పనిసరి. మనకైతే మామూలు కేవైసీ సరిపోతుంది. ఎన్ఆర్ఐలకు ప్రత్యేక ఎన్ఆర్ఈ ఖాతా అవసరం.

**మ్యూచువల్ ఫండ్స్...**

సిప్‌లలో రాబడులనేవి అది ఏ తరహా ఫండ్.. ఎంతకాలం ఇన్వెస్ట్ చేశారన్నదానిపై ఆధారపడి ఉంటుంది. పదేళ్లకు మించి చూస్తే... లార్జ్‌క్యాప్ ఫండ్లు 10-012 శాతం, మిడ్ క్యాప్ ఈక్విటీ 12-15 శాతం, స్మాల్ క్యాప్ ఈక్విటీ 14-18 శాతం, హైబ్రిడ్ ఫండ్లు 8-10 శాతం, డెట్ ఫండ్లు 5-7 శాతం రాబడులను అందించిన పరిస్థితి ఉంది. సిప్‌లు కనీసం ఏడేళ్లకు పైబడి చేస్తేనే మంచి ఫలితాలొస్తాయి. స్వల్పకాలానికైతే ఒకోసారి నెగెటివ్ రాబడులూ ఉండొచ్చు. మార్కెట్లలో ఎగుడుదిగుళ్లు సహజం. వాస్తవ రాబడులనేవి మార్కెట్ సైకిల్స్, మీరు ఎంచుకున్న ఫండ్ నాణ్యత, మీ క్రమశిక్షణపై ఆధారపడి ఉంటాయి. ముఖ్యంగా.. దీర్ఘకాలమైతేనే 'సిప్' చెయ్యండి.

**ఇన్సూరెన్స్**

హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజీ తక్కువగా ఉందని భావిస్తే టాప్-అప్ మంచిదే. మీ అవసరాలు, బడ్జెట్ కూడా చూసుకోవాలి. టాప్-అప్ మీ ఇన్సూరెన్స్ మొత్తం సరిపోని పక్షంలో మాత్రమే అక్కరకొస్తుంది. అంటే మీకు రూ.5 లక్షల బీమా ఉందనుకుందాం. రూ.10 లక్షలకు టాప్-అప్ తీసుకుంటే... మీకు అవసరం వచిచనపుడు రూ.5 లక్షలు పూర్తయిపోయాక ఈ టాప్ అప్ మొత్తం అక్కరకొస్తుంది. అందుకని మీకు ప్రస్తుత ఇన్సూరెన్స్ సరిపోదని భావిస్తున్నపుడే టాప్-అప్ వైపు చూడాలి. మీరు యువకులై ఉండి, మీకు కవరేజీ గనక రూ.10 లక్షల వరకూ ఉందనుకుందాం. అపుడు టాప్-అప్ అవసరం చాలా తక్కువపడుతుంది. మీ సందేహాలకూ నిపుణుల ద్వారా సమాధానాలు కావాలంటే మెయిల్ చేయాలి

# నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



ముంబై: మంగళవారం ఉదయం నష్టాల్లో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు.. ట్రేడింగ్ క్లోజ్ అయ్యే సమయానికి సెన్సెక్స్ 376.27 పాయింట్ల నష్టంతో 85,063.34 వద్ద, నిఫ్టీ 74.70 పాయింట్ల నష్టంతో 26,175.60 వద్ద నిలిచాయి. శంకర బిల్డింగ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, ఇండ్‌బ్యాంక్ మర్చంట్ బ్యాంకింగ్ సర్వీసెస్ లిమిటెడ్, గోయల్ అల్యూమినియంస్ లిమిటెడ్, రోలటైనర్స్ లిమిటెడ్, మనక్సియా అల్యూమినియం కంపెనీ లిమిటెడ్ కంపెనీలు టాప్ గెయినర్స్ జాబితాలో చేరగా.. సిస్టమ్‌మాటిక్స్ కార్పొరేట్ సర్వీసెస్ లిమిటెడ్, ఇండియన్ మెటల్స్ ఢ ఫెర్రో అల్లాయ్స్ లిమిటెడ్, ట్రెంట్ లిమిటెడ్, రోబస్ట్ హోటల్స్ లిమిటెడ్ కంపెనీలు నష్టాల జాబితాలో నిలిచాయి.

# అటెన్షన్.. ప్రతీ ఒక్కరి ఖాతాలో రూ.46 వేలు జమ!

ప్రజలను ఆకట్టుకునేందుకు ప్రభుత్వాలు రకరకాల పథకాలను ఆచరణలోకి తెస్తున్నాయి. పోను.. పోను.. వాటి కోసం ప్రజా ధనం కూడా విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారు. ఉచితాల విషయంలో విమర్శలు వినవస్తున్నా.. కోర్టులు అక్షింతలు వేస్తున్నా వెనక్కి మాత్రం తగ్గడం లేదు. రూ.46 వేలు జమ చేయడం కూడా ఇలాంటిదేమో అని అనుకునేవాళ్లు లేకపోలేదు. ప్రస్తుతం మన దేశంలో అన్ని వయసులవారికి.. రకరకాల పథకాలు అమలు అవుతున్నాయి. వాటిల్లో చాలామందికి చాలావాటిపై అవగాహన ఉండడం లేదు. దీంతో.. ప్రభుత్వాలే అందుకు సంబంధించిన సమాచారాన్ని వివిధ మాధ్యమాల ద్వారా తెలియజేసే ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే ఇదే అదనుగా స్కామర్లు కూడా రెచ్చిపోతున్నారు. సోషల్ మీడియా యూజర్లను, అమాయక ప్రజలను మోసం చేయడానికి ఎప్పటికప్పుడు కొత్త పన్నాగాలు పన్నుతున్నారు. ఇదే తరహా మోసం తాజాగా ఒకటి వెలుగులోకి వచ్చింది. ఇది ఎంతవరకు నిజం అనే విషయాన్ని.. పీఐబీ ఫ్యాక్ట్ చెక్ వివరించింది. దీనికి సంబంధించిన ట్వీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. లింక్‌పై క్లిక్ చేసి.. మీ వ్యక్తిగత సమాచారాన్ని పంచుకుంటే ప్రభుత్వం నుంచి రూ. 46,715 పొందండి. ఇది నమ్మశక్యంగా అనిపించడం లేదా? మరోసారి ఆలోచించండి! అనే ఒక మెసేజ్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆర్థిక మంత్రిత్వ శాఖ పేదలకు రూ. 46,715 సహాయం అందిస్తోందట అని కొందరు మోసగాళ్లు ప్రచారం చేస్తున్నారు.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
| --- | --- |
| ₹ 5.8 | ₹ 5.82 |

## బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| 22 క్యారెట్లు | 24 క్యారెట్లు |
| --- | --- |
| ₹ 1,27,250 | ₹ 1,38,820 |


## వెండి ధరలు (కేజీ)


హైదరాబాద్

₹ 2,71,000

# అమెరికా వెన్నులో వణుకు పుట్టించిన ఫిడెల్ క్యాస్ట్రో..!

## 634సార్లు ప్రయత్నించినా విప్లవవీరున్ని చంపలేకపోయారు





**న్యూఢిల్లీ:** అతని సంకల్పం అణుబాంబుల కంటే బలమైనది.. అతని తిరుగుబాటు తత్వం గాలికన్నా వేగంగా ఖండాలు దాటేది. అతని ఆలోచనలు మిస్సైళ్ల కంటే వేగంగా ప్రయాణించేవి.. అతని పేరు వినగానే వైట్ హౌస్ గోడల్లో వణుకు మొదలయ్యేది. ఒక చిన్న ద్వీప దేశం.. ఆ చిన్నదేశంలో ఓ నాయకుడు అమెరికా సామ్రాజ్యానికి నిద్రలేని రాత్రులను మిగిల్చాడు. వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను పట్టుకుని ఎత్తుకెళ్లామని అమెరికా ఈ రోజు గర్వంగా ప్రకటించుకుంటోంది కానీ.. ఇదే అమెరికా.. ఇదే సీఐఏ.. అదే సముద్రం అవతల క్యూబా అనే చిన్న దేశంలో మాత్రం ఒక మనిషి తలవెంట్రుకను కూడా పీకలేకపోయింది.. అతనే ఫిడెల్ క్యాస్ట్రో..! అతను ఒక మనిషి కాదు.. ఒక తలవంచని సిద్ధాంతానికి నిలువెత్తు రూపం. అమెరికా ఫిడెల్‌ను చంపడానికి 634 సార్లు ప్రయత్నించి విఫలమైందంటే అతను ఎలాంటి నాయకుడో అర్థం చేసుకోవచ్చు. బాంబులు వేసి అనేక దేశాలను కూల్చిన అమెరికా.. ఇప్పటికీ క్యూబా భూభాగాన్ని మాత్రం టచ్ చేయలేకపోతోంది. ఎందుకంటే అక్కడ ఒక తుపాకీ కాదు.. ఒక విప్లవం రాజ్యమేలుతోంది. అందుకే బే ఆఫ్ పిగ్స్‌లో అమెరికా ఓడిపోయింది. సామ్రాజ్యవాద కాంక్షతో లాటిన్ అమెరికాను దోచుకునేందుకు అమెరికా ఎన్నిసార్లు ప్రయత్నించినా హవానాలో మాత్రం ప్రజలు ధైర్యంగా నిలబడ్డారు. ఫిడెల్ ఉన్నప్పుడు అమెరికాకు ప్రణాళికలు ఉండేవి కానీ.. విజయాలే ఉండేవి కావు. అందుకే ప్రపంచాన్ని ఇప్పుడు ఒకే ప్రశ్న వేధిస్తోంది. ఒకవేళ ఫిడెల్ క్యాస్ట్రో ఇప్పుడు బతికి ఉంటే అమెరికా ఇంత దూరం వచ్చేదా? లాటిన్ అమెరికా ఇంత అల్లకల్లోలంగా ఉండేదా? అమెరికా ఇంత ధైర్యంగా ప్రపంచాన్ని తొక్కేదా? అమెరికాకు భయం అంటే అణుబాంబులు కాదు. శత్రు దేశాల సంఖ్య కూడా కాదు. భయం అంటే నియంత్రించలేని ఒక ఆలోచన. ఆ ఆలోచనకు పేరు ఫిడెల్ క్యాస్ట్రో. ఫ్లోరిడా తీరానికి కేవలం 145 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక చిన్న ద్వీప దేశం నుంచి అమెరికా సామ్రాజ్యాన్ని సవాల్ చేసిన ఏకైక నాయకుడు అతనే. వాషింగ్టన్ మ్యాప్స్‌లో క్యూబా ఒక చిన్న చుక్క మాత్రమే. కానీ పెంటగాన్ ఫైళ్లలో అది ఒక రెడ్ అలర్ట్. ఎందుకంటే అక్కడ ఆయుధాలు కాదు. తిరుగుబాటు ఆలోచనలు తయారవుతాయి. ఫిడెల్ క్యాస్ట్రో రాజకీయాల్లోకి వచ్చేసరికి క్యూబా ఒక స్వతంత్ర దేశంలా కనిపించేది. కానీ వాస్తవానికి అది అమెరికా కంపెనీల అడ్డాగా ఉండేది. షుగర్ మిల్స్ నుంచి ఆయిల్ రిఫైనరీల వరకు 70 శాతం కంటే ఎక్కువ అమెరికా చేతుల్లోనే ఉండే రోజులవి. ఫుల్గెన్సియో బాటిస్టా అనే నియంతను అమెరికా పూర్తిగా మద్దతు ఇచ్చింది. ఎన్నికలు అర్థం లేనివిగా సాగేవి. ప్రజలు పేదరికంలో ఉండగా హవానా క్యాసినోలు అమెరికన్ మాఫియాల చేతుల్లో నడిచేవి. ఇదే దోపిడీ వ్యవస్థపై ఫిడెల్ తిరుగుబాటు మొదలుపెట్టాడు. 1953 జూలై 26న మోంకాడా బారాక్స్‌పై జరిగిన దాడి సైనికంగా విఫలమైంది. కానీ రాజకీయంగా అది ఒక విప్లవానికి విత్తనం నాటింది. ఫిడెల్ కోర్టులో నిలబడి చెప్పిన మాటలు క్యూబా ప్రజల్లో నిప్పురవ్వలా పడ్డాయి. జైలుకు వెళ్లాడు. బయటకు వచ్చాడు. మెక్సికోలో తిరిగి ఆయుధం పట్టాడు. 1956లో ఫిడెల్ క్యాస్ట్రో మెక్సికో నుంచి గ్రాన్మా అనే చిన్న పడవలో క్యూబా వైపు బయలుదేరాడు. అతనితో కలిసి మొత్తం 82 మంది విప్లవకారులు ఉన్నారు. కానీ క్యూబా తీరానికి చేరగానే బాటిస్టా సైన్యం దాడి చేసింది. తుపాకీ మోతలో ఆ బృందం చెల్లాచెదురయ్యింది. 82 మందిలో 70 మంది అక్కడికక్కడే చనిపోయారు. మిగిలిన 12మంది విప్లవకారులు ప్రాణాలతో తప్పించుకున్నారు. వారే సియెరా అడవుల్లో దాక్కొని, ఓడిపోయిన దాడిని ఒక జాతీయ విప్లవంగా మార్చారు. అక్కడ రైతులే ఆయుధమయ్యారు. ప్రజలే రక్షణగా మారారు. చెగువేరా ఒక యోధుడిగా ఎదిగింది కూడా అక్కడే. 1958 చివరికి బాటిస్టా సైన్యం కూలిపోయింది. 1959 జనవరిలో ఫిడెల్ క్యూబా రాజధాని హవానాలోకి ప్రవేశించాడు. అది కేవలం ప్రభుత్వ మార్పు కాదు.. అది అమెరికా ఆధిపత్యానికి పడిన బహిరంగ చెంపదెబ్బ. అమెరికా ఇది జీర్ణించుకోలేకపోయింది. అందుకే 1961లో బే ఆఫ్ పిగ్స్ దాడికి దిగింది. సీఐఏ శిక్షణ ఇచ్చిన క్యూబన్ తిరుగుబాటు దళాలు, ఆధునిక ఆయుధాలు, పూర్తిగా సిద్ధం చేసిన ప్రణాళికతో ఆపరేషన్ మొదలైంది. కానీ ఎదురుగా నిలిచింది క్యూబా సైన్యం కాదు.. క్యూబా ప్రజలే. కేవలం 72 గంటల్లోనే అమెరికా మద్దతు ఉన్న ఆ గ్రూపు పూర్తిగా కూలిపోయింది. ఇది అమెరికా చరిత్రలోనే అత్యంత అవమానకరమైన పరాజయాల్లో ఒకటిగా నిలిచింది. అంతకముందు అమెరికా షాక్ తిన్న సందర్భం ఒకటుంది. 1941లో జపాన్ చేసిన పెర్ల్ హార్బర్ దాడిలో అమెరికా ఒక్కసారిగా తన భద్రత ఎంత బలహీనంగా ఉందో గ్రహించింది. కానీ ఆ దాడి తర్వాత అమెరికా తిరిగి లేచింది. రెండో ప్రపంచ యుద్ధంలో విజేతగా నిలిచింది. అయితే క్యూబాలో మాత్రం అలా జరగలేదు. ఇక్కడ ఓటమికి కారణం ఆయుధాల లోపం కాదు. ప్రణాళిక లోపం కూడా కాదు. ప్రజల మద్దతుతో నిలిచిన విప్లవం ముందు సామ్రాజ్య శక్తి నిలబడకపోగా పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. ఫిడెల్ నిజమైన యుద్ధం అప్పుడే మొదలైంది. క్యూబా సోషలిస్ట్ దేశంగా మారింది. అమెరికా కంపెనీలు జాతీయమయ్యాయి. వాషింగ్టన్ కోపం మంటల్లో బూడిదైంది. 1960 నుంచి 1965 మధ్య సీఐఏ కనీసం 8 సార్లు ఫిడెల్‌ను హత్య చేయడానికి ప్రయత్నించిందని అమెరికా సెనేట్ స్వయంగా అంగీకరించింది. కానీ క్యూబా గూఢచార సంస్థల లెక్కల ప్రకారం ఆ ప్రయత్నాలు 634సార్లు. విష సిగార్లు, పేలే పెన్లు, విషపూరిత మిల్క్‌షేకులు, స్కూబా సూట్లు, మాఫియా ఒప్పందాలు.. ఇలా ఎన్ని కుట్రలు వేసినా ఫిడెల్ బతికాడు. ఎందుకంటే అతను ఒక శరీరం కాదు. అతనోక వ్యవస్థ. అతనోక విప్లవ ఆలోచన. మరోవైపు 1962లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. సోవియట్ యూనియన్ క్యూబాలో అణు క్షిపణులు మోహరించిందని తెలుసుకున్న అమెరికా ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అప్పటి అమెరికా అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నడీ క్యూబా చుట్టూ నౌకా దిగ్బంధం ప్రకటించాడు. సముద్రంలో అమెరికా యుద్ధనౌకలు నిలబడ్డాయి. ఆకాశంలో యుద్ధవిమానాలు తిరిగాయి. ప్రపంచం అణు యుద్ధం అంచున నిలిచింది. కొన్ని రోజులు ప్రపంచం నిజంగానే శ్వాస ఆపుకుంది. చివరికి అమెరికా, సోవియట్ యూనియన్ మధ్య ఒప్పందం కుదిరింది. క్యూబా నుంచి సోవియట్ క్షిపణులను తొలగించారు. కానీ ఈ సంక్షోభం ఒక పెద్ద నిజాన్ని బయటపెట్టింది. అమెరికా తొలిసారి తన భూభాగం నేరుగా ప్రమాదంలో పడే పరిస్థితిని ఎదుర్కొంది. ఆ భయానికి కేంద్రబిందువుగా నిలిచింది ఒకే ఒక్క చిన్న దేశం.. అదే క్యూబా. ఇదంతా జరుగుతున్న సమయంలో ఫిడెల్ క్యాస్ట్రో తలవంచలేదు. అమెరికా ఆదేశాలను అంగీకరించలేదు. తన దేశాన్ని వదల్లేదు. అణుబాంబుల భయాన్ని ఎదుర్కొని క్యూబాను నిలబెట్టాడు. అదే అతని అసలు విజయం. ఆయుధాలతో కాదు.. ధైర్యంతో సాధించిన మరో విజయం. ఆ తర్వాత ఫిడెల్ విప్లవాన్ని మరిన్ని దేశాలకు విస్తరించాడు. ప్రపంచమంతటా విప్లవ నినాదాలు మారుమోగాయి. ఆఫ్రికాలో అంగోలా నుంచి ఎథియోపియా వరకు.. ఆసియాలో వియత్నాం వరకు క్యూబా నిలబడింది. అమెరికా మద్దతు ఉన్న నియంతలకు ఇది అసహనాన్ని కలిగించింది. డొమినికన్ రిపబ్లిక్‌లో జువాన్ బోష్ కూలిపోయాడు. చిలీలో సాల్వడోర్ అలెండే హత్యకు గురయ్యాడు. కానీ క్యూబా నిలబడింది. కారణం అక్కడ ప్రజలు విప్లవాన్ని తమ హక్కుగా భావించారు. దీంతో అమెరికా ప్రతీకారం ఆర్థికంగా మొదలైంది. 1962లో మొదలైన ఆర్థిక ఆంక్షలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ఐక్యరాజ్యసమితిలో ప్రతి సంవత్సరం 180కిపైగా దేశాలు ఈ ఆంక్షలకు వ్యతిరేకంగా ఓటు వేస్తున్నాయి. అయినా అమెరికా వెనక్కి తగ్గడంలేదు. క్యూబాకు ఆర్థికంగా 130 బిలియన్ డాలర్లకు పైగా నష్టం వాటిల్లిందని అంచనా. అయినా క్యూబా ప్రభుత్వం కూలడంలేదు. ఇదే అమెరికాకు జీర్ణించుకోలేని విషయంగా మారింది..! ఈ రోజు అమెరికా వెనిజులాలో నేరుగా దాడులు చేస్తూ.. ఆ దేశ అధ్యక్షుడిని పట్టుకున్నామని గర్వంగా చెబుతోంది కానీ.. ఇదే అమెరికా ఫిడెల్ ఉన్నప్పుడు లాటిన్ అమెరికాలోని మిగిలిన దేశాల విషయంలోనూ తడబడేది. అమెరికా వెన్నులో ఇంత భయాన్ని రేపిన ఫిడెల్ క్యాస్ట్రో 90ఏళ్ల వయసులో 2016లో మరణించాడు. అయితే అతను ప్రజల్లో నాటిన ధైర్యం మాత్రం చావలేదు. లాటిన్ అమెరికాలో అమెరికా ప్రతి అడుగు వేయగానే ఫిడెల్ నీడ కనిపిస్తుంది. ఒకవేళ ఈ రోజు ఫిడెల్ క్యాస్ట్రో బతికి ఉంటే వెనిజులా ఇలా ఒంటరిగా ఉండేది కాదేమో. లాటిన్ అమెరికా ఇలా చీలిపోయే పరిస్థితికి వచ్చేది కూడా కాదేమో. ఇక అమెరికా ఇలా నిర్భయంగా దేశాధ్యక్షులను ఎత్తుకెళ్లేదా అనే ప్రశ్న కూడా ప్రపంచాన్ని వెంటాడుతోంది. అమెరికా లాంటి సామ్రాజ్యాలు ఆయుధాలతో గెలుస్తాయి కానీ.. ప్రజలు కొన్ని దేశాల్లో విప్లవాలతో నిలబడతారు. ఫిడెల్ క్యాస్ట్రో ఇదే నిరూపించాడు. అమెరికా అనేక దేశాలను కూల్చింది కానీ.. ఈ నిమిషం వరకు కూడా క్యూబా కాలి కింద మట్టిని కూడా మట్టికరిపించలేకపోయింది..! దటీజ్ క్యాస్ట్రో!



# ఈసారి కేంద్ర బడ్జెట్‌పై తీవ్ర గందరగోళం!

**న్యూఢిల్లీ:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తేదీల ప్రకటన నేపథ్యంతో ఆసక్తికర చర్చ మొదలైంది. ఆనవాయితీ ప్రకారం.. ఫిబ్రవరి 1వ తేదీన కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టాలి. అయితే ఈసారి ఆదివారం కావడంతో ఆ తేదీ మారవచ్చనే ఊహాగానాలు మొదలయ్యాయి. దేశవ్యాప్తంగా యూనియన్ బడ్జెట్ 2026 ప్రవేశపెట్టే తేదీపై ఆసక్తి నెలకొంది. 2017 నుంచి ప్రతి ఏటా ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెడుతోంది కేంద్రం. కానీ, ఈసారి ఒకటో తేదీ ఆదివారం వచ్చింది. సాధారణంగా వారాంతాల్లో పార్లమెంట్ సమావేశాలే జరగవు. బ్రిటీష్ కాలం నుంచే ఆదివారాలను తప్పించాలనే ఆచారం కొనసాగేది. అలాంటిది.. అందునా ఆదివారం నాడు బడ్జెట్‌ను ప్రవేశపెట్టడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఫిబ్రవరి 1నే కొనసాగిస్తారా? లేదంటే ఫిబ్రవరి 2 (సోమవారం)కి మార్చుతారా? అంటూ చర్చ మొదలైంది. అయితే.. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాత్రం.. తుది నిర్ణయం కేబినెట్ కమిటీ ఆన్ పార్లమెంటరీ అఫైర్స్ తీసుకుంటుందని చెబుతున్నారు. దీంతో.. ఆదివారం నిర్వహించడంపై సందేహాలు కొనసాగుతున్నాయి. అలాగని వారాంతాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టడం కొత్త విషయమేమీ కాదు. 2025లోనూ శనివారం బడ్జెట్ ప్రవేశపెట్టారు. గతంలో.. అరుణ్ జైట్లీ ఫైనాన్స్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు 2015లో శనివారం, 2016లో ఆదివారం బడ్జెట్ ప్రవేశపెట్టారు. 2020లో కోవిడ్ సమయంలో.. అలాగే 2012 మే 13వ తేదీన 60వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం పార్లమెంట్ సమావేశమైంది కూడా. దీంతో ఈసారి కూడా ఆదివారమే బడ్జెట్ ప్రవేశపెట్టే అస్కారం లేకపోలేదు.

ఫిబ్రవరి 1నే ఎందుకంటే..

2017 ఏడాదికి ముందు బడ్జెట్ ఫిబ్రవరి చివరి రోజున ప్రవేశపెట్టబడేది. అయితే.. బడ్జెట్ ప్రవేశపెట్టాక మొదటి త్రైమాసిక ఖర్చుల కోసం 'వోట్ ఆన్ అకౌంట్' ఆమోదం తీసుకోవాల్సి వచ్చేది. తర్వాత విభాగాల వారీగా డిమాండ్లను పరిశీలించి పూర్తి బడ్జెట్ ఆమోదించబడేది. ఈ ఆలస్యాన్ని నివారించేందుకు 2017లో అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. దీంతో ఏప్రిల్ 1న కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమయ్యే ముందు పార్లమెంట్ బడ్జెట్‌ను ఆమోదించే అవకాశం లభించింది.

# ఆస్పత్రిలో సోనియా

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్లమెంటరీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో ఆమెను కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆస్పత్రిలో చేర్పించారు. సోనియాగాంధీ తీవ్రమైన దగ్గుతో బాధపడుతున్న నేపథ్యంలో ఆమెను వైద్యులు పర్యవేక్షణలో ఉంచారు. ఆస్పత్రి వర్గాల సమాచారం ప్రకారం.. సోనియా గాంధీకి సీనియర్ పల్మనాలజిస్ట్ పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి స్థిరంగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలో నెలకొన్న తీవ్ర వాయు కాలుష్యం కారణంగానే సోనియా గాంధీకి ఈ అనారోగ్యం ఏర్పడినట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. కాలుష్య స్థాయిలు పెరగడంతో శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని వైద్యులు సూచించారు. వైద్యుల సూచనల మేరకు సోనియాగాంధీకి అవసరమైన పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరిస్థితిని నిశితంగా వైద్యులు గమనిస్తున్నట్లు సమాచారం.

# ఉద్యమనాయకుడు బద్ది హేమంత్ కుమార్ ఇక లేరు



**ముస్తాబాద్, జనవరి 6 (జనంసాక్షి):** మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో మహారాష్ట్ర నుండి ప్రత్యక్షంగా పరోక్షంగా పోరాటం చేసిన వారిలో బద్ది హేమంత్ కుమార్ అగ్రగణ్యులు. అప్పుడు టిఆర్ఎస్ ముంబాయి అద్యక్షునిగా , తెలంగాణ లింక్ అనే తెలుగు వీక్లీ న్యూస్ కు ఎడిటర్ గా విశిష్ట సేవలు అందించారు. అయితే తెలంగాణ రాష్ట్రం లోని కోరుట్ల కు చెందిన ఆయన న్యూ ముంబాయిలోని నెరూల్ లో నివాసం ఉండేవారు. అనేక బహుజన ఉద్యమాలకు కార్మిక సంఘాల ఉద్యమాలకు నాయకత్వం వహించి ముంబాయిలో తనకంటూ ఒక ప్రత్యేకతను సంపాందించుకున్నారు. తెలంగాణ మాజి ముఖ్యమంత్రి కె.సి.ఆర్ గారితో సన్నిహిత సంబందాలు కలిగి ఉండి అనేక మందికి తన లేవల్లో సహాయ సహకారాలు అందించారు. కాగా గత కొన్ని సంవత్సరాల నుండి అనారోగ్యంతో బాధపడుతూ కిడ్నీ సంబందిత వ్యాదితో నిన్న ఉదయం కోకిలా బెన్ హాస్పిటల్ ఆందేరిలో కన్నుమూసారు. మధ్యాహ్నం నెరూల్ లోని తన ఇంటివద్ద బౌద్ధ సాంప్రదాయం ప్రకారం పార్థనలు జరిపి నెరూలోని స్మశాన భూమిలో అంత్యక్రియలు జరిగాయి. బౌద్ధచార్య శశికాంత్ ఘూడే త్రిశరణం పంచశీల పద్యాలతో బుద్ధ వందనాలు చేశారు. హేమంత్ కుమార్ కు కడసారి వీడ్కోలు తెలుపడానికి అనేకమంది తెలుగు ప్రముఖులు అందులో ముఖ్యంగా బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర శాఖ అద్యక్షులు నాగెల్ల దేవానంద్ , టిఆర్ఎస్ ప్రముఖులు బొల్లె శివరాజ్ , దొనకొండ సంతోష్ , తెలంగాణ సేవా సంస్థ నవి ముంబై అద్యక్షులువెలుగు లింగయ్య జనగం సైదులు ఉడుతల కొమరయ్య మందపల్లి లక్ష్మణ్ వంగాల కృష్ణ పున్నం వెంకన్న కన్నెబోయిన పరమేష్ తదితరులు హాజరయ్యారు. తన సేవలు బహుజన నాయకులు అందిరికీ ఒక ఆదర్శం అని బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర శాఖ అద్యక్షులు దేవానంద్ నాగెల్ల ఈ సందర్బంగా మాట్లాడారు. దేవానంద్ నాగెల్ల. అద్యక్షులు బహుజనసాహిత్యఅకాడమమహారాష్ట్రశాఖ నాయకులు పాల్గొన్నార.

# అంతర్గత రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం

- గత ప్రభుత్వంలో అంతర్గత రోడ్లను పట్టించుకోలేదు
- సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జనవరి 06 (జనంసాక్షి) :** నగరంలోగాని, గ్రామాల్లోగాని అంతర్గత రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పనులు చేపట్టడం జరుగుతుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పలు సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా తయారై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు, స్థానిక నాయకుల కోరిక మేరకు వాటన్నిటిని గుర్తించి డ్రైనేజీలతో పాటు సిసి రోడ్ల నిర్మాణానికి సుడా నిధులు, మున్సిపల్ సాధారణ నిధులను మంజూరు చేసి పనులు వేగవంతం చేయడం జరుగుతుందన్నారు. ఆరేపల్లిలోని సరస్వతినగర్ డివిజన్ నెంబర్ వన్ లో 30 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి, అదే డివిజన్ లో మరో 11 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. కోతిరాంపూర్ డివిజన్ నెంబర్ 40లో గణేష్ నగర్ లింకు రోడ్డు నిర్మాణానికి 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశామని నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాలలో స్థానిక నాయకులు చెర్ల పద్మ, ఎట్టెపు వేణు, బత్తిని చంద్రయ్య, బేతి సుధాకర్ రెడ్డి, గౌరయ్యగౌడ్, సత్తినేని శ్రీకాంత్, బత్తిని శ్రీకాంత్, హనుమండ్ల వెంకట్ రెడ్డి, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులు సమసమాజ నిర్మాణినికి కృషిచేయాలి

**మాజీ జిల్లా జడ్జి శ్రీ జీ అనిల్ కుమార్**




**చేవెళ్ల, జనవరి 06 (జనంసాక్షి)** న్యాయవాదులు సమసమాజనిర్మాణనికి కృషి చేయాలని మాజీ జిల్లా జడ్జి జీ.అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం చేవెళ్ల జిల్లా కోర్టు ప్రాంగణంలో మాజీ జిల్లా జడ్జి శ్రీ జీ.అనిల్ కుమార్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో (ది సైన్స్, క్రాఫ్ట్ అండ్ ఆర్ట్ ఆఫ్ ట్రయల్ కోర్ట్ అడ్వకసీ) పుస్తకాన్ని ఆవిష్కరించారు. గ్రామీణ ప్రాంతం నుండి తెలుగు మీడియం మాధ్యమం ద్వారా వచ్చిన యువ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉద్దేశించి, న్యాయవాద వృత్తిలో రాణించడానికి కావలసిన నైపుణ్యాలు మరియు మెలకువలను వివరించారు. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో వివిధరకాలైన చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా రాబోయే బార్ కౌన్సిల్ ఏన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి సపోర్ట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మహేష్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ క్రిష్ణ గౌడ్, జాయింట్ సెక్రటరీ యాదగిరి గౌడ్, స్పోర్ట్స్ సెక్రెటరీ ప్రభాకర్ రెడ్డి, లైబ్రేరియన్ మల్లేశ్ యాదవ్, ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్స్ ప్రకాశం, రవిందర్, సీనియర్ న్యాయవాదులు మధుసూదన్ రెడ్డి, సంగప్ప, ఉపేందర్ రెడ్డి, యాది రెడ్డి, నాగిరెడ్డి, జితేందర్ రెడ్డి, మల్లేశ్ యాదవ్, చంద్ర శేఖర్, విఠల్, గోపాల్,శశి శేఖర్, వెంకటేశం, సురేశ్, రోజా రెడ్డి, శ్రీనివాస్, నారాయణ, జయరత్నం పాల్గొన్నారు.

# జిల్లా సంక్షేమ అభివృద్ధిలో కలిసి పనిచేద్దాం

**పెద్దపల్లి కలెక్టర్ చేతుల మీదుగా టిఎన్జీవో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ**



**పెద్దపల్లి, జనవరి 06(జనంసాక్షి) :** పెద్దపల్లి టీఎన్జీఓ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం టీఎన్జీవో పెద్దపల్లి జిల్లా క్యాలెండర్, క్యాలెండర్ 2026 ఆవిష్కరణ ఐడిఓసి, పెద్దపల్లి ప్రాంగణంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. ముందుగా ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా సంక్షేమం అహర్నిశలు గురించి కృషి చేస్తున్నారని, ప్రభుత్వపథకాలు అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యేలా కృషి చేయాలని, విద్యా, వైద్య రంగాలలో జిల్లాను అగ్రగామిగా నిలపాలని, ఉద్యోగుల పనితీరు తనకు సంతృప్తికరంగా ఉందని పిలుపునిచ్చారు. తదుపరి కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా టీఎన్జీఓ అధ్యక్షులు , ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని సమస్త ఉద్యోగస్తుల ఐక్యతకు ఈ టిఎన్జీఓ క్యాలెండర్ ప్రతీకగా నిలుస్తుందని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు టీఎన్జీఓ సంఘం అనునిత్యం ముందుంటుందని, ఉద్యోగులు సంఘాలకు బాసటగా నిలిచినప్పుడే మన ఉద్యోగులకు రావాల్సినవన్నీ సాధించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహా అధ్యక్షులు అనిత, కోశాధికారి ఆడెపు శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కొమురయ్య, పబ్లిసిటీ సెక్రటరీ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అయిరెడ్డి సందీప్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్, స్వప్న, శ్రీధర్, విష్ణు, శ్రీనివాస్,శ్రీనివాస్, నిఖిల్ మరి టీఎన్జీఓ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రెండు నెలల్లో తహసిల్దార్ కార్యాలయం పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలంలో నూతనంగా నిర్మిస్తున్న తహసిల్దార్ కార్యాలయ భవన పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. నిర్మాణ పురోగతిపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, పనులను వేగవంతం చేసి తప్పనిసరిగా రెండు నెలలలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత సులభంగా అందించాలనే ఉద్దేశంతో నిర్మిస్తున్న ఈ భవనం నాణ్యత ప్రమాణాలతో పూర్తవాలని, ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్ణీత గడువులో కార్యాలయం అందుబాటులోకి మండల ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సమర్థవంతంగా చేరతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో కలెక్టర్ వెంట కమాన్‌పూర్ ఎమ్మార్వో వాసంతి, ఆర్ఐ స్రవంతి, ఎంపీ డీవో ప్రియాంక,ఎంపీఓ సౌమ్య, కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ఉన్నారు.

## చందనాపూర్ గ్రామ సమస్యలను పరిష్కరించాలి

**కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన సర్పంచ్**



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం చందనాపూర్ గ్రామంలోని ప్రభుత్వ హై స్కూల్ ను మంగళవారం పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తనిఖీ చేశారు. అనంతరం చందనాపూర్ గ్రామ సర్పంచ్ కొండ మంజుల – శ్రీనివాస్ గ్రామ సమస్యలు, అభివృద్ధి పనుల కోసం కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించడమే కాకుండా.. సింగరేణి కి సంబంధించిన సమస్యలను సంస్థ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిగురు రజిత రాంచందర్, వార్డు సభ్యులు, నాయకులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్.సీ.డీ స్క్రీనింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**తంగళ్ళపల్లి, జనవరి 6 (జనంసాక్షి):** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీ.హెచ్.సీ)ని ఇంచార్జి కలెక్టర్ మంగళవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఓపీ రిజిస్టర్, ల్యాబ్, ఇమ్యూనైజేషన్ గది, ఇన్ పేషెంట్ గదులు,ఇతర గదులు, ఆవరణలో పరిశీలించారు. వైద్యారోగ్య శాఖ సిబ్బంది క్షేత్ర స్థాయిలో ప్రజలకు అన్ని వ్యాధులపై అవగాహన కల్పించాలని, ఏ.ఎన్.సీ రిజిస్ట్రేషన్లు, ఎన్.సీ.డీ స్క్రీనింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఏ.ఎన్.ఎం. లతో మాట్లాడి క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, ఏ.ఎన్.సీ రిజిస్ట్రేషన్లు, గర్భిణీల ఆరోగ్య విషయాలపై దృష్టి సారించి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచే విధంగా కృషి చేయాలని సూచించారు.ఎన్.సీ.డీ స్క్రీనింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. దీని ద్వారా ముందు గానే వ్యాధి లక్షణాలను గుర్తించి, అవసరమైన చికిత్స అందించడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. రిజిస్టర్ లు అన్ని సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. ప్రసవాల సంఖ్యపై ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణం, పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని వైద్యాధికారికి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం గెలిచేలా చైతన్యం తీసుకురావాలి

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**ముత్తారం జనవరి 06(జనంసాక్షి) :** ఎన్నికలు వస్తే ప్రలోభాలకు గురి కాకుండా ప్రజాస్వామ్యం గెలిచేలా ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం ముత్తారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటలక్ష్మి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడు తూ.గతంలో మనం పని చేయకనో సేవ చేయకనో ఓడిపోలేదని, బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయిందా అని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఆలోచనకు వచ్చారని అన్నారు. నియోజకవర్గంలో పైసల ప్రలోభాలను మొదలు పెట్టింది మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ అని,ఎన్నికలప్పుడు ఓటు వేయి ఇచ్చి ఎన్నికల తర్వాత వేలకు వేలు ఇచ్చి నాయకులను కొనుగోలు చేశారన్నారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి సర్పంచ్ ఎన్నికలకు పైసల ప్రలోభాలను తీసుకువచ్చారని,రాబోయే ఎన్నికల్లో ఇంకా ఎంత ఖర్చు చేస్తారో ఊహించుకోవాలన్నారు. ముత్తారం మండలంలో మంచి చైతన్యం ఉందని,నాలుగు గ్రామాల్లో సర్పంచ్‌లను గెలిపించుకున్నారని, మరికొన్నిచోట్ల ఒకటి రెండు ఓట్ల తేడాతో ఓడిపోయారని ఆయన అన్నారు. ఎప్పటికైనా కార్యకర్తనే పార్టీకి సుప్రీం అని, బీఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలకే అత్యంత ప్రాముఖ్యత ఉంటున్నారు. మాజీ ఎంపీపీ లక్కారం సర్పంచ్ అత్తే చంద్రమౌళి,మాజీ వైస్ ఎంపీపీ ముత్తారం సర్పంచ్ సుధాటి రవీందర్ రావు,మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య,పిఎసిఎస్ మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,మాజీ సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్,మాజీ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు అల్లం తిరుపతి,కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఓటర్ల ముసాయిదాపై రాజకీయ నాయకులతో సమావేశం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 6 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారము మంగళవారం న ఆశిష్ సాంగ్వాన్,జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్, కామారెడ్డి ఆధ్యక్ష్యతన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మునిసిపల్ ఎన్నికల ముసాయిదా ఓటర్ జాబిత పై సమావేశము నిర్వహించడం జరిగినది. ఇట్టి సమావేశములో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులు గురించి అభ్యంతరాలు తెలిపినారు మరియు సూచనలు చేసినారు. ఇట్టి అభ్యంతరాలను మరియు సూచనలను త్వరగా పరిశీలించి నిర్ణయించిన గడువులోపు తగు చర్యలు తీసుకోవాలని మునిసిపల్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం జరిగినది.ఈ సమావేశములో అధనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, అధనపు కలెక్టర్, రాజస్వ మండల అధికారి, కామారెడ్డి, తహసీల్దార్, కామారెడ్డి, పరిపాలన అధికారి, కలెక్టర్ కార్యాలయము, కామారెడ్డి, మునిసిపల్ కమీషనర్, కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గోన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారిని కలిసిన జూలపల్లి సర్పంచ్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామ సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్ దంపతులు మంగళ వారం పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్యను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు. జూలపల్లి గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని డిపిఓ ను సర్పంచ్ వనిత సాయి కుమార్ సందర్భంగా కోరారు.

# ఎస్.ఐ.ఆర్ అమలులో స్పష్టమైన పురోగతి సాధించాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నిజామాబాద్ బ్యూరో, జనవరి 06 (జనంసాక్షి) :** ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) సన్నాహక ప్రక్రియను ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో పక్కాగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉన్నందున ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా తుది ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని అన్నారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ఎస్.ఐ.ఆర్ అమలు తీరు, ముసాయిదా ఓటరు జాబితాపై కలెక్టర్ మంగళవారం నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో ఏ.ఈ.ఆర్.ఓలు, బీ.ఎల్.ఓ సూపర్వైజర్లతో సమీక్ష నిర్వహించారు. ఒక్కో పోలింగ్ కేంద్రం వారీగా ఎస్.ఐ.ఆర్ అమలును పరిశీలిస్తూ, పనితీరులో వెనుకంజలో ఉన్న ఏ.ఈ.ఆర్.ఓలు, బీ.ఎల్.ఓ సూపర్వైజర్లను కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, అర్బన్ సెగ్మెంట్ పరిధిలోని 301 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎస్.ఐ.ఆర్ అమలులో స్పష్టమైన ప్రగతి సాధించాల్సిందేనని స్పష్టం చేశారు. ఎస్.ఐ.ఆర్ సన్నాహక అమలులో అర్బన్ సెగ్మెంట్ వెనుకంజలో ఉందని, ఈ పరిస్థితిలో మార్పు తేవాలన్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రం వారీగా బీఎల్ఓలతో మ్యాపింగ్ ను పక్కాగా జరిపించాలని, అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా నిశిత పరిశీలన జరపాలని ఆదేశించారు. ఎస్.ఐ.ఆర్ సన్నాహక ప్రక్రియ అమలులో పురోగతిపై తాను వారాంతంలో మళ్ళీ సమీక్ష నిర్వహిస్తానని అన్నారు. ఓటరు జాబితా రూపకల్పనలో ఎలాంటి తప్పిదాలు ఉండకూడదని, ఒత్తిళ్ళు, ప్రలోభాలకు లొంగకుండా పూర్తి పారదర్శకంగా జాబితా ఉండాలన్నారు. ఓటరు జాబితాపై ఏవైనా ఫిర్యాదులు వస్తే సంబంధిత బీ.ఎల్.ఓలు, సూపర్వైజర్లను బాధ్యులుగా పరిగణిస్తామని హెచ్చరించారు. ఓటరు జాబితాను ఏ.ఈ.ఆర్.ఓలు, ఈ.ఆర్.ఓలు కనీసం 5 శాతం మేరకైనా ర్యాండమ్ గా చెక్ చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జాబితాలో బోగస్ ఓటర్లు ఉండరాదని, అదే సమయంలో అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి తప్పిపోకూడదని అన్నారు. కొత్తగా విలీనం అయిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, క్షేత్రస్థాయిలో నిశిత పరిశీలన జరపాలని కలెక్టర్ హితవు పలికారు. సవాలుతో కూడుకుని ఉండే ఎన్నికల విధులను ఎంతో అప్రమత్తతో నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామా బాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుడి ప్రేమ పాఠాలు

- 20 ఏళ్ల కింద ప్రేమ వివాహం.. ఇంకో అమ్మాయితో అక్రమ సంబంధం
- విద్యాబుద్ధులు నేర్పిన అమ్మాయితోనే పరారు
- శారీరకంగా, మానసికంగా భర్త హింసిస్తున్నాడు
- ప్రజా సంఘాల,మహిళా సంఘాల మద్దతు కావాలి
- న్యాయం చేయాలంటూ భార్య కాశి పాక మధులత



**ఆర్మూర్, జనవరి 6 (జనంసాక్షి):** 20 సంవత్సరాల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకుని ఇద్దరి పిల్లలకి జన్మనిచ్చి,అక్రమ సంబంధం పెట్టుకున్న అమ్మాయిని ఇంటికి తీసుకు రావాలంటూ భార్యను శారీరకంగా, మానసికంగా చిత్రహింసల గురి చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కాశి పాక మధులత తన ఆవేదనను చెప్పుకుంది.ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.భార్యభర్తలైన మేము ఇద్దరం ప్రభుత్వ ఉద్యోగులమే.జక్రాన్ పల్లి మండలం సికింద్రాబాద్ గ్రామంలో 2012 సంవత్సరంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా మదనం రాములు పనిచేసే సమయంలో శిష్యురాలు చాట్ల సంధ్యతో పరిచయం ఏర్పడిందని చెప్పింది.శిష్యురాలు సంధ్యను ఇంట్లో తెలియకుండా తనే భర్త ఇంటర్,డిగ్రీ ఉన్నత చదువులు చదివించాడని తెలిపింది.ప్రస్తుతం తన భర్త మదనం రాములు ఆర్మూర్ మండలంలోని ఖానాపూర్ గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నట్లు చెప్పింది.గత ఐదు సంవత్సరాల నుండి సంధ్య ను పెళ్లి చేసుకుంటానని, నేనే ఇంటికి తీసుకురావాలంటూ వేధిస్తూ శారీరకంగా మానసికంగా చిత్రహింసల గురి చేశాడని తెలిపింది. ఇదే విషయమై నవంబర్ 6,2025 న ఆర్మూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు స్పందించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎలాంటి మార్పు చోటు చేసుకోకపోవడంతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని తెలిపింది.గడచిన ఆదివారం ఇంట్లో ఉన్న బంగారం, డబ్బు,ఇంటి డాక్యుమెంట్లు ఏవి వదలకుండా తీసుకెళ్లి అమ్మాయితో పరార్ అయినట్లు తన బాధను చెప్పుకుంది.తన భర్తతో విడాకులు కాకుండానే చాట్ల సంధ్య తల్లిదండ్రులు అమ్మాయిని నా భర్తతో పరారు అయ్యేందుకు సహకరించారని చెప్పింది.భార్య ఉండగా ఇంకో అమ్మాయితో ఏంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేసింది.ఒక ఉపాధ్యాయురాలిగా వృత్తి లో ఉన్న నాకు రక్షణ లేదని,చంపేస్తానంటూ భర్త బెదిరి స్తున్నాడని వాపోయింది.నా భర్త నా వద్దకు వచ్చేలా న్యాయం చేయాలని, పిల్లల బాధ్యత భర్తే వహించా లని,ఆస్తి పంపకాలు ఇద్దరు పేరు మీద ఉండాలని వేడుకుంది. అమ్మాయితో అక్రమ సంబంధం వదిలేసి వస్తే భర్తతోనే ఉండేందుకు సిద్ధమని వెల్లడించింది. తనకు న్యాయం చేసేందుకు ప్రజా సంఘాలు,మహిళా సంఘాల మద్దతు కావాలని మీడియా ముఖంగా కోరింది.

# చైన్ మెన్ 'చెర'లో గచ్చిబౌలి డివిజన్..!?

- వచ్చినప్పటి నుండే వసూళ్లు షురూ..
- రిటైర్మెంట్ కు ముందు రెచ్చిపోతున్న వైనం
- శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ అధికారుల ఉదాసీన వైఖరే ఊతమిస్తోందా..?



**శేరిలింగంపల్లి, జనవరి 06 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి సర్కిల్ పరిధికి ఈ మధ్యకాలంలోనే ఖైరతాబాద్ నుండి వచ్చిన ఓ చైన్ మెన్ లేచిందే లేడికి పరుగు అన్న చందంగా వచ్చి రావడంతోనే వసూల్ రాజాగా అవతారం ఎత్తడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. బదిలీపై వచ్చిన సదరు చైన్ మెన్ కు శేరిలింగంపల్లి సర్కిల్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు మంచి తర్ఫీదు ఇచ్చారేమో తెలియదుకానీ ఇక్కడ విధులలో చేరిన మొదటి రోజు నుండే వసూళ్లమీద పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. చైన్ మెనే ఒక సాధారణ ఉద్యోగి అంటే ఆయనకు మరొక అసిస్టెంట్ ను ఏర్పాటు చేసుకుని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో ప్రతి అక్రమ నిర్మాణాన్ని పెంచి పోషిస్తూ అందిన కాడికి దండుకోవడం ఆనవాయితీగా మార్చుకున్నాడని స్థానికులు బాహాటంగా ఆరోపిస్తుండడం గమనార్హం. గచ్చిబౌలి ప్రాంతం ఎంతో ఖరీదు అయినది కావడంతోపాటు మంచి ఆవాసయోగ్యంగా బాసిల్లుతుండడంతో ఇక్కడ గజం భూమి సైతం లక్షల్లో పలుకుతూ ప్రత్యేకతను సంతరించుకోవడం అందరికీ తెలిసిందే. ఇక్కడ రాత్రి పగలు తేడా లేకుండా సందు దొరుకుతే సడే మియాలంతా అక్రమ నిర్మాణాల కుంపట్లని ఏర్పాటుచేసి కావలసినంత కాసులను పిండుకోవడం రివాజుగా మార్చుకోవడం ఆందోళనను కలిగిస్తుందని సామాజికవేత్తలు చెబుతున్నారు.

**అక్రమ వసూళ్లే ఆయన ప్రధాన డ్యూటీ**

ఖైరతాబాద్ సర్కిల్ నుండి గత నాలుగు నెలల క్రితం బదిలీపై వచ్చిన ఓ చైన్ మెన్ డ్యూటీలో చేరిన మొదటి రోజునుండే ఎక్కడపడితే అక్కడ... ఎలా పడితే అలా పర్యవేక్షణ ముసుగులో అందిన కాడికి దండుకోవడం సదరు చైన్ మెన్ ప్రవృత్తిగా మార్చుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధి గచ్చిబౌలి డివిజన్లో ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా సాగుతుంటాయని, ఇందులో చాలావరకు సర్కిల్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల అండదండలు, ఆశీస్సులతోనే రూపుదిద్దుకుం టున్నట్లు గచ్చిబౌలి డివిజన్ వాసులు అభిప్రాయపడుతున్నారు.



డివిజన్ పరిధిలో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు పురుడు పోసుకుని అక్రమార్కులకు రాజమార్గాన్ని నిర్మిస్తూ కాసుల వర్షం కురిపిస్తున్నట్లు సామాజికవేత్తలు వివరిస్తున్నారు. ఈ క్రమంలో ఇక్కడికి బదిలీపై వచ్చిన సదరు చైన్ మెన్ ఆయా భవనాల వద్దకు వెళ్లి పర్యవేక్షణ నేపంతో అందులోని లొసుగులను నొక్కి పట్టి భారీగా ముడుపులు అందుకుంటున్నట్లు స్థానికంగా బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. వచ్చిన ఈ కొద్దిపాటి కాలానికే చైన్ మెన్ అక్రమ నిర్మాణాల ద్వారా భారీగా వెనకేసినట్లు శేరిలింగంపల్లి సర్కిల్ సిబ్బంది చెప్పుకుంటూ ఉండడం విశేషం.



**మరో ఐదు నెలల్లో రిటైర్మెంట్**

మరో నాలుగు నెలల్లో రానున్న జూన్ లో చైన్ మెన్ రిటైర్మెంట్ కార్యక్రమం ఉన్నందున దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకున్న చందంగా చైన్ మెన్ కనిపిస్తే కాటేయ్ అందిన కాడికి దోచేయ్ అన్న మూల సూత్రాన్ని వంట పట్టించుకుని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో టెలికాం నగర్, ప్రశాంతి హిల్స్, ఖాజా గూడా, మధురానగర్, రాయదుర్గం లో ఇష్టానుసారంగా అక్రమార్కుల వద్దనుండి నగదును సొమ్ము చేసుకుంటున్నాడని పేరు చెప్పడానికి ఇష్టపడని టౌన్ ప్లానింగ్ కార్యాలయ సిబ్బంది ఆరోపణలకు దిగడం చైన్ మెన్ అవినీతి పరాకాష్టకు నిలువెత్తు నిదర్శనమని పలువురు ప్రజా సంఘాల నాయకులు దుమ్మెత్తి పోస్తున్నారు. రిటైర్మెంట్ ముందు అతనితో తమకు ఎందుకు తలనొప్పి అన్నట్టుగా టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు కొంత మెతక వైఖరిని అవలంబిస్తుండడంతో దీనిని సాకుగా చూపిస్తున్న చైన్ మెన్ అడ్డు అదుపు లేకుండా అన్ని రకాలుగా సొమ్ము చేసుకోవడం తన ఉద్యోగ ధర్మం గా, అంతకు మించిన గురుతర బాధ్యతగా ఒక పద్ధతిగా ముందుకు సాగుతున్నట్లు గచ్చిబౌలి డివిజన్ వాసులు స్పష్టం చేస్తున్నారు. ఆయన అక్రమ సంపాదన వాటాలో కొంతమేర శేరిలింగంపల్లి సర్కిల్ పట్టణ ప్రణాళిక విభాగం కీలక అధికారులకు ముట్ట చెప్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్న తరుణంలో ఎవరితో సంబంధం లేనట్టుగా, అక్రమ వసూళ్లే తన విద్యుక్త ధర్మంగా మార్చుకున్న చైన్ మెన్ తన అసిస్టెంట్ తో కలిసి ఒకింత వసూళ్ల అరాచకాన్ని సృష్టిస్తున్నట్లు స్థానికంగా వినిపిస్తోంది. ఇతని అక్రమాల గురించి ఏ ఒక్క టౌన్ ప్లానింగ్ అధికారి పట్టించుకున్న దాఖలాలు లేకపోగా... కనీసం ఏం జరుగుతుందని పర్యవేక్షించే అధికారులు లేకపోవడం టౌన్ ప్లానింగ్ అవినీతి కొనసాగుతున్న తీరుతెన్నులను ఎండగట్టాల్సిన సమయం ఆసన్నమైందని పలువురు స్పష్టం చేస్తున్నారు.

## సైబర్ వారియర్ జావిద్ పాషా

# సైబర్ నేరాల నియంత్రణలో రాష్ట్ర స్థాయి గుర్తింపు

- శాంతి భద్రతల పరిరక్షణలో కొందరికి ఉత్తమ సేవా పథకాలు
- పురస్కార గ్రహీత పోలీసులను అభినందించిన ఎస్పీ స్నేహమేహ్రా



**వికారాబాద్ జిల్లా బ్యూరో జనవరి 6 (జనంసాక్షి):** సైబర్ నేరాల నియంత్రణలో ముఖ్య భూమిక పోషించిన కానిస్టేబుల్ జావిద్ పాషా కు రాష్ట్ర స్థాయి పురస్కారం లభించింది. అలాగే శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతిభ కనబరిచిన జిల్లాకు చెందిన ఐదుగురు పోలీస్ అధికారులకు రాష్ట్రస్థాయి ఉత్తమ సేవ పురస్కారాలు లభించాయి. ఈ మేరకు వికారాబాద్ ఎస్పీ స్నేహమేహ్రా ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన మోమిన్‌పేట్ పిఎస్ సైబర్ వారియర్ జావిద్ పా షాపు ను జిల్లా ఎస్పీ స్నేహ మేహ్రూ అభినందించారు. సైబర్ నేరాల నియంత్రణలో బాధితులకు సత్వర న్యాయం అందించడంలో విశేష ప్రతిభ కనబరిచిన మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ సైబర్ వారియర్ (కానిస్టేబుల్) ఎం.డి. జావిద్ పాషా కు రాష్ట్ర స్థాయి పురస్కారం లభించింది. హైదరాబాద్‌లోని స్టేట్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లోనిర్వహించినకార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి సైబర్ సెక్యూరిటీ అడిషనల్ డీజీ షికా గోయల్, గార్ల చేతుల మీదుగా జావిద్ పాషా ప్రశంసా పత్రం నగదు బహుమతిని అందుకున్నారు. సైబర్ మోసాల కు గురైన బాధితుల నగదును రికవరీ చేయడంలో మరియు కేసుల ఛేదనలో పోలీస్ అధికారులకు సమన్వయం తో, ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ, చురుగ్గా వ్యవహరించిన జావిద్ పాషా ను వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పోలీసుల కృషికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రావడం పట్ల ఎస్పీ హర్షం వ్యక్తం చేస్తూ, ఇదే స్ఫూర్తితో సైబర్ నేర రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఉత్తమ సేవా పతకాలు పొందిన పోలీస్ అధికారులనుజిల్లా ఎస్పీ స్నేహమే హ్రా అభినందించారు. శాంతిభద్రతల పరిరక్షణలో విధి నిర్వహణలో అసాధారణ ప్రతిభ కనబరిచిన వికారాబాద్ జిల్లాకు చెందిన ఐదుగురు పోలీస్ అధికారులను ప్రభుత్వం ఉత్తమ సేవా పతకాల తో గౌరవించింది. నూతన సంవత్సర పురస్కారాలలో భాగంగా ప్రకటించిన ఈ పతకాలను అందుకున్న అధికారులను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ప్రత్యేకంగా అభినందించారు. పతకాలు సాధించిన వారు: శ్రావణ కుమార్ (డీఎస్పీ, ఏఎస్సై) మోహన్ రాజ్ (ఏఆర్ఎస్సై) ప్రకాశ్ (ఏఆర్ఎస్సై) సంజీవయ్య (ఏఆర్ఎస్సై) విఠలయ్య (హెడ్ కానిస్టేబుల్)ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. అధికారులు తమ విధి నిర్వహణలో చూపే అంకితభావానికి ఈ పతకాలు గుర్తింపు. ఇది మిగిలిన సిబ్బందికి కూడా స్ఫూర్తినిస్తుంది. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో ప్రజలకు సేవలందించాలని అని జిల్లా ఎస్పీ కోరారు.

# పరిధి పెరిగింది.. బాధ్యత పెరగాలి

**ఉద్యోగులకు ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్ సూచన**



**హైదరాబాద్, జనవరి 06 (జనంసాక్షి):** జలమండలి ఇంజినీర్స్ అసోసియేషన్, టీజీవో, టీఎన్జీవో, టేబుల్ క్యాలెండర్లను ఎండీ అశోక్ రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. వినియోగ దారులు ఉద్యోగులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిహెచ్ఎంసి పరిధి పెరిగిగిన నేపథ్యంలో.. జలమండలి పరిధి సైతం జిహెచ్ఎంసి విస్తీర్ణం వరకు పెరుగుతుందని, దానివల్ల బాధ్యత పెరుగుతుందని అన్నారు. దానికి అనుగుణంగా ఈ కొత్త సంవత్సరంలో కొత్త బాధ్యతలు నిర్వహించడానికి అందరూ సంసిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈడీ మయాంక్ మిట్టల్ మాట్లాడుతూ.. జలమండలి ఉద్యోగులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బోర్డు ఉద్యోగులు గతేడాది వేసవిలో సమర్థంగా పనిచేశారని చెప్పారు. ఈ సారి సైతం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రజలకు సేవలు అందించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, పర్సనల్ డైరెక్టర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్, ఆపరేషన్ డైరెక్టర్ వినోద్ భార్గవ, జేఈఏ అధ్యక్షుడు రాజశేఖర్, టీజీవో జనరల్ సెక్రటరీ చంద్రజ్యోతి, టీఎన్జీవో జలమండలి శాఖ అధ్యక్షు డు మహేష్ కుమార్, జనరల్ సెక్రటరీ అజయ్ సింగ్, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఓయూలా కాలేజీ హాస్టల్ విద్యార్థులకు


# నాణ్యమైన భోజనం పెట్టండి

**ఉస్మానియా లా కాలేజీ విద్యార్థుల నిరసన**




**హైదరాబాద్, జనవరి 06 (జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజీ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఉస్మానియా లా కాలేజీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం నూతన హాస్టల్ ఏర్పాటు చేయాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. ఉస్మానియా లా కాలేజీ విద్యార్థులు చేస్తున్న నిరసన కార్యక్రమానికి హాజరైన గిద్దె రాజేష్ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. సమాజంలో పౌర హక్కులను పరిరక్షించడంలో అవినీతిని నివారించడంలో పేద బడుగు బలహీనవర్గాలకు న్యాయం చేకూర్చటంలో క్రియాశీలక పాత్ర పోషించే లా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన తీరు బాధాకరమని అన్నారు. దాదాపు నెల రోజుల నుంచి లా విద్యార్థులకు నాసిరకం భోజనం అందించి వారి అనారోగ్యానికి కారణమైన సిబ్బందిపై ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ వెంటనే చర్యలు తీసుకుని, అస్తవ్యస్తంగా అపరిశుభ్రంగా ఉన్న లా విద్యార్థుల హాస్టల్ ను మార్చాలని కోరారు. లా విద్యార్థుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు లా విద్యార్థి సంఘం నాయకులు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు మారవేణి చంద్రశేఖర్ యాదవ్, స్పెషల్ బిఎడ్ అభ్యర్థుల సంఘం రాష్ట్ర నాయకులు వాంకుడోత్ లాల్ సింగ్, ఉస్మానియా వికలాంగుల విద్యార్థి సంఘం నాయకుడు బండి శ్రీనివాస్, కుర్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగ్ సర్కిల్‌లో స్పెషల్ డ్రైవ్ శానిటేషన్



**రాజేంద్రనగర్, జనవరి6 (జనంసాక్షి):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ శానిటేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లచ్చిరాం పేర్కొన్నారు. సర్కిల్ పరిధిలోని చెత్త పాయింట్లను తొలగించి, వాటి స్థానంలో సుందరీకరణ చర్యలుగా ముగ్గులు వేసి చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో డీఈ ఎస్‌డబ్ల్యూడబ్ల్యూఎం నరేష్, ఏఈ ఎస్‌డబ్ల్యూడబ్ల్యూఎం సంతోష్, శానిటేషన్ , శానిటేషన్ జవాన్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ముందస్తు చర్యలతో డిజాస్టర్ ప్రభావాన్ని తగ్గిస్తున్నాం

- ఎల్ బీఎస్ఎన్ఏలో ప్రసంగించిన హైడ్రా కమిషనర్
- హైడ్రా సేవలపై ఆరా తీసిన సీనియర్ ఐఏఎస్ అధికారులు
- దేశవ్యాప్తంగా ఇలాంటి వ్యవస్థ ఉండాలంటూ కితాబు

**హైదరాబాద్, జనవరి 06 (జనంసాక్షి):** ప్రపంచ జనాభా 823 కోట్లుంటే.. అందులో మన దేశ జనాభా 145 కోట్లు. ముంబయ్, ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్ పట్టణాలలో పట్టణ జనాభా పెరుగుదల గణనీయంగా ఉంది. దేశంలో 2050 నాటికి నగర జనాభా 50 కోట్లకు చేరనుందని లెక్కలు చెబుతున్నాయి. 1975 నుంచి 2025 వరకు ప్రధాన నగరాల్లో జనాభా పెరుగుదలను పరిశీలిస్తే.. ఢిల్లీలో 44 లక్షలు ఉన్న జనాభా 3.5 కోట్లకు చేరింది. 8 రెట్లు పెరిగింది. ముంబయి జనాభా 71 లక్షలుండగా.. ఇప్పుడది 2.4 కోట్లకు చేరింది. సుమారు 3.4 రెట్లు పెరిగింది. బెంగళూరు పట్టణ జనాభా పెరుగుదల 7.5 రెట్లుంది. 1975లో 20 లక్షల జనాభా ఉంటే.. 2025 నాటికి 1.50 కోట్లకు చేరింది. తర్వాత స్థానం హైదరాబాద్‌దే. 1975లో హైదరాబాద్ జనాభా 21 లక్షలుండంగా.. ప్రస్తుతం 1.3 కోట్లకు చేరింది. హైదరాబాద్‌లో జనాభా వృద్ధి రేటు 6.2 రెట్లుంది. నగర జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని అందరికీ మెరుగైన, పర్యావరణ హితమైన జీవనాన్ని అందించాలనే లక్ష్యం తో తెలంగాణ ప్రభుత్వం హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ)ను తీసుకువచ్చింది అని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు.



దేశంలోనే ఇలాంటి వ్యవస్థ ప్రప్రథమమని పేర్కొన్నారు. పట్టణీ కరణ వేగంగా జరుగుతున్న వేళ.. ప్రజలకు మెరుగైన సేవలు, పాలన అందించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో చర్చించ డానికి ఉత్తరాఖండ్, ముస్సోరీలోని లాల్‌బహద్దూర్ శాస్త్రి నేషనల్ అకాడమీలో మున్సిపల్ గవర్నెన్స్ ఫర్ అడ్మినిస్ట్రేటర్స్ పేరిట 5 రోజుల మేధోమథనానికి హైడ్రా కమిషనర్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసుల్లో ఉన్న సీనియర్ ఐఏఎస్‌లు, ముఖ్య పట్టణాల మున్సిపల్ కమిషనర్లు, ఎన్‌డీఎంఏ, ఎస్‌డీఆర్ ఎఫ్ అధికారులు హాజరైన ఈ సదస్సులో హైడ్రా కమిషనర్ మంగళవారం ప్రసంగిం చారు. హైడ్రా ఆవిష్కరణ, విధివిధానాలు, లక్ష్యాలు వివరించారు.

# జిల్లా నిధులపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు

- ప్రజలకు సమాధానం చెప్పలేకపోతున్నాం
- శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా భూములు అమ్ముతున్నారు జిల్లా అభివృద్ధికి 30% నిధులివ్వండి అని శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు, ముఖ్యమంత్రి ఎవరు వచ్చినా రంగారెడ్డి జిల్లాలోని భూములను అమ్ముతున్నారు తప్పా జిల్లా అభివృద్ధికి నిధులు అందించడం లేదన్నారు రాష్ట్ర శాసనసభల 25వ సమావేశంలో భాగంగా శాసన మండలిలో డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అధ్యక్షతన సాగిన ప్రత్యేక ప్రస్తావనంలో ఈ విషయం ప్రస్తావించారు నాడు ఎన్టీ రామారావు మొదలు చంద్రబాబు నాయుడు, వైయస్ రాజశేఖర్ రెడ్డి, కెసిఆర్, ఇలా ముఖ్యమంత్రి ఎవరైనా రంగారెడ్డి జిల్లాలోని చాలా భూములను వేలాది కోట్లకు అమ్మి సంక్షేమ కార్యక్రమాలను అమలు పరిచేందుకు సదరు నిధులను వినియోగించారని చెప్పారు. ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల కోసం, ప్రభుత్వాన్ని నిర్వహించడం కోసం రంగారెడ్డి జిల్లా భూములను అమ్మిన జిల్లాకు మాత్రం అందవలసిన స్థాయిలో నిధులు అంద లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు ఎమ్మెల్సీగా, రెండుసార్లు మంత్రిగా పనిచేసిన తనను, తమలాంటి నాయకులను ప్రజలు ప్రశ్నిస్తున్నారని ఆయన వివరించారు ప్రభుత్వం విలువైన రంగారెడ్డి జిల్లాలో భూములు అమ్ముకుంటున్న సందర్భంలో జిల్లా అభివృద్ధికి 20% లేదా 30% ఎంత ఇస్తారో పేర్కొని ఆ నిధులను జిల్లా అభివృద్ధికి వినియోగించేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు.



జిల్లాకు చెందిన భూములను కూడా అమ్మరని ఎకరాకు150 కోట్ల పై మాటే పలికాయని ఇలా అమ్ముతున్న నిధులలో జిల్లాకు వాటా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలు ఈ విషయాన్ని గమనిస్తున్నారని, నాయకులను ప్రశ్నిస్తున్నారని, తాము సమాధానం చెప్పలేక పోతున్నామని ఆయన పేర్కొన్నారు. ఇలాగైతే భవిష్యత్తులో జిల్లాలో ప్రజలు తిరగబడి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని తీసుకొచ్చే పరిస్థితులు ఉన్నాయని మహేందర్ రెడ్డి వెల్లడించారు. కనీసం ఈ ప్రభుత్వమైనా రంగారెడ్డి జిల్లాలో అమ్ముతున్న భూముల ద్వారా వచ్చిన డబ్బులలో జిల్లా అభివృద్ధి కోసం కనీసం 40% నిధులు కేటాయించాలని శాసన మండలి ద్వారా ప్రభుత్వాన్ని కోరుకున్నట్లు మహేందర్ రెడ్డి తెలిపారు..

## మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన శిక్షలు

- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్
- 25 కేసులు, రూ.58 వేల జరిమానా



**రాజేంద్రనగర్,జనవరి6(జనంసాక్షి):** రహదారి భద్రత కోసం ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని శంషాబాద్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. జనవరి 6 న ఆర్.జి.ఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు చేపట్టారు. మొత్తం 25 కేసులు పరిష్కరి ంచి 58వేలు జరిమానా విధించారు. మద్యం సేవించి వాహనం నడిపిన 4 మందిపై రాజేంద్రనగర్ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి ఎ.శోభ కారాగార శిక్షలు, జరిమా నాలు విధించారు. మరో 16 మందికి డ్రంక్ అండ్ డ్రైవింగ్ కింద రూ.41వేలు జరిమా నా విధించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 5 మందిపై రూ.7,500 జరిమానా విధించారు.

# జీహెచ్ఎంసీకి కేంద్ర ప్రభుత్వ ప్రశంసలు

**హైదరాబాద్ నగరంలో డెంగ్యూ సహా కీటకజనిత వ్యాధుల నియంత్రణ చర్యలకు దేశవ్యాప్త గుర్తింపు**



**హైదరాబాద్, 06 జనవరి (జనంసాక్షి):** దోమలు సహా కీటకాల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణలో హైదరాబాద్ నగరం సాధించిన పురోగతికి కేంద్ర ప్రభుత్వం ప్రశంసలు అందించింది. నాగ్‌పూర్‌లో నిర్వహించిన మెట్రోపాలిటన్ సర్వైలెన్స్ యూనిట్స్ (ఎంఎస్ యూస్) జాతీయ సమీక్షా సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చర్యలను కేంద్ర అధికారులు అభినందించారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ 2025 సంవత్సరంలో డెంగ్యూ కేసులను హైదరాబాద్ ఎలా గణనీయంగా తగ్గించిందో వివరిస్తూ" Technology -Driven Vector Borne Disease Surveillance and Management – Dengue control sucess story శీర్షిక పేరుతో సమగ్ర పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. వెక్టర్ బోర్న్ డిసీజెస్ (విబిడి) యాప్ ద్వారా పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసిన విధానాన్ని ఆయన ప్రస్తావించారు. జీఐఎస్ ఆధారిత డ్యాష్‌బోర్డులు, రియల్‌టైమ్ డేటా అప్‌డేట్స్‌తో క్షేత్రస్థా యిలో వెంటనే చర్యలు తీసుకోవడంతో ఇది సాధ్యమైందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డేటా ఆధారిత విధానం, శాఖల మధ్య సమన్వయంతో చేపట్టిన చర్యలు ఫలప్రదం గా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. వెక్టర్ ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణకు హైదరాబాద్ అనుసరించిన నమూనా ఇతర పట్టణాలకు ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసించింది.

## ఉరి వేసుకొని యువతి ఆత్మహత్య



**యాచారం, జనవరి 06 (జనంసాక్షి):** మేడిపల్లినక్కర్తలో ఓ యువతి ఉరి వేసుకొని తనువు చాలించింది. మంగళవారం మృతురాలి తల్లి పోతురాజు అలివేలు హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అలివేలు కుమార్తె పూజ (17) కార్తికేయ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. గత నాలుగు నెలలుగా పూజ అదే సామాజిక వర్గానికి చెందిన మహేష్ (20) ప్రేమించుకుంటున్నారు. విషయం తెలుసుకున్న పూజా తల్లి ఇలా చేయడం మంచిది కాదని చెప్పడంతో పూజ ప్రవర్తనలో మార్పు వచ్చింది. అయితే ఇది ఇలా ఉండగా ఈనెల 5న పూజను ప్రేమిస్తున్న మహేష్.. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ

## ఖమ్మం జిల్లా కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గుంటుపల్లి





**ఖమ్మం (జనంసాక్షి) :** ఖమ్మం జిల్లాలో సుదీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కల నెరవేరింది. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న 65 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్-4 రెగ్యులర్ ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ కలెక్టర్ శ్రీజ మంగళవారం తమ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ నాయకులు జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. నిబంధనల ప్రకారం అర్హత పొందిన ప్రతి ఒక్కరికీ రెగ్యుల రైజేషన్ ఉత్తర్వులు అందేలా చొరవ చూపినం దుకు టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కలెక్టర్, అడిషన ల్ కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారికి వారు ధన్యవాదాలు తెలిపారు.

**టీఎన్జీవోస్ అండగా. నిలిచినందుకు ధన్యవాదాలు**

తమ ఉద్యోగ భద్రత కోసం, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తూ, ఈ ఉత్తర్వులు వచ్చేలా అండగా నిలిచిన ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్, టీజీజేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. పంచాయతీ కార్యదర్శులకు భవిష్యత్తులో ఏ సమస్య వచ్చినా టీఎన్జీవోస్ టీఎన్జీవోస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సెంట్రల్ ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ, జిల్లా అధ్యక్షులు ఎండీ. ఫజల్, ట్రెజరర్ వినోద్, ఖమ్మం జిల్లా టీఎన్జీవో బాధ్యులు వల్లపు వెంకన్న, ప్రభాకరాచారి,అస్లాం,రుక్మారావు,శంకర్, నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. రెగ్యులర్ ఉత్తర్వులు అందుకున్న 65 మం ది కార్యదర్శులు ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ, రెట్టింపు ఉత్సాహంతో గ్రామాల అభివృద్ధికి పాటుపడతామని పేర్కొన్నారు.

# యాప్ ఆధారిత డిపాజిట్లతో 850 కోట్ల మోసం

- ఫాల్కన్ ఎండీ అమర్‌దీప్ అరెస్ట్



హైదరాబాద్, జనవరి6 (జనంసాక్షి) : ఫాల్కన్ ఎండీ అమర్‌దీప్‌ను తెలంగాణ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. ముంబయిలో ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే అమర్‌దీప్‌పై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ నుంచి ఆయన ముంబయికి చేరుకోవడంతో ఇమిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకొని తెలంగాణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. డిజిటల్ డిపాజిట్ల పేరిట అమర్‌దీప్ రూ.850 కోట్లు వసూలు చేసినట్లు అధికారులు గుర్తించారు. యాప్ ఆధారిత డిపాజిట్లతో ఫాల్కన్ సంస్థ భారీ కుంభకోణానికి తెరతీసింది. షేర్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో ప్రజలను అమర్ మభ్యపెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. స్కామ్ వెలుగులోకి రాగానే అమర్‌దీప్ దంపతులు దుబాయ్‌కి పారిపోయారు. ఈ కేసులో ఇప్పటికే సీఈవో, అమర్‌దీప్ సోదరుడిని అధికారులు అరెస్ట్ చేశారు. ఫాల్కన్ ఇన్‌వాయిస్ డిస్కౌంటింగ్ పేరిట భారీ పెట్టుబడి మోసానికి పాల్పడినట్లు సీఐడీ పోలీసులు తెలిపారు. నకిలీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా మోసాలు చేశారని.. ప్రముఖ ఎంఎన్‌సీల పేర్లతో ఫేక్ ఇన్‌వాయిస్ ఒప్పందాలు చేసుకున్నట్లు గుర్తించామన్నారు. దాదాపు 7,056 మంది డిపాజిటర్లు.. అందులో 4,065 మంది బాధితులు ఉన్నారని తెలిపారు. తక్కువ కాలంలో ఎక్కువ పెట్టుబడి వచ్చేలా బాధితులను ఆకర్షించారన్నారు. ఇప్పటి వరకు 11 మంది నిందితులను అరెస్ట్ చేశామని.. వీరిలో డైరెక్టర్లు, ఎగ్జిక్యూటివ్‌లు, చార్టర్డ్ అకౌంటెంట్‌లు ఉన్నారని తెలిపారు. 12 ప్లాట్లు, 4 లగ్జరీ కార్లు, నగదు, బంగారం, షేర్లను సీజ్ చేసినట్లు వివరించారు.

# పాలమూరు మళ్లీ దివాలా తీసేలా కుట్రలు

- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ శ్రీనివాస గౌడ్



మహబూబ్‌నగర్, జనవరి6 (జనంసాక్షి) : ఉమ్మడి ఏపీలో అత్యంత దారుణంగా నష్టపోయిన జిల్లా పాలమూరు అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పాలమూరు జిల్లాను మంత్రులు ఎవరూ పట్టించుకోలేదని తెలిపారు. ఆస్తులు కూడబెట్టుకున్నారు తప్ప రైతులను ఆదుకోలేదని విమర్శించారు. పాలమూరులో పడావు పడ్డ ప్రాజెక్టులపై గులాబీ పార్టీ సమరభేరీ మోగించింది. ఈ క్రమంలో జూరాల ప్రాజెక్టును మాజీ మంత్రులు నింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లతో కూడిన బీఆర్‌ఎస్ ప్రతినిధుల బృందం సందర్శించింది. నార్లపూర్ పంప్‌హౌజ్, రిజర్వాయర్, వట్టెం పంప్‌హౌజ్, కరివెన రిజర్వాయర్లను సందర్శించారు. ప్రాజెక్టులను పడావు పెట్టిన ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఏపీలో రెండు ట్రిబ్యునల్‌లు ఏర్పాటైనా పాలమూరును పట్టించుకోలేదని అన్నారు. జూరాల ప్రాజెక్టు మొత్తం ఎండిపోతుందని శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. యాసంగి పంటలకు జూరాల ఆయకట్టుకు క్రాప్ హాలీడే ఇచ్చారని తెలిపారు. ఈ జూరాల నుంచి 70 టీఎంసీల నీటిని ఎత్తిపోస్తారా అని ప్రశ్నించారు. ఇదేం ప్రభుత్వం? అసలు నీళ్ల మీద సోయి ఉందా అని నిలదీశారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును 90 శాతం పూర్తి చేసుకున్నామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తట్టెడు మన్ను తీయకుండా బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తారా అని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. పాలమూరు మళ్లీ దివాలా తీసేలా కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. పాలమూరును సస్యశ్యామలం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. రాజకీయ కోణంలో చూడకుండా పాలమూరు బాగు చేయాలని సూచించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ 45 టీఎంసీలకు ఒప్పుకోమని తెలిపారు. మా పాలమూరు జిల్లాకు కేటాయించిన నీళ్లు మాకు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు మిరిచ్చిన నీళ్ల కంటే డబుల్ నీళ్లను కేటాయించుకుంటామని తెలిపారు.



# సోయా కొనుగోళ్లపై ఆందోళన

- బిఆర్‌ఎస్ పిలుపుతో జిల్లా బంద్
- స్వచ్ఛందంగా వాణిజ్య సంస్థల మద్దతు
- మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అరెస్ట్

ఆదిలాబాద్, జనవరి 6 (జనంసాక్షి) : ప్రభుత్వం వెంటనే సోయా కొనుగోళ్ల చేపట్టాలని మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బంద్‌కు బీఆర్‌ఎస్ పిలుపునిచ్చింది. దీంతో పట్టణంల వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. పట్టణంలో బిఆర్‌ఎస్ బైక్ ర్యాలీ నిర్వహించింది. ఈ క్రమంలో ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించడానికి మాజీ మంత్రి జోగు రామన్నతో పాటు బీఆర్‌ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. జోగు రామన్న ఆధ్వర్యంలో ఈ బంద్ నిర్వహించారు. సోయా కొనుగోలులో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు గిట్టుబాటు ధరలు, సరైన రాయితీలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈక్రమంలో ఆర్టీసీ డిపో వద్ద పోలీసు బలగాలు భారీగా మోహరించాయి. జోగు రామన్నతో సహా పలువురు నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. జోగు రామన్న ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సోయా కొనుగోలుపై బంద్ నిర్వహించాలని పిలుపునిచ్చారు. గత కొంత కాలంగా సోయా రైతులు పడుతున్న ఇబ్బందులపై పోరాటం చేస్తున్నారు. ముఖ్యంగా సోయా కొనుగోలులో గిట్టుబాటు ధరలపై సరైన ఆధారిత విధానాలు లేకపో వడంపై పోరాడుతున్నారు. ఈ నేపథ్యంలోనే బంద్‌కి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో బస్సుల రాకపోకలను నేతలు అడ్డుకున్నారు. ఆర్టీసీ డిపో వద్దకు పోలీసులు భారీగా చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న జోగు రామన్నతో సహా పలువురు నేతలను అరెస్టు చేశారు. జోగురామన్న తమ పోరాటాన్ని విస్తృతం చేయడంలో భాగంగా ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నేతలు మీడియాతో మాట్లాడారు. అన్నదాతలకు సరైన గిట్టుబాటు ధరలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రస్తుత విధానాలకు వ్యతిరేకంగా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. రైతన్నల సమస్యలను గుర్తించి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల సమస్యలపై తాము పోరాడుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తమపై కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. రైతులు సరైన గిట్టుబాటు ధరలేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతలకు న్యాయం చేసేవరకు తాము పోరాడు తామని బీఆర్‌ఎస్ నేతలు స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమం పెద్దఎత్తున జరుగుతున్న సమయంలో పోలీసులు భారీ బలగాలతో ఆర్టీసీ డిపో వద్దకు చేరుకున్నారు. ప్రజల మౌలిక హక్కులపై అడ్డగోలుగా ఇబ్బందులు కలిగించకుండా జాగ్రత్త తీసుకోవాలని వారిని హెచ్చరించారు. అయితే, ఆందోళన చేస్తున్న జోగు రామన్నతో సహా మరికొంతమంది నేతలను అరెస్టు చేశారు. ఈ ఘటనతో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆందోళనల నేపథ్యంలో జోగు రామన్నతో పాటు బీఆర్‌ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, గులాబీ శ్రేణులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని మండిపడ్డారు. తాము శాంతియుతంగా ధర్నా చేస్తుంటే ఎందుకు అరెస్ట్ చేస్తున్నారని బీఆర్‌ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సింగరేణి ఆసుపత్రుల్లో ఖాళీల భర్తీ

## మార్చి నాటికి పూర్తి చేస్తాం

- సింగరేణి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట
- 75 రోజుల్లో గోదావరిఖనిలో క్యాత్ లాబ్ ప్రారంభిస్తాం
- అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన



హైదరాబాద్ (జనంసాక్షి) : సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సింగరేణి పరిధిలోని ప్రాంతీయ ఆసుపత్రుల్లో పెండింగ్‌లో ఉన్న వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పోస్టులను రాబోయే 2026 మార్చి నాటికి పూర్తిగా భర్తీ చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. మంగళవారం అసెంబ్లీలో సింగరేణిపై జరిగిన చర్చ సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నకు డిప్యూటీ సీఎం సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం 11 మంది కాంట్రాక్ట్ డాక్టర్లు పనిచేస్తున్నారని 32 మంది డాక్టర్ల కోసం నోటిఫికేషన్ ఇచ్చామని త్వరలోనే ఆ ఖాళీలను భర్తీ చేస్తామని చెప్పారు. 176 పారామెడికల్ సిబ్బంది అంతర్గత నియామకం ప్రక్రియ కొనసాగుతున్నదని వెల్లడించారు. రామగుండంలో క్యాత్ లాబ్ నిర్మాణం పిపిపి మోడల్ లో చేపడుతున్నామని కాంట్రాక్ట్ అవార్డు కూడా పూర్తయిందని తెలిపారు 75 రోజుల్లో ప్రారంభిస్తామని ప్రకటించారు. ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు సింగరేణి ఆసుపత్రుల్లో మందుల సౌకర్యం కల్పిస్తున్నామని, సిపిఆర్ఎంఎస్ పథకం అందుబాటులో ఉన్నదని వెల్లడించారు. రిటైర్డ్ ఉద్యోగులు 8 లక్షల వరకు మందులను తీసుకునే అవకాశం కూడా కల్పించామని చెప్పారు. టెర్మినల్ బెనిఫిట్స్ కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు. సింగరేణి పరిధిలోని ఖాళీ స్థలాల్లో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు ఇండ్ల నిర్మాణం కొరకు స్థల కేటాయింపు అంశాన్ని బోర్డులు మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పబ్లిక్ సెక్టార్ సింగరేణి సంస్థని వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ఈ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉద్యోగులతో పాటు ప్రజాప్రతినిధులపై అందరిపై ఉందన్నారు. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ సవాళ్ల మధ్య సింగరేణి సంస్థ మనుగడను కాపాడుకోవడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి విక్రమార్క అసెంబ్లీ వేదికగా స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన విధానాల వల్ల రాష్ట్రంలోని బొగ్గు గనులను నేరుగా సింగరేణికి కేటాయించకుండా వేలం నిర్వహిస్తున్నారని, దీనివల్ల ప్రైవేట్ ఏజెన్సీలు రంగ ప్రవేశం చేస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో వేలం ప్రక్రియలో పాల్గొనకపోవడం వల్ల సింగరేణి కొన్ని గనులను కోల్పోయిందని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సింగరేణిని స్వయంగా వేలంలో పాల్గొనేలా ప్రోత్సహించి కొన్ని బొగ్గు బావులను దక్కించుకునేలా చేశామని వెల్లడించారు. ప్రస్తుతం మార్కెట్లో సింగరేణి ఉత్పత్తి చేస్తున్న బొగ్గు ధర కంటే ప్రైవేట్ సంస్థలు తక్కువ ధరకే బొగ్గును సరఫరా చేస్తున్నాయని, వినియోగదారులు సహజంగానే తక్కువ ధర ఎక్కడ ఉంటే అక్కడ కొనుగోలు చేస్తారని భట్టి వివరించారు. ఈ పరిస్థితి సింగరేణి బొగ్గు అమ్మకాలపై ప్రభావం చూపుతున్నదని అన్నారు. సింగరేణి మనుగడ, కార్మికుల సంక్షేమం కొరకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు అసెంబ్లీ సమావేశాలు ముగిసిన పది రోజుల్లోగా సింగరేణి పరిధిలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు సంస్థ సీఎండీ, డైరెక్టర్లతో ఒక ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం సింగరేణి కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని భట్టి విక్రమార్క పునరుద్ఘాటించారు. కార్మికుల భద్రతకు భరోసా కల్పిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం లేదా సింగరేణి సంస్థపై ఒక్క రూపాయి కూడా భారం పడకుండా కేవలం బ్యాంకుల ద్వారానే కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని వెల్లడించారు. సింగరేణిలో విజయవంతంగా అమలు చేస్తున్న ఈ కోటి రూపాయల బీమా పథకాన్ని, అదే తరహాలో విద్యుత్ శాఖలోని డిస్కంలలో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

# సామాజిక తెలంగాణ కోసం కలిసి నడుద్దాం

- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు ఉద్యమకారులు, ఉద్యోగులు, ప్రజా, కుల సంఘాలు, యూనివర్సిటీ విద్యార్థులు, వివిధ సంఘాల మద్దతు
- మద్దతుదారులతో కిక్కిరిసి పోయిన జాగృతి కార్యాలయం



హైదరాబాద్ (జనంసాక్షి) : సామాజిక తెలంగాణ సాధన కోసం కలిసి నడుద్దామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. రాష్ట్రంలో తెలంగాణ అస్తిత్వం కోసం పనిచేసే పార్టీ అవసరం ఉందని తెలంగాణ ఉద్యమ కారుల జేఏసీ నాయకులు ప్రజా సంఘాలు, ఉద్యోగ, కుల సంఘాలు, వివిధ యూనివర్సిటీల విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. మంగళవారం బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కవితను కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కవితకు సంఘీభావం తెలిపేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో జాగృతి కార్యకర్తలు, అభిమానులు, వివిధ ప్రజా సంఘాలు, విద్యార్థి, కుల సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు, సింగరేణి కార్మికులు, ఉద్యమకారులు తరలి వచ్చారు. దీంతో హైదరాబాద్ లోని జాగృతి కార్యాలయం కిక్కిరిసిపోయింది. జాగృతి కార్యకర్తలు, అభిమానులు జై కవితక్క అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా వారందరికీ అభివాదం చేసి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ కోసం రాబోయే పార్టీకి తమ మద్దతు ఉంటుందని వారంతా కవితకు భరోసా ఇచ్చారు. సింగరేణి కార్మికులు, హెచ్ఎంఎస్, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, బీసీ సంఘం, అన్ని యూనివర్సిటీల విద్యార్థి సంఘాలు, తొలి, మలి దశ ఉద్యమకారుల జేఏసీ, తెలంగాణ ప్రాంతీయ ఉద్యమ సమితి, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల జేఏసీ, ఉద్యమకారుల జేఏసీ స్టేట్ కమిటీ, తెలంగాణ పొలిటికల్ జేఏసీ, ఆటో యూనియన్ నాయకులు, మహిళా సంఘాలు, కుల సంఘాల నాయకుల బాధ్యులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు కవితని కలిసిన వారిలో ఉన్నారు. కవిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోతే పార్టీ ద్వారా తెలంగాణలో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్న నమ్మకం ఉందని అన్నారు. కవిత బాటలో కలిసి నడుస్తామని ధైర్యమిచ్చారు. దీంతో కవిత చాలా సంతోషం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం పెట్టి ఇంత దూర వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే నిరంతరం తన పోరాటం ఉంటుందని చెప్పారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నడిచే తమకు అందరూ మద్దతివ్వాలని కోరారు.

## సంక్రాంతికి ప్రత్యేక బస్సులు

హైదరాబాద్, జనవరి6 (జనంసాక్షి) : సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఏపీ, తెలంగాణ జిల్లాలకు ఆర్టీసీ బస్సులు నడుపుతుందని రంగారెడ్డి రీజియన్ మేనేజర్ శ్రీలత తెలిపారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ప్రత్యేక బస్సులను నడుపుతామని అన్నారు. ఈ మేరకు స్పెషల్ ఆపరేషన్స్‌పై మహాత్మాగాంధీ బస్టాండ్‌లో పోలీస్, ట్రాఫిక్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. బస్సులపై వారికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ రాయలసీమ వైపు వెళ్లే బస్సులు ఆరాంఘర్.. ఉత్తర తెలంగాణకు జేబీఎస్.. విజయవాడ, నల్లగొండ, ఖమ్మం ప్రాంతాలకు ఎల్బీనగర్ నగర్ నుంచి ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు చెప్పారు.

## రాజన్న ఆలయ మాజీ ప్రధానార్చకులు మృతి



వేములవాడ, జనవరి6 (జనంసాక్షి) : వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విశ్రాంత ప్రధాన అర్చకులు, స్థానాచార్యులు శ్రీ అప్పాల భీమా శంకర్ మృతి చెందారు. ఆయన మరణంపట్ల బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన సంతాపం తెలియజేశారు. రాజన్న ఆలయానికి భీమాశంకర్ చేసిన సేవలు మరువలేనివి కొనియాడారు. గతంలో తాను వేములవాడ రాజన్న ఆలయాన్ని సందర్శించినప్పుడు దగ్గరుండి పూజ కార్యక్రమాలు నిర్వహించారని కేటీఆర్ గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం రాజన్న భక్తులకు, వేములవాడ ప్రాంతానికి తీరనిలోటని అన్నారు. భీమాశంకర్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# హైకోర్టును ఆశ్రయించిన రకుల్ సోదరుడు



హైదరాబాద్, జనవరి6 (జనంసాక్షి) : ప్రముఖ నటి సోదరుడు అమన్ ప్రీత్‌సింగ్ హైకోర్టును ఆశ్రయించాడు. మాసబ్ ట్యాంక్ పోలీసు స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని పిటిషన్ వేశాడు. డ్రగ్స్ కేసులో అమన్‌ప్రీత్‌పై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. మాదకద్రవ్యాల విక్రేతల నుంచి డ్రగ్స్‌ను కొనుగోలు చేసినట్లు కేసు నమోదైంది. అప్పటి నుంచి అమన్ పరారీలో ఉన్నాడు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోర్టులో పిటిషన్ వేశాడు. దీనిపై తదుపరి విచారణను హైకోర్టు ఈనెల 9వ తేదీకి వాయిదా వేసింది.

# గ్రామాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను పటిష్టం చేయాలి

- ఎర్రమంజిల్ మిషన్ భగీరథ కార్యాలయంలో మంత్రి సీతక్క సమావేశం
- గ్రామీణ తాగునీటి సరఫరాపై సమీక్ష



హైదరాబాద్ (జనంసాక్షి) : ఎర్రమంజిల్‌లోని మిషన్ భగీరథ కార్యాలయంలో గ్రామీణ తాగునీటి సరఫరాపై పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, సీఈలు, ఎస్ఈలు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, గ్రామాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. "ముందుచూపుతో ప్రణాళికలు రూపొందించాలి. సమస్య తలెత్తిన తర్వాత స్పందించడం కాదు, ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడమే ప్రభుత్వ లక్ష్యం" అని అన్నారు. పంపు సెట్లు పాడైన చోట్ల వెంటనే మరమ్మతులు చేపట్టాలని, చిన్న లోపాల వల్ల పెద్ద సమస్యలు తలెత్తకుండా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. ముఖ్యంగా వేసవిలో ఎక్కడా తాగునీటి కొరత రాకుండా అన్ని స్థాయిల్లో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గత ఏడాది పకడ్బందీ ప్రణాళికలతో రాష్ట్రంలో తాగునీటి సమస్యలు రాకుండా నియంత్రించగలిగామని మంత్రి గుర్తుచేశారు. ఈ ఏడాది కూడా రిజర్వాయర్లలో తగినంత నీటి లభ్యత ఉందని, అయితే ఎప్పటికప్పుడు నీటి నిల్వలను అంచనా వేస్తూ, పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదే సమయంలో, కొన్ని చోట్ల మిషన్ భగీరథ సిబ్బంది స్వలాభం కోసం అవసరం లేకపోయినా కొత్త బోర్లు వేయాలని ప్రోత్సహిస్తున్నారని మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. "అవసరం లేని కొత్త బోర్ల వల్ల డబ్బు, శ్రమ రెండూ వృథ అవుతున్నాయి. దీనిపై కఠినంగా చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు. మేడారం మహా జాతర దృష్ట్యా తాగునీటి సరఫరాకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. జాతర సందర్భంగా ఎలాంటి నీటి సమస్యలు తలెత్తకుండా మిషన్ భగీరథ అధికారులను ప్రత్యేకంగా నియమిస్తామని చెప్పారు. ఈ నెల 10న మేడారంలో మిషన్ భగీరథ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని వెల్లడించారు. జాతర కాలంలో నిరంతరం అంతరాయం లేకుండా తాగునీరు సరఫరా అయ్యేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండటం ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. మేడారం మహా జాతరకు ఆహ్వానిస్తూ మిషన్ భగీరథ సిబ్బంది తరపున ఈఎన్సీ కృపాకర్ రెడ్డికి మంత్రి సీతక్క ఆహ్వానం పత్రిక ఇచ్చారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370